


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-11-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 290, పేజీలు : 10+2 వెల : 6.50


బందీల విడుదలపై హమాస్, ఇజ్రాయెల్ ఒప్పందం? 5లో

చైనా కట్టడికోసం జపాన్‌కు దీర్ఘశ్రేణి క్షిపణులు

# కాలుష్య నివారణకు గట్టి చర్యలు

● నిబంధనలు ఉల్లంఘిస్తే పరిశ్రమలు మూసివేత ● కిడ్నీ వ్యాధుల శాశ్వత పరిష్కారానికి కృషి ● మూత్రపిండాల చికిత్స ఆరోగ్యశ్రీ పరిధిలోకి ● మండల స్థాయిలోను డయాలసిస్ కేంద్రాలు: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** కిడ్ని వ్యాధులు ప్రబలడానికి కారణాలను అన్వేషించి, వాటిని శాశ్వతంగా పరిష్కరించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిఎం జగన్ అధికార యంత్రానికి ఆదేశాలు జారీ చేసారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలను తగిన విధానాలు పాటించకుండా,చెరువుల్లో.నదుల్లో వదులుతున్నారనే అభియోగాలపై కాలుష్యనియంత్ర అధికార యంత్రాంగం తీవ్రంగా స్పందించాలన్నారు. కాలుష్యంకారణంగా కిడ్ని, క్యాన్సర్ వ్యాధులు వస్తున్నాయనే ప్రజా అభియోగాలను సిఎం జగన్ తీవ్ర విషయంగానే పరిగణించారు. దాంతో ఆయన రాష్ట్ర పోల్యూషన్‌బోర్డు,జిల్లా కలెక్టరులు, క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ప్రతి పరిశ్రమకాలుష్యనియంత్రణ పరికరాలు, ఇతర యాంత్రీక ఏర్పాట్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. ఈ విషయంలో కాలుష్య నియంత్రణ యంత్రాంగం కచ్చితమైన నివేదికలు ఇవ్వాలని,లేని పక్షంలో జరిగే ప్రతి అనర్థానికి వారిని బాధ్యులను చేస్తామన్నారు. కాలుష్య నియంత్ర చర్యలు తీసుకొకపోవడం, చెరువులు, నదులను కలుషితం చేయడంవంటి దుశ్చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే ఆయా పరిశ్రమలను సీజ్, చేయాలని, భారీగా జరిమానా విధించాలని ఆదేశించారు. అధికారులు మానవతాదృక్పథంలో వ్యవహరించాలన్నారు.కిడ్ని తదితర వ్యాధులు ప్రబలకుండా,ఇవి ఎక్కువగా ఉన్న ప్రాంతాల పరిస్థితులపై అధ్యయనం చేయిస్తున్నామన్నారు ఆయన ఆదేశాలకు అనుగుణంగా. అందుకు అవసరమై యంత్రాంగాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి, నివేదికలు అందించాలని ఆదేశించింది. ఆరోగ్యశ్రీ పరిధిలో మూత్ర పిండాల వ్యాధుల చికిత్స, శస్త్రచికిత్సలను పరిమితం లేకుండా సర్వీసులు అందిస్తోంది.భారీ మొత్తంలో బిల్లుల చెల్లింపులకు చర్యలు తీసుకుంది.

ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో మూత్ర పిండాల వ్యాధుల నియంత్ర ణకు ప్రత్యేక వైద్యశాలను అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో వేగవంతంగా కార్యాచరణ చేపట్టింది. మండలాల స్థాయిలోను డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. రాష్ట్రంలో మూత్రపిండాల వ్యాధిగ్రస్తుల సమస్యలను పరిష్కరించే దిశలో ప్రభుత్వం చేపట్టిన కార్యచరణ ప్రణాళిక సత్వరం అమలులోకి రావాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. ఉత్తరాంధ్రలోని కొన్ని జిలా్లల్లో ఈ వ్యాధి నియంత్రణకు చేపట్టిన అన్ని కార్యక్రమాలు నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేయాలన్నారు.ఉద్దానం ప్రాంతంలో మూత్ర పిండాల వ్యాధికి శాశ్వతపరిష్కారం చేసేందుకు చేపడుతున్న 50 పడకల ఆస్పత్రిని పూర్తి స్థాయి సదుపాయాలతో అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. కిడ్ని సమస్యలతో ఇబ్బంది పడుతున్న రోగులకు శాశ్వత ప్రతిపాదికన చికిత్సను అందించేందుకు అన్నిచర్యలను చేపట్టినట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ఉద్దానం ≫2



ఆదివారం అహ్మదాబాద్ స్టేడియంలో వరల్డ్ కప్ సాధించిన ఆనందంలో ఆసిస్ జట్టు

## 'వరల్డ్ కప్' మళ్లీ ఆసిస్‌దే

6 వికెట్ల తేడాతో భారత్‌పై ఆస్ట్రేలియా ఘన విజయం

ఉత్కంఠ పోరులో ఆరోసారి కప్ కైవసం

తక్కువ స్కోర్లకే ఔటయిన భారత్ స్టార్ బ్యాట్స్‌మెన్

కీలక మ్యాచ్‌లో విఫలమైన శ్రేయస్ అయ్యర్

- వివరాలు 'ఆట'లో



## కురుబల ఉత్సవాలు రసాభాస

### అట్టహాసంగా జరిగినా మధ్యలోనే గందరగోళం

### తోపులాట మధ్య సభనుంచి వెళ్లిపోయిన మంత్రి ఉషాచరణ్

### నేతల ప్రసంగాలు పూర్తికాకుండానే సభ ముగింపు



వేదికపై కురుబ సంఘం నాయకులు వాదులాడకుంటున్న దృశ్యం

**అనంతపురం, నవంబరు 19 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా కేంద్రంలో ఆదివారం అట్టహాసంగా జరిగిన కురుబల గుడికట్ల ఉత్సవాల సభలో తోపులాట, నేతల వాదోపవాదాల మధ్య అర్థాంతరంగా ముగిశాయి. నేతలు ప్రసంగాలు పూర్తిగా కాకుండానే సభను ముగించారు. తోపులాట మధ్య రాష్ట్ర మంత్రి ఉషాచరణ్ సభ నుంచి నిష్క్రమించారు. ఈ పరిస్థితిలో వివాదం సర్దుమణిగేందుకు జిల్లా కురుబ సంఘం నేతలు జై కురుబా జై కురుబ అంటూ నినాదాలు చేస్తూ నేతలు ఒకరినొకరు వాగు విదానం చేయకుండా వేదికపై నుంచి కిందికి పంపారు. కొందరు పోలీసులు అధికారులు కూడా వేదిక పైకెక్కి సర్ది చెప్పాల్సి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే జిల్లా కురుబ సంఘం, రాష్ట్ర కురుబ సంఘం నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రమైన అనంతపురం జిల్లా కేంద్రంలో ఆదివారం గుడికట్ల ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని నిర్ణయించారు. ఆ మేరకు అనంతపురం, సత్యసాయి జిల్లాల నుంచి పార్టీలకు అతీతంగా కురుబ సామాజిక వర్గం వారిని తరలించేందుకు యత్నించారు.

వైఎస్ఆర్‌సిపి, తెలుగుదేశం పార్టీలో వివిధ పదవుల్లో ఉన్న కురుబ సామాజిక వర్గం నేతలు జన సమీకరణలో కీలకంగా వ్యవహరించారు. ఈ మేరకు అనంతపురం నగరానికి జనం బాగా తరలివచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బీరప్ప దేవుళ్ల ప్రతిమలను తీసుకొచ్చారు. అంగరంగ వైభవంగా నగరంలో ఊరేగించారు. ఊరేగింపు తర్వాత ప్రభుత్వ జూనియర్ క ళాశాల ప్రాంగణంలో సభనిర్వహించారు.

సభలో పాల్గొన్న వేలాది మంది జనంపై హెలికాప్టర్ ద్వారా పూల వర్షంకు రిపించారు. దీంతో సభకులు ఆనందానికి గురయ్యారు. గుడికట్ల ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించారు. అయితే ఉత్సవాల చివరల్లో జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు తది తరులుమాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ≫2



ఇందిరమ్మ జయంతి నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు

## ఇందిరమ్మ రాజ్యం దేశానికి ఆదర్శం

### పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు

**విజయవాడ, నవంబరు 19, ప్రభాతవార్త :** ఇందిరాగాంధి ప్రధానిగా దేశానికి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని, ఇందిరమ్మ మనదేశానికే కాక ప్రపంచదేశాలకు ఆదర్శప్రాయంగా నిలిచారని పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కొనియాడారు. విజయవాడ ఆంధ్రరత్న భవన్లో ఆదివారం జరిగిన ఇందిరాగాంధి జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రాబోతోందన్నారు. గరిబి హటావో, బ్యాంకుల జాతీయకరణ వంటి నినాదాలను చేపట్టి పేద ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించారన్నారు. ఇందిరాగాంధి స్ఫూర్తితో పార్టీ విజయ పథం వైపు నడిపించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.అనంతరం ఇందిరాగాంధి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన ≫2



## విశ్వ సుందరిగా నికారాగువా భామ

### షెన్నిస్‌కు మిస్ యూనివర్స్ కిరీటం

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** విశ్వ సుందరిగా నికరగ్వా భామ ఎంపికైంది. ప్రపంచ వ్యాప్తంగా అందాల పోటీల్లో ఎంతో ప్రాముఖ్యత సొంతం చేసుకున్న మిస్ యూనివర్స్ కిరీటం ఈ ఏడాది నికరగ్వా దేశం వశమైంది. మిస్ యూనివర్స్-2023 టైటిల్‌ను ఆదేశానికి చెందిన షెన్నిస్ పలాసియోస్ దక్కించుకుంది. శాన్ సాల్వడార్ వేదికగా జరిగిన మిస్ యూనివర్స్ అందాల పోటీల్లో 90 దేశాలకు చెందిన అందాల భామలు పోటీ పడ్డారు. ఇందులో భాగంగా నిర్వహించిన నేషనల్ కాస్ట్యూమ్ షోలో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న శ్వేతా శార్ధా పాల్గొన్నారు. అయితే విశ్వ సుందరిగా షెన్నిస్ ఎంపిక కావడంతో మాజీ విశ్వ సుందరి ఆర్ బానీ గాబ్రియేల్ మిస్ యూనివర్స్ కిరీటాన్ని ఆమెకు అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు విశ్వ సుందరికి నెటిజన్లు, సినీ ప్రముఖులు శుభాకాంక్షలు చెబుతున్నారు. కాగా భారత్ తరపున పాల్గొన్న శ్వేతా శార్ధా ఆర్మర్డ్ గాడెస్ అనే థీమ్‌తో రూపొందించిన కాస్ట్యూమ్ ధరించి ఆకట్టుకుంది. భారత్ జాతీయ పుష్పం కమలం ఆకారంలో ఉన్న కిరీటంధరించి, జాతీయపక్షి నెమలిని ప్రతిబింబించేలా రూపొందించిన కస్ట్యూమ్‌లో మెరిసింది.

## ప్రైవేటు స్కూళ్ల అనుమతులకు గడువు పెంపు

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రైవేటు పాఠశాలలకు, అదనపు తరగతులు, ఆఫ్‌లైను ప్రతిపాదనలను సమర్పించేందుకు ప్రభుత్వం సానుకూలతను వ్యక్తం చేసింది. అంతేకాకుండా ఈ అంశంలో తక్షణం అమలయ్యే విధంగా ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల గుర్తింపుకు సంబంధించి ఇప్పటి వరకు మూడేళ్ల కాలవ్యవధిని అమలు చేస్తూ వచ్చింది.

గతంలో సిఎం జగన్ దృష్టికి ఈ విషయాన్ని ప్రైవేటు పాఠశాలలు తీసుకుని వెళ్తాయి.ఆయన వారికి తగిన రీతిలో న్యాయం చేస్తామని స్పష్టం చేసారు. ప్రభుత్వం తాజాగా వెల్లడి చేసిన ఉత్తర్వులను అనుసరించి ఇప్పటికూ మూడు ఏళ్ల అనుమతులు పొందిన వాటిని ఎనిమి దేళ్లకు పొడిగించినట్లు స్పష్టం చేసింది.ఆన్‌లైన్ ప్రకటనకు ముందు సీఎఫ్ఎంఎస్ ద్వారా చెల్లించిన తనిఖీ ఫీజులను పరిగణలోకి తీసుకుంటుంది. 2024-25 విద్యాసంవత్సరానికి కొత్త పాఠశాలలు ఏర్పాటు, ఉన్నతీకరణకు ఎలాంటి జరిమానా లేకుండా డిసెంబరు 31 వరకు అవకాశం కల్పిం చింది.

2024లో పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులకు అదనపు సెక్షన్లుకు ఆఫ్‌లైన్ దరఖాస్తులు తీసుకోనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

## రాష్ట్రంలో 'కప్' సందడి

### మ్యాచ్ చూడటానికి విజయవాడ, విశాఖలలో భారీ స్క్రీన్‌లు ఏర్పాటు

### బహిరంగంగానే బెట్టింగ్‌లు, పట్టించుకోని పోలీసులు




**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** విశ్వవిజేతగా భారత్ నిలవడానికి అత్యధిక అవకాశాలున్న ప్రపంచ కప్‌ఫైనల్‌ను చూసేందుకు క్రికెట్ అభిమానులు అత్యంత ఆసక్తిని చూపించారు. ఇంట్లో టీవీల ఎదుట, హోం థియేటర్ల ఎదుట ఆదివారం కావడంతో పనులన్నింటికి స్వస్తిచెప్పి క్రికెట్ అభిమానులు ఇండియా ఆస్ట్రేలియా జట్లు నడుమ ఫైనల్స్‌ను చేసేందుకే ప్రాధాన్యత నిచ్చారు. భారత్ ట్యాస్ గెలవక పోయిన, బ్యాటింగ్‌లో తడబడి మూడు వికెట్లు కొల్పోయినా నిలదొక్కని ముందుకు దూసుకుని పోతుండటంతో వీక్షకుల్లో ఆట పట్ల ఉత్కంఠ పెరిగింది.ఇక క్రికెట్ అభిమానులకు నేరుగా ఆటను చేసామన్న అనుభూతిని కల్పిస్తూ ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ (ఏసీఏ) విశాఖపట్టణం, విజయవాడ సహా పలు చోట్లు భారీ స్క్రీన్‌లు ఏర్పాటు చేసింది.మ్యాచ్‌ను తిలకించేందుకు పెద్ద ఎత్తున యవతీ, యువకులు ఇక్కడకు చేరకున్నారు. విశాఖ పట్టణం రామకృష్ణాబీచ్, విజయవాడలోని ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ క్రీడా మైదానంలో భారీ స్క్రీనులు ఏర్పాటు చేసారు.మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారానికి అవకాశం కల్పించారు.విజయవాడ క్రీడా మైదానంలో సుమారు 30వేల మందికి మ్యాచ్ చూసేందుకు ఏర్పాట్లు చేసారు.అయితే అంతమించి క్రీడాభిమానులు అక్కడికి చేరుకున్నారు.ఇక క్రీడా మైదానంలో తినుబండారు తక్కువ ధరలతో ≫2

## కొత్తగా జాతీయ ఫార్మసీ కమిషన్ 5లో

## నడకదారి భక్తుల భద్రతకు సాంకేతికత వినియోగం

### రూ.3.50 కోట్లతో డిజిటల్ కెమెరాలు





**పభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలం అటవీ ప్రాంతం.... సప్తగిరులు విస్తరించిన తిరుమలకు కాలినడకన వస్తున్న భక్తుల భద్రతే ప్రథమ ధ్యేయంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధునిక సాంకేతికత వినియోగం దిశగా కార్యాచరణ అమలు చేస్తోంది. తిరుమలకు ప్రధాన నడకమార్గాలైన తిరుపతి అలిపిరి కాలినడక మార్గంతో బాటు శ్రీనివాస మంగాపురం శ్రీవారిమెట్టు కాలినడక మార్గాలు దట్టమైన అటవీప్రాంతం మధ్యలోఉన్నాయి. అనాది కాలం నుండి కూడా ఈ నడకమార్గాల్లోనే ప్రతి రోజూ వేలాదిమంది భక్తులు గోవింద నామస్మరణలతో కొండకు చేరుకుంటున్నారు. గత దశాబ్ద కాలంగా నడక మార్గాలు, అనుబంధంగా ఉన్న ఘాట్‌రోడ్ల ప్రాంతాల్లో తరచూ చిరుతపులులు, ఏనుగులు, ఎలుగుబంట్లు సంచరిస్తూ భక్తులకు ప్రమాదం తలపెడుతున్నాయి.గతంలో పలువురు నడకభక్తులపై చిరుతలుదాడిచేసి తీవ్రంగా గాయపరిచిన సందర్భాలు కోకొల్లలు.

ఇటీవల నాలుగునెలల క్రిందట అలిపిరి నడక మార్గంలో గాలిగోపురం మార్గం మెట్లనుండి ఏడవమైలు లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు ఉన్న నడకదారిలో చిరుతపులి దాడిచేసి ఏకంగా నెల్లూరుకు చెందిన లక్షిత అనే ఆరేళ్ల బాలికను దారుణంగా చంపితినింది. కర్నూలుజిల్లాకు చెందిన కౌశిక్ అనే బాలుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన ఘటనలు తెలిసిందే. ఈఘటనలతో టిటిడి అధికారులు కూడా ఒకింత కలతచెందారు. దీంతో నడకమార్గాల్లో భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకున్నారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడిఇఒ ఏవి ధర్మారెడ్డి, ≫2



ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆదివారం న్యూఢిల్లీలో శక్తిస్థల్ వద్ద నివాళులర్పిస్తున్న ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే, సోనియా తదితరులు

# కాలుష్య నివారణకు గట్టి చర్యలు

ప్రాంతంలో దశాబ్దాల తరబడి వేధిస్తున్న మూత్రపిండాల వ్యాధి సమస్యను పరిష్కరిస్తామని వాగ్దానం చేసామన్నారు. ఉద్దానంగా పిలవబడే ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల పరిధిలోని రెండు మున్సిపాలిటీలతో పాటు ఏడు మండలాల పరిధిలోని 809 నివాసిత ప్రాంతాలకు హిరమండలం రిజర్వాయర్ నుంచి పైప్‌లైన్ ద్వారా నదీ జలాలను తరలించేందుకు రూ.700 కోట్లతో మంచినీటి పథకానికి తమ ప్రభుత్వం ఇప్పటికే పనులను ప్రారంభించిన దశలో అవి వేగవంతంగా జరగాలన్నారు. రోజుకు 84 మిలియన్ల లీటర్ల తాగు నీటిని సరఫరా చేసేందుకు వీలుగా మెళియాపుట్టి ప్రాంతంలో నీటి ఫిల్టర్ బెడ్ల రెండు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో వివిధ గ్రామాల్లో మొత్తం 571 ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించాలని నిర్ణయించినట్లు సిఎం జగన్‌కు అధికారులు వివరించారు. అందులో 369 ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులు ఆరంభమయ్యాయి. హిరమండలం రిజర్వాయర్ నుంచి గ్రావిటీ ద్వారా కాకుండానే 124 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించాల్సి ఉంది. ఈ మేరకు పైప్‌లైన్ నిర్మాణానికి సర్వే ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. 19 ప్రదేశాల్లో పైప్‌లైన్ ఏర్పాటుకు రైల్వే, అటవీ, ఆర్ అండ్ బి అధికారుల నుండి అనుమతి తీసుకునే ప్రక్రియను ఇప్పటికే ఆరంభించారు. ఉద్దానం ప్రాంత కిడ్నీ సమస్యంటే.. కంచిలి, ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట, పలాస, వజ్రపు కొత్తూరు, మందస మండలాల్లోని 7,82,707 మంది ప్రజల సమస్య, ఇక్కడి ప్రజలందరికి ఒక్కొక్కరికి రోజుకు వంద లీటర్ల చొప్పున ఏడాది పొడవునా వచ్చే 30ఏళ్ల కాలం మంచినీటిని సరఫరా చేసేలా ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించింది. భవిష్యత్‌లో శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం, మెళియాపుట్టి మండలాల పరిధిలో 170 నివాసిత ప్రాంతాలకు కూడా ఈ పైప్‌లైన్ ద్వారా తాగునీరు అందించేలా ఈ పథకాన్ని చేపట్టారు. ఉద్దానం ప్రాంతంలో బుదా, మహేంద్రా తనయ నదుల వేసవి సమయంలో ఎండిపోతున్నాయి. ఆ సమయంలో ప్రజలు బోరు నీటిని తాగక తప్పడం లేదు. దీంతో వారు వ్యాధి బారిన పడుతున్నారు. హిరమండలం రిజర్వాయర్‌లో ఏటా 19.5 టిఎంసిల నీరు అందుబాటులో ఉంటుందని, అందులో 1.12 టిఎంసిల నీటిని ఉద్దానం ప్రాంత ప్రజల కోసం కేటాయిస్తామని అధికారులు సిఎం జగన్ తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిధిలో మూత్రపిండాల వ్యాధిగ్రస్తులకు వైద్యసేవలను అందిస్తున్నట్లు వివరించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం నెలకు రూ.10వేల వరకు పెన్షన్‌ను అందజేస్తున్నట్లు వివరించారు. ప్రతి జిల్లా, ప్రాంతీయ, సామాజిక వైద్య కేంద్రాల్లో డయాలిసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంకల్పయాత్ర సందర్భంలోనూ, ఎన్నికల ప్రచారయాత్ర సందర్భంలోను ఇచ్చిన ఈమేర ప్రకారం కిడ్నీ వ్యాధులు అత్యధికంగా విస్తరిస్తున్న శ్రీకాకుళం జిల్లాల్లోని ఉద్దానం వ్యవహరించబడే ఆ పరిధిలోని, కంచిలి, కవిటి, సోంపేట, వజ్రపుకొత్తూరుతో కలిపి, పలాస, ఇచ్ఛాపురం పురపాలక సంఘాలతో పాటుగా 107 గ్రామాల్లో విస్తరించిన 1.3లక్షల మందిలో 14000 మంది కిడ్నీ రోగులున్నట్లు సర్వే నివేదికలు, ప్రజలు అందించిన సమాచారాన్ని అనుసరించి తెలుసుకున్నారు. ఈ దిశలో వాటర్‌గ్రిడ్ ప్లాంటుతో పాటుగా ప్రణాళికాయుతంగా చేపట్టిన కార్యక్రమాలన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.



పుట్టపర్తిలో మహాసమాధి వద్ద సత్యసాయి చిత్రపటాన్ని బహూకరిస్తున్న దృశ్యం

# అండమాన్ సముద్రంలో భూకంపం

**పోర్ట్‌బ్లెయిర్, నవంబరు19:** అండమాన్ నికోబార్ దీవులకు సమీపంలోని అండమాన్ సముద్రంలో భూకంపం సంభవించింది. ఆదివారం సాయంత్రం రిక్టర్ స్కేలుపై 4.5 తీవ్రతతో భూకంపం సంభవించినట్టు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఈ రోజు రాత్రి 7.36 గంటలకు 120 కిలోమీటర్ల లోతులో భూకంపం వచ్చిందని వెల్లడించింది. దీనికి ముందు గురువారం జమ్మూకాశ్మీర్‌లోని దోడాలో 3.9 తీవ్రతతో భూకంపం వచ్చింది. ఇండియాలో హిమాలయలతో పాటు ఈశాన్య రాష్ట్రాలు, అండమాన్ నికోబార్ దీవులు అధిక భూకంప తీవ్రత కలిగిన ప్రాంతాల్లో ఉన్నాయి. జోన్ 5లో ఈ ప్రాంతాలు ఉన్నాయి. హిమాలయ ప్రాంతాల్లో భారత టెక్టానిక్ ప్లేట్, ఆసియా టెక్టానిక్ ప్లేటెని ముందుకు నెట్టడం ఈ ప్రాంతంలో భూకంపాలకు కారణమవుతోంది. ఇక అండమాన్ నికోబార్ ప్రాంతంలో ఇండియన్ టెక్టానిక్ ప్లేట్, బర్మీస్ టెక్టానిక్ ప్లేట్ సర్దుబాటు ఈ ప్రాంతంలో భూకంపాలకు కారణంగా ఉంది.

# స్వశక్తితో మహిళలు ఎదగాలి

## కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రి శోభాకరండ్లజే

**పుట్టపర్తిరూరల్, నవంబరు 19. ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాల్లో ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లి రాణించాలని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శోభాకరండ్లజే పేర్కొన్నారు. ఆదివారం ప్రశాంతి నిలయం సాయికుల్వంత్ సభామందిరంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమెతో పాటు హెచ్.రాజమాత ప్రమోదాదేవి వడియార్ ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఉదయమే సత్యసాయి విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున సభావేదిక వద్దకు బ్రాస్‌బ్యాండ్‌తో ర్యాలీగా చేరుకున్నారు.

అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ, ఈ యేడాది మహిళా దినోత్సవానికి తాను ఇక్కడకు రావడం ఆనందంగా ఉందన్నారు. సత్యసాయి మహిళా సమానత్వంగా ఉండాలని కోరుకునే వారన్నారు. నేటి యుగంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, భారత దేశ సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవ న్నారు. సత్యసాయి తన ఆధ్యాత్మిక బోధనలలో కూడా మహిళపాత్ర గొప్పదని చెప్పిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆధ్యాత్మికతతోపాటు స్వశక్తితో మహిళలు ఎదగాలని, పురాణాల్లో సైతం మహిళలకు అగ్రస్థానం లభించిందన్నారు.

రాజమాత ప్రమోదాదేవి మాట్లాడుతూ, 1990లో తాను మొదటి సారిగా ప్రశాంతి నిలయాన్ని సందర్శించడం జరిగిందన్నారు. సత్యసాయి మైసూర్ ప్యాలెస్‌కు వచ్చిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని నిలపడానికి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు గొప్పవన్నారు. తదుపరి యూరోపియన్ దేశాల సలహాదారు పెట్రాకాలినోవీస్కీ మాట్లాడుతూ, సత్యసాయిని అనుసరించిన మహిళలు ట్రస్ట్ కార్యకలాపాల్లో వారి పాత్ర గొప్పదని, యేటామహిళా దినోత్సవం జరుపకుంటూ మహిళల శక్తిని సమాజంలో మహిళల పాత్ర గురించి చర్చించుకోవడం మంచి సంప్రదాయమన్నారు. అనంతరం విద్యార్థులు భక్తిగీతాలు ఆలపించారు. ట్రస్ట్ వర్గాలు అతిథులకు బాబా చిత్రపటాలు అందించి సత్కరించారు.

# ఉగ్రదాడులతో భారత్‌లోకి 29 మంది మయన్మార్ సైనికులు

**ఐజ్వాల్, నవంబరు 19:** ఉగ్రవాద దాడుల నుంచి తప్పించుకునేందుకు మిజోరాం సరిహద్దుల నుంచి భారత్‌లోకి ప్రవేశించిన 29 మంది మయన్మార్ సైనికులను తిరిగి వారి దేశానికి పంపినట్లు మిజోరం ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. దీంతో భారత్ నుంచి వెనక్కు పంపిన మయన్మార్ సైనికుల సంఖ్య 74కి చేరింది. గత కొద్ది రోజులుగా మయన్మార్ సైన్యానికి, పీపుల్స్ డిఫెన్స్ ఫోర్స్‌కు మధ్య కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ప్రాణాలు కాపాడుకునేందుకు సాధారణ పౌరులతోపాటు పలువురు సైనిక సిబ్బంది భారత్‌లోకి ప్రవేశిస్తున్నారు. ఈ నెల 16న చిన్ రాష్ట్రంలోని సైనిక క్యాంపుపై పిడిఎఫ్ మద్దతు కలిగిన స్థానిక ఉగ్రవాద గ్రూపు దాడి చేసింది. దీంతో 29 మంది మయన్మార్ సైనికులు మిజోరాంలోని చాంఫై జిల్లాలో ఉన్న అంతర్జాతీయ సరిహద్దుల గుండా భారత్‌లోకి ప్రవేశించారు. స్థానిక పోలీసులు, అస్సాం రైఫిల్స్ సిబ్బంది వారిని గుర్తించి మణిపూర్‌లోని మోరేకు వాయు మార్గంలో తరలించారు. వారంతా అక్కడి నుంచి మణిపూర్ సరిహద్దుల్లో ఉన్న మయన్మార్ నగరానికి చేరుకున్నారు అని సదరు అధికారి తెలిపారు. అంతకుముందు 45 మంది మయన్మార్ సైనికులు మిజోరం సరిహద్దుల గుండా భారత్‌లోకి ప్రవేశించగా, వారిని వెనక్కు పంపినట్లు తెలిపారు. ప్రస్తుతం భారత్, మయన్మార్ సరిహద్దుల్లో పరిస్థితి అదుపులోనే ఉందని వెల్లడించారు. మయన్మార్‌లో ఘర్షణల కారణంగా ఇప్పటి వరకు సుమారు అయిదువేల మంది సాధారణ పౌరులు భారత్‌లోకి ప్రవేశించగా వారిలో చాలా మందిని తిరిగి మయన్మార్‌కు పంపినట్లు స్థానిక పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఫిబ్రవరి 2021 నుంచి ఇప్పటి వరకు సుమారు 31,000 మంది మయన్మార్ వాసులకు మిజోరాంలో ఆశ్రయం కల్పించారు.

# దేశానికి ఆదర్శం

నివాళులర్పించారు. అనంతరంరక్తదాన శిబిరం నిర్వహించి రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. తదుపరి చల్లపల్లి బంగ్లా వద్ద వున్న ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు, జనరల్ సెక్రటరీ కుర్షిదా షేక్ నాగూర్, పివై కిరణ్, ఉపాధ్యక్షులు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు పీటర్ జోసెఫ్, కార్యనిర్వహక అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, కొలనుకొండ శివాజి, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు లాం తాంతియా కుమారి, ధనేకుల మురళి, ఖాజు మొహిద్దిన్, బైపూడి నాగేశ్వరరావు, ప్రమీలా గాంది, జనరల్ సెక్రటరీలు ఏసుదాస్, షేక్ నాగూర్ ఖుర్షీదా, గౌస్, సిటి కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు తదితర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 'కప్' సందడి

అందుబాటులోఉండేలా ఫుడ్‌స్టాల్స్‌ను ఏర్పాటు చేసారు. గ్రామాలు, పట్టణాలు, నగరాల వరకు క్రికెట్ అసోషియేషన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక స్క్రీన్‌లు కాక, క్రికెట్ అభిమానులు ఏర్పాటు చేసుకున్నారు. విజయవాడ నగరంలో ఇండియా విజేత కావాలని కోరుతూ తమ ఇష్ట దైవాలకు, పూజలు ప్రార్థనలు చేసారు. కొందరు అభిమానులు నగర వీధుల్లో భారీ జాతీయ పతాకాన్ని ఊరేగించారు. గుంటూరు, తిరుపతి, కాకినాడ, రాజమండ్రి, భీమవరం. ఏలూరు, మచిలీపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం తదితర నగరాల్లో క్రీడాభిమానులు ఫైనల్ వీక్షణం కోసం భారీ స్క్రీన్‌లు ఏర్పాటు చేసారరు. విజయవాడ అంతర్జాతీయ (మూలపాడు) వద్ద ప్రపంచ కప్ ఫైనల్స్ చూడటానికి ప్రత్యేక ఏర్పాటు చేసారు. ఈమ్యాచ్ సందర్భంగా రూ.కోట్ల మొత్తంలో ఆన్‌లైన్, ఇతరత్రా బెట్టింగ్ జరిగాయి. వారిపై దృష్టి పెట్టినట్లు పోలీసు ప్రకటించింది. అయితే భారీ స్క్రీన్‌లపై మ్యాచ్ చూడటానికి వచ్చిన క్రీడాభిమానులు బహిరంగంగానే బెట్టింగ్‌లకు పాల్పడటంవిశేషం. క్రీడాభిమానులు పలు సినిమా హాళ్లలో ఆయా చిత్రాల ప్రదర్శనలు రద్దు చేసారు. వాటికి బదులుగా క్రికెట్ ఫైనల్స్‌ను మ్యాక్స్ థియెటర్‌ల్లోను ఉచితంగా చూపారు. ఆశించిన రీతిలో ఇండియా బ్యాటింగ్‌లో స్కోర్ చేయలేదు.

# ఉత్సవాలు రసాభాస

కురుబలు ఐక్యంగా ముందుకెళ్లాలని, అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ సమయంలో హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ.. కురుబల ఐక్యంగా ఉండాలని, వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అయితే నాయకులే కొందరు బాలేరని వ్యాఖ్యానించారు. ఈ సమయంలో పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారథి సభలో ప్రసంగాలే లేవని చెప్పి మళ్లీ మాట్లాడిస్తున్నారే అన్నట్లు తెలిసింది.

దీనిపై తనదైన శైలిలో ఎంపి గోరంట్ల మాధవ్ సభలో బికె పార్థసారది వైపు చేతులు ఇవ్వడం కనిపించింది. ఆ తర్వాత ఒకరినొకరు మాట్లాడుకోవడం, తోపులాట జరిగింది. దీంతో వేదిక కింది భాగంలో ముందర ఉన్నవారు కేకలు వేయడంతో వేదికపై కురుబ సంఘం నాయకులు తోపులాడుకున్నారు. ఎంపి గోరంట్ల మాధవ్‌కి సర్దిచెప్పేందుకు సిపిఐ నేత జగదీష్, జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు తదితరులు యత్నించారు. ఆ తర్వాత అర్థాంతరంగా సభ ముగించారు. కార్యక్రమం బాగా జరిగింది. చివర్లో తోపులాట జరగడం పట్ల సామాన్య కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేశారు.

గతంలో కూడా జూనియర్ కాలేజీలో జరిగిన కురుబ సంఘం జిల్లా సమావేశంలో నేతలు వాదులాడుకోవడం వల్ల అప్పట్లో ముఖ్య అతిథిగా వచ్చిన కర్ణాటక సీఎం సిద్దరామయ్య సభ నుంచి అర్థాంతరంగా వెళ్లిపోయినట్లు కొందరు గుర్తు చేస్తున్నారు. జిల్లా గుడికట్ల ఉత్సవాల్లో జిల్లా కురువ సంఘం అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు, రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజినేయులు, కురుబ ఎన్నికల కమిటీ అధ్యక్షులు నెమలి వరం ఈశ్వరయ్య, అసోషియేట్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి, జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్, మాజీ మంత్రి శంకర్‌నారాయణ, ఎంపి గోరంట్ల మాధవ్, కురుబ కార్పోరేషన్ ప్రెసిడెంట్ కోటి సూర్యప్రకాష్, టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షులు పార్థసారధి, మాజీ మేయర్ పరుశు రామ్, టిడిపి నాయకులు శివబాల, నాగరాజు, మల్లికార్జున, ప్రజలు పాల్గొన్నారు.

# సాంకేతికత వినియోగం

సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుమల అదనపు ఎస్పీ మునిరామయ్య, అటవీశాఖ డిప్యూటీ సిఎఫ్ శ్రీనివాస్, ప్రభుత్వ అటవీశాఖ అధికారుల బృందం నిశితంగా అధ్యయనం చేసింది. రిజర్వు ఫారెస్టుప్రాంతంలో కాలినడక మార్గాల్లో పుట్‌ఓవర్ బ్రిడ్జిల నిర్మాణమే శరణ్యమని నివేదిక తయారుచేశారు. అయితే దీనికంటే ముందే కాలినడకన వస్తున్న వేలాదిమంది భక్తులు, చిన్నపిల్లలు, వృద్ధుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే చేతికర్రలు పంపిణీచేసి రక్షణకల్పిస్తున్నారు. తరచూ కాలినడక మార్గాలు ఆనుకుని ఉన్న అటవీప్రాంతంలో చిరుతలు, ఎలుగుబంట్లు సంచరిస్తున్నట్లు గుర్తిస్తున్నారు. అయితే ఎప్పుడు ఎలా వచ్చి భక్తులపై దాడిచేస్తాయో తెలియని ఆందోళన లేకపోలేదు. ఇప్పటికే ఆరువరకు చిరుతలను బంధించి నాలుగింటిని తిరుపతి జూకు తరలించారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే తాత్కాలికంగా 300పైగా సిసి కెమెరాలను శేషాచలం అటవీప్రాంతంలో నడకమార్గాలకు సమీపంలో ఏర్పాటుచేసి గమనిస్తున్నారు. మళ్లీ పదిరోజుల క్రిందట చిరుతపులి సంచారం ఉన్నట్లు గుర్తించిన అటవీశాఖ ఇక శాశ్వతంగా కాలినడక భక్తులకు భద్రత కల్పించడమే ప్రధాన ధ్యేయంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. తిరుపతి అలిపిరినుండి తిరుమలకు కాలినడక మార్గం సుమారు 9కిలోమీటర్లు, శ్రీవారిమెట్టుమార్గం 2.5కిలోమీటర్లు. పూర్తిగా దట్టమైన అటవీప్రాంతంలోనే ఉంది. ఇప్పుడు చిరుతపులుల సంచారం కూడా ఎక్కువగానే ఉండటంతో కాలినడక భక్తులు దివ్యదర్శనం టోకెన్లు తీసుకున్న తరువాత వాహనాల్లోనూ తిరుమలకు చేరుకునేలా విధానాలు సుగమం చేశారు. ఇప్పటి పరిస్థితుల్లో 24గంటలూ కాలినడక మార్గాల్లో పర్యవేక్షణ తప్పదనే నిర్ణయానికి టిటిడి, అటవీ, పోలీసు, విజిలెన్స్ వర్గాలు వచ్చాయి. ఈ దశలో ఎంతో భక్తితో, విశ్వాసంతో తమ మొక్కుబడుల్లో భాగంగా ప్రతిరోజూ కాలినడక మార్గాల్లో 20వేలమంది వరకు భక్తులు వస్తుండగా ప్రత్యేక పర్వదినాలు, వారాంతపు రోజుల్లో ఈ సంఖ్య 30వేలకు చేరుకుంటోంది.

భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని తిరుమలకు వచ్చే కాలినడక భక్తుల భద్రత కోసం శేషాచలంలో డిజిటల్ కెమెరా ట్రాప్‌లు, వన్యమృగాల మానిటరింగ్ విభాగం, కంట్రోల్‌రూమ్ ఏర్పాటు దిశగా కార్యాచరణ రూపొందించారు. ఇందుకు 3.50కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ఇటీవల టిటిడి బోర్డులో ఆమోదం తెలిపారు. ఇవన్నీ ఏర్పాటయితే నడకదారి భక్తులు 24గంటలూ నిఘానీడలో వుంటారని అధికారులఅభిప్రాయం. అదీగాక భద్రత సిబ్బంది కూడా మరింత అప్రమత్తంగా వ్యవహరించే వీలుకలుగుతుంది. మరీ రానున్న 2024 జనవరినెలలోపు ఈ ఆధునిక సాంకేతికత పని చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 20-11-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
అష్టమి రా.3.16, ధనిష్ఠరా.9.26
వ.తె.4.12-5.43, దు.మ.12.15-1.00
2) మ.2.30-3.16
శుభసమయం లేదు, అనురాధ కార్తె
రాహుకాలం మ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** అంతగా ప్రాధాన్యతలేనటువంటి బాధ్యతను స్వీకరించవలసి వస్తుంది.

**వృషభం:** వ్యక్తిగత అవసరాలను దృష్టిలో ఉంచుకొని తదనుగుణంగా నడచుకుంటారు.

**మిథునం:** విందు, వినోద కార్యక్రమాలకు దూరంగా ఉంటారు. అనుకూలమైన సమాచారం అందుకుంటారు.

**కర్కాటకం:** సమస్యలు శ్రుతిని మించి రాగాన పడకుండా జాగ్రత్తలు వహిస్తాం

**సింహం:** క్లిష్టమైన సమస్యలకు కూడా కొన్ని పరిష్కారమార్గాలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

**కన్య:** న్యాయపరమైన అంశాలను సానుకూల పరచుకోగలుగుతారు. నూతన పరిచయాలు ఏర్పడతాయి.

**తుల:** ఉద్యోగాభివృద్ధిని సాధించుకోవడానికి గాను క్రొంగొత్త మార్గాలను అవలంబిస్తారు.

**వృశ్చికం:** ఆపోహలను రూపు మాపుకునే ప్రయత్నాలను చేస్తారు. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది.

**ధనుస్సు:** దూరప్రాంతాలలోని ఆత్మీయ వర్గంతో సంభాషణలు సాగిస్తారు. గ్రంథపఠనం చేస్తారు.

**మకరం:** విదేశీ ప్రయాణాలు అందుకు సంబంధించిన వ్యవహారాలు ఒకింత పురోభివృద్ధిలో ఉంటాయి.

**కుంభం:** ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేస్తారు. స్తంభించిన అమ్మకాలలో కదలిక ఏర్పడుతుంది.

**మీనం:** మానసిక ప్రశాంతతకు గాను వినోద కార్యక్రమాలపైన దృష్టిని సారిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కాం, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:19/11/23

DAY - SINGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 378775
2nd Prize Rs.7000/- 03743
3rd Prize Rs.3500/-
00560 35722 36133 54253 54549
58744 81039 89169 90392 94700
4th Prize Rs.200/-
1471 1521 1617 1827 2612 3167 5262
6549 8438 9043
5th Prize Rs.100/-
4230 4929 5370 5431 6630 7414 7727
8131 9149 9176
6th Prize Rs.50/-
0219 1701 2949 4393 6224 7505 9463
0319 1723 3017 4432 6358 7509 9491
0379 1835 3085 4521 6424 7567 9522
0403 2002 3093 4584 6436 7775 9645
0577 2022 3382 4675 6711 8180 9814
0596 2137 3417 4785 6746 8370 9823
0845 2270 3582 4818 6863 8487 9929
0883 2321 3628 4820 7166 8583 9950
0903 2346 3707 5485 7169 8855 9954
0906 2415 3907 5608 7206 8887 9994
0988 2423 4056 5687 7287 8952
1182 2644 4109 5758 7415 9020
1456 2660 4172 5946 7429 9190
1467 2700 4222 5998 7432 9253
1548 2862 4274 6167 7454 9299

DAY - KUIL SERIES Dr No:213
1st Prize Rs.100000/- 131738
2nd Prize Rs.7000/- 07702
3rd Prize Rs.3500/-
00474 16346 36598 51556 58924
61853 65151 70324 84483 90587
4th Prize Rs.200/-
0480 0916 2185 2596 3108 4114 4267
7265 8139 8553
5th Prize Rs.100/-
0871 1527 2086 2455 3708 4805 4890
6129 8109 9249
6th Prize Rs.50/-
0035 1321 2374 3635 5142 6531 9161
0099 1371 2443 3741 5506 6590 9175
0167 1425 2588 3815 5589 6591 9197
0234 1485 2828 3900 5594 6608 9295
0261 1548 2882 4140 5622 6983 9334
0350 1675 2962 4156 5690 7228 9343
0447 1723 3041 4194 5849 7308 9716
0468 1740 3187 4341 5865 7463 9765
0688 1785 3241 4422 5883 7631 9793
0742 1877 3272 4706 5893 7926 9873
0765 2037 3370 4797 5992 8143
0849 2048 3425 4803 6096 8251
0884 2124 3462 4818 6098 8615
1197 2181 3514 4832 6438 8919
1243 2269 3515 4931 6469 8928

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:19/11/23

DAY - ROSA SERIES Dr No:213
1st Prize Rs.100000/- 481956
2nd Prize Rs.7000/- 97940
3rd Prize Rs.3500/-
07847 09419 11478 13002 17399
33166 36031 59604 68425 74921
4th Prize Rs.200/-
0822 4517 5974 7561 8690 8707 8780
8833 8865 9918
5th Prize Rs.100/-
0030 1032 1236 1709 2080 5605 6295
7537 7928 8801
6th Prize Rs.50/-
0035 2130 3348 4426 5685 7401 8887
0259 2150 3376 4465 5835 7530 8934
0398 2163 3494 4477 6048 7595 9039
0466 2200 3706 4513 6055 7629 9304
0619 2332 3756 4748 6220 7637 9430
0637 2354 3811 4903 6382 7721 9599
0802 2463 3841 5074 6424 7793 9627
1106 2705 3868 5186 6480 7830 9694
1350 2792 3901 5233 6610 8073 9730
1370 2848 3908 5286 6676 8178 9779
1602 2850 3962 5362 6694 8304
1673 2983 4057 5373 6748 8349
1724 2998 4100 5375 6854 8802
1883 3020 4308 5590 6889 8866
1982 3306 4384 5661 7188 8867

DAY - DEAR SERIES Dr No:213
1st Prize Rs.100000/- 679284
2nd Prize Rs.7000/- 19675
3rd Prize Rs.3500/-
20700 32772 45873 47115 67375
82569 83997 88656 93454 93607
4th Prize Rs.200/-
0293 1283 1366 3168 5492 5944 6205
7463 7948 9550
5th Prize Rs.100/-
0050 0626 1046 2883 3923 4126 4137
5529 5647 7814
6th Prize Rs.50/-
0040 1757 3559 4896 6291 8015 9162
0094 1995 3712 5015 6372 8284 9247
0129 2015 3822 5034 6408 8333 9286
0423 2033 3965 5204 6416 8388 9317
0451 2203 4069 5222 6467 8445 9427
0564 2263 4160 5302 6513 8649 9507
0579 2351 4169 5459 6700 8758 9529
0634 2440 4271 5524 6922 8778 9777
0650 2525 4340 5666 6966 8834 9796
0797 2533 4476 5801 7146 8893 9935
0926 2619 4507 6056 7353 8897
0930 2653 4588 6086 7472 9007
1121 2764 4741 6124 7511 9047
1363 3101 4823 6204 7553 9124
1677 3531 4828 6264 7595 9130

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:19/11/23

DAY - THANGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 736759
2nd Prize Rs.7000/- 43804
3rd Prize Rs.3500/-
14033 15212 17088 20523 34067
55796 60465 69024 88110 98388
4th Prize Rs.200/-
0002 1027 1262 1714 4377 8091 8784
9034 9385 9898
5th Prize Rs.100/-
1596 3620 3632 4905 6264 6775 7111
7262 7517 8186
6th Prize Rs.50/-
0107 1976 3479 5008 6400 7786 9315
0264 2027 3491 5017 6477 7838 9372
0470 2028 3553 5252 6509 8158 9422
0476 2087 3724 5448 6551 8192 9449
0716 2144 3751 5700 6850 8405 9626
0751 2594 3766 5701 7035 8475 9679
0916 2653 3925 5779 7169 8587 9690
0971 2798 4088 5843 7355 8667 9731
1115 2883 4212 5857 7359 8837 9821
1136 2948 4487 5965 7401 8855 9986
1376 3000 4546 6054 7440 9152
1470 3078 4603 6158 7558 9164
1518 3120 4690 6307 7564 9181
1556 3139 4856 6308 7593 9221
1634 3240 4921 6387 7628 9252

DAY - VAIRAM SERIES Dr No:72
1st Prize Rs.50000/- 494942
2nd Prize Rs.7000/- 52327
3rd Prize Rs.3500/-
02771 03808 09539 19558 21075
37003 63720 74676 84520 90432
4th Prize Rs.200/-
0142 0423 2570 3352 3596 3811 4097
7020 7398 7450
5th Prize Rs.100/-
0263 2584 6322 6442 7496 8133 8527
8976 9018 9037
6th Prize Rs.50/-
0011 2510 3457 4800 6450 7560 8497
0035 2641 3609 4848 6541 7565 8532
0623 2643 3692 4941 6591 7638 8879
0813 2725 3722 5039 6661 7698 9162
0984 2783 3774 5074 6675 7749 9276
1002 2813 3844 5251 6785 7772 9315
1018 2927 3911 5393 6819 7777 9410
1136 2931 3950 5566 6917 7806 9508
1342 3020 4170 5849 6925 7885 9692
1354 3062 4187 5855 6934 7962 9765
1395 3280 4196 5856 7022 8067
1977 3285 4335 5884 7100 8198
2058 3366 4547 5955 7447 8200
2091 3428 4748 6180 7448 8224
2245 3441 4768 6294 7541 8492

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:19/11/23

DAY - NALLANERAM SERIES Dr No:213
1st Prize Rs.50000/- 465436
2nd Prize Rs.7000/- 26558
3rd Prize Rs.3500/-
01034 03972 13786 13876 19735
33176 37759 40760 81397 94847
4th Prize Rs.200/-
0212 0603 0779 1935 3001 6621 7376
9105 9187 9382
5th Prize Rs.100/-
0687 1174 3137 3188 6465 7272 7475
8184 8982 9125
6th Prize Rs.50/-
0005 1546 2671 4467 6196 7732 8774
0202 1554 2685 4582 6284 7740 9050
0426 1559 2911 4609 6402 7772 9089
0460 1608 3286 4658 6476 7822 9168
0493 1637 3514 5240 6737 8000 9312
0824 1674 3516 5290 6963 8045 9562
0882 1679 3599 5304 7237 8119 9587
0942 1830 3610 5500 7247 8235 9728
1037 1890 3628 5563 7358 8445 9760
1126 1959 3814 5580 7463 8630 9973
1201 2088 3848 5585 7558 8666
1321 2118 3853 5702 7623 8672
1336 2392 4028 5870 7652 8680
1386 2408 4107 5950 7653 8689
1497 2523 4252 6093 7673 8714

DAY - MANI SERIES Dr No:72
1st Prize Rs.50000/- 583444
2nd Prize Rs.7000/- 96801
3rd Prize Rs.3500/-
09659 11221 13333 13906 15248
47164 52172 60535 76529 83810
4th Prize Rs.200/-
0346 0481 1587 1742 2952 3560 7163
7317 8577 8599
5th Prize Rs.100/-
0950 0998 2183 2222 2969 3641 5997
7362 8513 9037
6th Prize Rs.50/-
0005 2009 4608 5676 6983 8100 9280
0035 2060 4625 5693 7313 8109 9405
0138 2395 4651 5753 7360 8164 9560
0160 2463 4691 5795 7493 8314 9605
0316 2466 4831 5830 7517 8408 9663
0358 2524 4923 6052 7688 8548 9749
0680 2957 4936 6195 7733 8560 9872
0837 3028 4977 6202 7742 8592 9911
0866 3102 5002 6217 7788 8648 9932
1075 3320 5041 6237 7789 8673 9994
1167 3481 5097 6279 7849 8828
1243 3685 5327 6476 7853 8842
1509 4163 5430 6580 7899 8965
1646 4258 5474 6658 7919 9004
1962 4535 5629 6831 8070 9029

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:19/11/23

DAY - KUMARAN SERIES Dr No:213
1st Prize Rs.50000/- 234824
2nd Prize Rs.7000/- 33342
3rd Prize Rs.3500/-
00347 00645 27899 43076 45571
55614 77534 81074 86936 92511
4th Prize Rs.200/-
0716 1563 2387 3723 4193 4892 6949
8209 8449 8759
5th Prize Rs.100/-
0003 1180 4168 5545 5881 7377 8235
8992 9139 9902
6th Prize Rs.50/-
0037 1893 3542 5326 6352 7705 9040
0086 2113 3577 5414 6548 7959 9091
0367 2229 3683 5426 6630 8036 9197
0377 2322 3695 5433 6734 8213 9219
0392 2378 3843 5461 6780 8216 9392
0418 2392 3903 5525 6901 8261 9521
0549 2490 3988 5639 6966 8284 9530
0556 2824 4186 5665 7107 8306 9734
0677 2948 4277 5804 7214 8322 9780
0813 2960 4328 5818 7308 8348 9867
0962 3007 4422 5897 7362 8536
1187 3279 4436 5969 7367 8642
1348 3315 4648 6043 7440 8689
1507 3330 5037 6098 7448 8739
1605 3500 5183 6325 7574 8843

DAY - VISHNU SERIES Dr No:213
1st Prize Rs.50000/- 946281
2nd Prize Rs.7000/- 67119
3rd Prize Rs.3500/-
13533 38924 39456 40284 44209
53298 70062 80052 82304 91155
4th Prize Rs.200/-
0148 2912 3609 3929 5502 5792 6244
6298 8066 8398
5th Prize Rs.100/-
0556 0968 1178 1801 3339 3643 4168
6576 7406 8722
6th Prize Rs.50/-
0101 1192 3676 5247 6260 7394 8895
0238 1798 3772 5260 6274 7423 9152
0293 2464 3909 5287 6347 7693 9268
0390 2591 3917 5302 6524 7716 9390
0489 2606 4152 5400 6818 7734 9473
0505 2647 4296 5586 6882 7735 9522
0704 2709 4478 5620 6902 7984 9573
0753 2754 4513 5753 6994 8058 9590
0799 3172 4563 5787 7014 8261 9766
0810 3205 4612 5817 7111 8373 9991
0900 3256 4863 5954 7122 8773
1008 3274 4868 6011 7288 8799
1033 3512 4926 6189 7298 8817
1077 3595 5023 6202 7311 8866
1164 3631 5120 6235 7393 8890

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:19/11/23

SWARNALAXMI SERIES Dr No:213
1st Prize Rs.50000/- 315536
2nd Prize Rs.7000/- 49625
3rd Prize Rs.3500/-
12530 19508 26852 35856 47474
55878 67961 81276 83465 96872
4th Prize Rs.200/-
0047 1149 1173 1185 2451 2742 4542
4707 6575 9530
5th Prize Rs.100/-
1382 1828 1851 1909 2041 2599 2944
4379 5392 9750
6th Prize Rs.50/-
0030 1401 3571 5229 6728 8016 9299
0031 1500 3632 5244 6779 8035 9343
0146 1935 3810 5377 6860 8118 9382
0202 1955 3870 5385 6898 8328 9535
0403 2108 4075 5470 6977 8356 9553
0812 2136 4436 5651 6980 8444 9623
0825 2142 4650 5653 7016 8523 9721
0837 2173 4705 5811 7124 8556 9893
1087 2273 4735 5965 7138 8756 9926
1162 2345 4793 6219 7548 8834 9996
1181 2633 4840 6382 7555 8878
1193 2946 4921 6440 7837 9030
1217 3000 4963 6462 7838 9032
1321 3455 5059 6593 7907 9101
1356 3528 5168 6678 7953 9244

DAY - LION SERIES Dr No:72
1st Prize Rs.50000/- 126874
2nd Prize Rs.7000/- 83962
3rd Prize Rs.3500/-
14343 25785 34685 35758 46789
56323 68064 68953 79962 85654
4th Prize Rs.200/-
2282 4892 5448 5450 5969 6217 6283
6953 7269 9261
5th Prize Rs.100/-
0703 1712 2629 3167 5086 6723 7980
7981 8048 8568
6th Prize Rs.50/-
0058 1131 3243 4656 6242 7878 9007
0248 1319 3292 4774 6250 7893 9240
0268 1503 3326 4862 6356 7942 9252
0357 1598 3348 4908 6372 8120 9270
0362 1890 3682 5028 6576 8122 9323
0586 1914 3711 5160 6745 8221 9390
0611 2111 3867 5308 6931 8291 9430
0635 2165 3950 5379 7152 8449 9727
0700 2433 4101 5555 7184 8464 9730
0715 2627 4288 5591 7191 8684 9832
0784 2654 4361 5642 7274 8759
0844 2672 4363 5899 7363 8765
0913 2786 4445 6112 7554 8789
0923 3122 4542 6158 7640 8840
1025 3197 4647 6230 7679 8971



## విజయసాయికి అయ్యన్నపాత్రుడు స్ట్రాంగ్ కౌంటర్

**అమరావతి, నవంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి సీనియర్ నేత సిహెచ్ అయ్యన్నపాత్రుడు వైకాపా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి ట్విట్టర్‌లో స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.. 'ఉదయం లేస్తే ఇంట్లో ఆడవాళ్లపై పడి ఏడుస్తావ్ ఏంటి సాయిరెడ్డి. భువనేశ్వరి , పురందేశ్వరి గురించి ఏడవటం మానేయ్' అంటూ పేర్కొన్నారు.. ధైర్యం ఉంటే విజయలక్ష్మి, షర్మిల ఎక్కడ? బాబాయ్ వివేకా ఎక్కడ అని జగన్‌ని అడుగు కసాయిరెడి..' అంటూ అయ్యన్నపాత్రుడు పోస్ట్ చేసిన ట్వీట్ ఇపుడు వైరల్ అవుతోంది.


రేసింగ్‌లో వున్న కారు ఢీకొనడంతో ధ్వంసమైన స్కూటీలు

## విజయవాడలో జాతీయ రహదారిపై అర్ధరాత్రి దాటాక కార్లరేసు

### అదుపు తప్పి ఓ కారు ఢీకొని రెండు స్కూటీలు ధ్వంసం, నలుగురికి గాయాలు

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఆదివారం తొలిగంటలు(శనివారం అర్ధరాత్రి 12దాటిన తరువాత) జాతీయ రహదారిపై కొందరు యువకులు కార్ల రేసింగ్‌ను నిర్వ హించారు. బెంజ్, ఫార్చ్యూనర్ కార్లతో యువతీ,యువకులు రేస్‌లు నిర్వహించారు. నిర్దేశిత వేగపరిమితిని మించిన వేగంతో ఈ కార్లు పోటీలో చేజింగ్ చేస్తూ ముందుకు దూసుకుని పోయాయి,ఆ సమయంలోను ఏలూరు రోడ్డు రద్దీగా ఉంటుంది.

పాదచారులు, ద్విచక్రవాహ నదారులు ఎంత వారిస్తున్నా, పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎవ్వరు స్పందించని పరిస్థితి. ఈ క్రమంలో రామవరప్పాడు వైపు వెళ్తున్న రెండు స్కూటీలను పోటీలో ఉన్న ఓ పార్చ్యూనర్ కారు ఢీకొట్టింది. ప్రమాదంలో నలుగురు యువకులు గాల్లో ఎగిరిరోడ్డుపై పడ్డారు. తీవ్ర గాయాలపాలైన వీరిని స్దానికులు వెంటనే సమీప ఆస్పత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్దితి విషమంగా ఉంది. ఈ నలుగురి పేర్లు,ప్రాంతం వివరాలు తెలియవలసి ఉంది.

ఈ ఘటనలో ప్రమాదానికి గురైన స్కూటీలు రెండు ముక్కలయ్యాయి. కారు ముందు భాగం ధ్వంసమైంది. ప్రమాదానికి కారణమైన ఫార్చునర్ కారులోని యువతి, యువకుడు మరో కారులో పరారయ్యారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ పరిస్దితి కొంత కాలం నుంచి ఏలూరు రోడ్డు, బందురు రోడ్లు, ఫ్లైవోవరులపై విచ్చలవిడిగా సాగుతుందంటున్నారు. పోలీసులు పూర్తి అలసత్వంతో కంట్రోలు రూమ్‌లోని సీసీ ఫ్యూటేజీని గమనించకపోవడం, గమనించినా పట్టించుకోనందున ఇది జరుగుతుందని ప్రజలు బహిరంగం ఆరోపిస్తున్నారు. కనకదుర్గ ఫ్లైవోరుపై అర్ధరాత్రి దాటితే యువతీయువకులు మద్యం సేవిస్తూ చేతులు వదిలి. ఫుట్‌స్టాండ(బోర్డు)లపై నిలిచి వేగంగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్నారనే అభియోగాలు ఉన్నాయి.

# టిడిపికి ఎపి బిజెపి చీఫ్ బి టీమ్

### మాజీ మంత్రి కొడాలి నాని

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ ఏపీ బిజెపి చీఫ్ బీ టీమ్ అని మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని) అభివర్ణించారు. ఎన్టీఆర్‌కు ద్రోహం చేసిన వారిలో దగ్గుపాటి పుందేశ్వరి కీలక పాత్ర వహించారన్నారు. ఆదివారం ఆయన మీడియితో మాట్లాడుతూ ఎన్టీఆర్ కుటుంబంలో ఆయనకు వ్యతిరేకంగా పదవుల కోసం చంద్రబాబుతో కలిసి పురందేశ్వరి చేసిన రాజకీయ ఎత్తుగడలు జనం మరచిపోలేదన్నారు. చంద్రబాబు ఎన్టీఆర్‌కు చేసిన అన్యాయంలో ప్రతి అణువు పురందేశ్వరికి ఉందన్నారు. చంద్రబాబుతో కలిసి ఆయన సీఎం అవటంలో కీలకపాత్ర పోషించిందన్నారు. ఆమె భర్తను చంద్రబాబు దారుణం మోసం చేసాడన్నారు. ఆ విషయం గుర్తుందా అని ప్రశ్నించారు. చంద్రబాబుతో కలిసి తండ్రిరెండవ పెళ్ళి చేసుకున్నాడన్న అసంతృప్తిని కుటుంబ సభ్యుల్లో కలిగించి ఆయనను అధికారంలోంచి పడద్రోసిం



దన్నారు. చంద్రబాబు చేసిన ప్రతి అవినీతిలో ఆవిడ వాటా ఆమెకు వెళ్తుందన్నారు. అందుకే చంద్రబాబు హయంలో అక్రమాలు జరిగినా, అన్యాయం జరిగినా అమరావతి పేరుతో భూ కుంభకోణాలు జరిగినా పుందేశ్వరి స్పందించలేదన్నారు. చంద్రబాబు ఇసుక దోపిడిని ఆమె గమనించలేదా, ఆమెకు వాటాలాందాయా అన్నారు. ఇసుకపై నయా పైసా ఆదాయం ప్రభుత్వానికి చంద్రబాబు చూపలేదన్నారు. ఆదాయం అంతా బొక్కాడన్నారు. జగన్ సీఎం అయ్యాకా రూ.4000కోట్లు ఆదాయం ఇసుకపై ప్రభుత్వానికి వచ్చిందన్నారు. పురందేశ్వరి కుట్ర రాజకీయాలు గుర్తించినందునే 2014,2019 ఎన్నికల్లో ఆమె ఎంపీగా పోటీ చేసినా గెలవలేదన్నారు. నిన్నటి వరకు అసెంబ్లీలోను, పబ్లిక్‌లోను చంద్రబాబు బహుబలి డైలాగులు చెప్పాడన్నారు. ఇప్పుడేమో గుండెకు చిల్లుపడింది. శరీరంపై కాయలు పోయాయి అంటూ బెయిల్ కోసం ఆయన డ్రామాల అడుతున్నాడన్నారు. చంద్రబాబు జీవితమంతా అవినీతి బొక్కలన్నారు. చంద్రబాబు అవినీతిపై పురందేశ్వరి భర్త దగ్గుపాటి వెంకటేశ్వరరావు ఓ పుస్తకమే రాసాడన్నారు. పురందేశ్వరి ప్రజలకు చంద్రబాబు ఏమీ మంచి చేసాడో వివరించాలన్నారు.

# ఎ2 విజయసాయి అవినీతిపై మాట్లాడటమా?

### విశాఖలో రూ.2వేల కోట్ల విలువైన భూములు బినామీలతో దోపిడీ
### '108' అంబులెన్స్ కొనుగోళ్లలో అల్లుడితో కలిసి రూ.307 కోట్ల ప్రజాధనం లూటీ
### లోకేష్, భువనేశ్వరి గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదు
### టిడిపి ఎంపి రామ్మోహన్ నాయుడు ఆగ్రహం

**అమరావతి, నవంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపాలో విజయసాయిరెడ్డి స్థానం కనుమరుగవుతోందని, దాన్ని భర్తీ చేసుకునేందుకు ఇష్టానురీతిన ఆయన నోరు పారేసుకుంటున్నారని ఎంపి రామ్మోహన్ నాయుడు ఆరోపించారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్‌రెడ్డి దోచుకున్న అక్రమ సొమ్ములో ఆయన పాత్ర ఏంటో అందరికీ తెలుసుఅని అన్నారు. విధానపరమైన విమ



ర్శలు చేయటం రాని ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉండి, వ్యక్తిగత విమర్శలు చేయటం సిగ్గుచేటని రామ్మోహన్‌నాయుడు ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్రలో భూకబ్జాల బాగోతం నుంచి ఢిల్లీ లిక్కర్ స్కామ్ వరకూ ఆయన వాటా ఎంతో తెలుసునని, చంద్రబాబును కలిసేందుకు ఆయన అనుమతి కోసం పిల్లిలా తిరిగిన వ్యక్తి ఇపుడు విమర్శలు చేయటమా? అని ప్రశ్నించారు.. లోకేష్, భువనేశ్వరిపై విమర్శలు చేసే అర్హత విజయసాయిరెడ్డికి లేదన్నారు. లోకేష్, భువనేశ్వరి చేపట్టే సేవా కార్యక్రమాల్లో ఒక్క శాతమైనా విజయసాయిరెడ్డి చేయగలరా? అని నిలదీశారు. కార్యకర్తల కుటుంబాలను ఆదుకున్న గొప్ప మనసున్న వ్యక్తి లోకేష్ అని, తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ విపత్తుఉన్నా సేవా క్యాక్రమాలు నిర్వహించే మాతృమూర్తి భువనేశ్వరి అన్నారు. విశాఖ నడిబొడ్డున ఉన్న రూ.2వేల కోట్ల విలువైన దసపల్లాభూముల్ని బినామీలతో దోచుకున్నారని దుయ్యబట్టారు. 108 అంబులెన్స్‌ల కొనుగోళ్లలో అల్లుడితో కలిసి రూ.307 కోట్ల ప్రజలసొమ్ము దిగిమింగారని విమర్శించారు. కేసులకోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు, పార్టీని తాకట్టుపెట్టుకున్న విజయసాయిరెడ్డికి టిడిపి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. అక్రమాస్తుల కేసులో ఏ1 జగన్‌రెడ్డితో పాటు, ఏ2గా ఉన్న విజయసాయిరెడ్డి ఇపుడు అవినీతి అంటూ మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ, తప్పుదారి పట్టిస్తూ పదేళ్లుగా బెయిల్‌పై ఊగిసలాడే విజయసాయిరెడ్డి చంద్రబాబు కుటుంబాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. షరతులతో బెయిల్‌పై ఉన్న విజయసాయి అనేక ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఉత్తరాంధ్ర వైకాపా నేతలు తంతే ప్రకాశం జిల్లాలో పడ్డారని, అక్కడి వాసులు తంతే రేపు ఎక్కడ పడతారోఅని అన్నారు. గజదొంగల ముఠాకు మేస్త్రీగా ఉన్న విజయసాయి ఎపిలో పుట్టటం ప్రజల దౌర్భాగ్యం అన్నారు. విజయసాయి స్థానం, గమ్యం ఎప్పటికైనా కటకటాలే అని అన్నారు. ఢిల్లీలో కాళ్లు పటుకుంటూ, ఎపిలో డాంభికాలు పలకటమే విజయసాయి చరిత్ర అన్నారు. ప్రజలు ఇచ్చిన గౌరవస్థానాన్ని వారికి మంచి చేయటానికి ఉపయోగించాలని, లేదంటే ప్రజల్లో ఆయన మనుగడ కష్టమే అని రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు.

# ప్రజల ప్రాణాలతో జగన్‌రెడ్డి చెలగాటం

### వైఎస్సార్సీ పాలనలో భ్రష్టుపట్టిన వైద్యరంగం
### నీతి ఆయోగ్ హెల్త్ ఇండెక్స్‌లో ఎపిని 10వ స్థానంలో పడేశారు
### టిడిపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి ధ్వజం

**అమరావతి, నవంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రజలప్రాణాలతో సిఎం జగన్‌రెడ్డి చెలగాటమాడుతున్నారని టిడిపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ వైద్యానికి 15వ ఆర్థిక సంఘం విడుదల చేసిన రూ.514కోట్ల నిధులను దారిమళ్లించారని దుయ్యబట్టారు. సోషల్ ప్రోగ్రెస్ ఇండెక్స్ ప్రకారం పేదలకు ప్రాథమిక వైద్యం అందించటంలో దేశవ్యాప్తంగా ఎపిని 23వ స్థానానికి దిగజార్చా రన్నారు. నీతి ఆయోగ్ హెల్త్ ఇండెక్స్ లో వైద్యరంగాన్ని 10వ స్థానానికి పడేశారని అన్నారు. 2019 మార్చి నాటికి ఒక వ్యక్తి ఆరోగ్యం కోసం చేసే ఖర్చు రూ.950



కాగా, ఈ నాలుగున్నరేళ్లలో ఆ ఖర్చు రూ.4,000కు పెంచారన్నారు. ప్రభుత్వాసుపత్రులకు సర్జికల్, మందులు సరఫరా చేసే సంస్థలకు కోట్లలో బిల్లులు బకాయి పెట్టడంతో ఏఐఎంఇడి ఏకంగా ఏపికి రెడ్ నోటీసు ఇచ్చిందన్నారు. విజయవాడ హెల్త్ వర్సిటీ నిధులు రూ.400 కోట్లు దారి మళ్లించి ఖజానా ఖాళీ చేశారన్నారు. వైకాపా మంత్రులు, ఎంపిలు వైద్యం కోసం పొరుగు రాష్ట్రానికి క్యూ కడుతుండటం రాష్ట్రంలో వైద్యరంగ దుస్థితికి అద్దం పడుతోందన్నారు

**ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చిన ప్రభుత్వం:** రాష్ట్రంలో ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా ప్రభుత్వం మార్చేసిందన్నారు.. రూ.1000 దాటిచే ఉచిత వైద్యం పేదలకు ఎక్కడా అందటం లేదన్నారు.. నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.వెయ్యి కోట్ల బకాయిలు పెట్టారని, ఆరోగ్యశ్రీ చికిత్సలకు ప్యాకేజీలు పెంచటం లేదని వీరాంజనేయస్వామి ఆరోపించారు.

**ఐప్యాక్ కనుసన్నల్లో పథకాన్ని పబ్లిసిటీ స్టంగ్‌గా మార్చేశారు:** రాష్ట్రంలో ఐప్యాక్ కనుసన్నల్లో ఆరోగ్య పథకాన్ని పబ్లిసిటీ స్టంగ్‌గా మార్చేశారని ఆయన దుయ్యబట్టారు. వైద్య శిబిరాల నిర్వహణకు వైద్యశాఖ నుంచి పైసా కేటాయించకుండా పంచాయతీలపైనే ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు.

**పేదలకు చంద్రన్న ఆరోగ్య భాగ్యం:** పేదల ఆరోగ్య పరిస్థితులు మెరుగుపరిచేందుకు 33 కొత్త పథకాలను నాడు చంద్రబాబు అమలు చేశారని గుర్తు చేశారు. 2017-18 లో నీతి అయోగ్ హెల్త్ ఇండెక్స్ ర్యాంకింగ్స్‌లో వైద్యరంగం అభివృద్ధిలో ఎపి 4వ స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. 2014 నాటికి ఎపిలో ఆరోగ్యం కోసం ఒక వ్యక్తి సగటున చేసే ఖర్చు రూ.5వేలు కాగా, చంద్రబాబు తీసుకున్న చర్యల కారణంగా రూ.950కి తగ్గించారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులుగా పిహెచ్‌సిలు పనిచేశాయన్నారు. మాతా శిశువులకు ఉపయోగకరమైన తల్లి బిడ్డా ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ బేబీ కిట్స్ వంటి పథకాలను వైకాపా ప్రభుత్వం అటకెక్కించిందన్నారు.

# తిరుమల సమాచారం



## పురుషోత్తమునికి వేడుకగా పుష్పయాగం

### శ్రవణానక్షత్రాన శోభాయమానంగా ఉత్సవర్లు అభయం

**తిరుమల,నవంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవర్లకు పుష్పయాగ మహోత్సవం వేడుకగా నిర్వహించారు. సువాసనలు వెదజల్లే 17 రకాల పుష్పాలు,6రకాల పత్రాలతో ఉత్సవర్లకు పుష్పార్చన వేదమంత్రాలతో పుష్పార్చన చేశారు. రంగురంగుల పుష్పాలు, పత్రాల మధ్య స్వామిఅమ్మవార్లు వైభవం మరింత ఇనుమడించింది. శ్రీనివాసుడికి ఈ ఏడాది జరిగిన సాలకట్ల వార్షిక,నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో అర్చకుల వల్లగానీ, పరిచారకులు, భక్తుల వల్ల ఏదేని జరిగిన దోషాల నివారణకు పుష్పయాగం నిర్వహించడం సంప్రదాయం. ఉదయం సంపంగిప్రాకారంలోని కల్యాణమండపంలో ఉత్సవమూర్తులకు విశేష స్నపనతిరుమంజనం నిర్వహించారు. మధ్యాహ్నం 1గంట నుండి సాయంత్రం 5గంటల వరకు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పట్టువస్త్రాభరణాలతో అలంకరించారు. చామంతి, వృక్షి, సంపంగి, సెంటు జాజులు, పొగడ, రోజా, గన్నేరు, మల్లె, మొల్లెలు, కనకాంబరం, తామర, నిత్యమల్లి, మనోరంజితం, పారిజాతం పుష్పాలు, తులసి, మరువం, దవణం, బిల్వం, పన్నీరు, కదిరిపచ్చ పత్రాలను స్వామిఅమ్మవార్లను అర్చించారు. పండితులు రుగ్వేదం, శుక్లయజుర్వేదం, కృష్ణయజుర్వేదం, సామవేదం, ఆధర్వణవేదం పఠించారు. పుల్లుడు ఆవాహం చేసి ఏడుకొండల దేవుడికి 20 సార్లు వివిధరకాల పుష్పాలతో అర్చించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒ సదాభార్గవి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధం, పేష్కార్ శ్రీహరి, అర్చకులు, గృహస్థభక్తులు పాల్గొన్నారు. అంతకుముందు తిరుమలలోని ఉద్యానవనం నుండి ఆలయానికి పుష్పాలను భక్తితో సాంప్రదాయంగా ఊరేగింపుగా తీసుకొచ్చారు.



## పద్మావతి దేవేరికి పుష్పయాగం

**తిరుపతి,నవంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** అమ్మలగన్నఅమ్మ తిరుచానూరు అలిమేలుమంగమ్మ ఆలయంలో ఆదివారం సాయంత్రం పాంచరాత్ర ఆగమోక్తంగా పుష్పయాగం నిర్వహించారు. ఆలయంలో ఇటీవల అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ బ్రహ్మోత్సవ రోజుల్లో అమ్మవారికి అర్చకులవల్ల, పరిచారకులు, భక్తుల వల్ల తెలిసీతెలియక జరిగిన దోషాల నివృత్తికోసం పుష్పయాగం చేపట్టారు. మధ్యాహ్నం వేదోక్తంగా ఆలయ అర్చకులు ఈ సువాసనలపుష్పాలను అమ్మవారిఉత్సవమూర్తి పాదాలకు అభిషేకించారు. పుష్పాలతో పద్మావతి అమ్మవారు పులకించారు. భక్తులను కటాక్షించారు. ఈకార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మందంపతులు, ఆలయడిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఈఈ నరసింహమూర్తి, డిప్యూటీ ఈఈ రామ్మూర్తి, విజిఒ బాలిరెడ్డి, సూప రింటెండెంట్ వాణి, ఆలయ అధికారులు, భక్తులుపాల్గొన్నారు. అంతకుముందు మధ్యాహ్నం అమ్మవారికి విశేష స్నపన తిరుమంజనం నిర్వహించారు.



## కార్తీక దీపోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

### నేడు తిరుపతిలో, 27న కర్నూలులో, డిసెంబర్ 11న విశాఖలో

**తిరుమల,నవంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పవిత్రమైన కార్తీకమాస సోమవారాలు పురస్కరించుకుని సామూహిక కార్తీకదీపోత్సవాలు నిర్వహిస్తోంది. ఈ దీపోత్సవాలను ఆయా సోమవారాల్లో విజయవంతంగా చేపట్టేందుకు తీసుకోవాల్సిన ఏర్పాట్లు, చర్యలుపై ఆదివారం టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీవేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, విఎస్ఒ బాలిరెడ్డి, ధార్మికప్రాజెక్టు ప్రోగ్రామ్‌ల అధికారి రాజగోపాల్, ఎస్వీసంగీత నృత్యకళాశాల ప్రిన్సిపాల్ ఉమాముద్దుబాల,పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు కలసి తిరుపతిలో టిటిడి పరిపాలన భవనంలో ఏర్పాట్లు పరిశీలించారు. 2021వ సంవత్సరం నుండి టిటిడి కార్తీకదీపోత్సవాలు నిర్వహిస్తుంది. అవసరమైన ఆధ్మాత్మిక, సాంస్కృతిక భక్తి కార్యక్రమాలు ఏర్పాట్లు,దీపాల సరళి, రంగ వల్లుల తీర్చిదిద్దడంపై స్పష్టమైన ఆదేశాలిచ్చారు. పవిత్రమైన కార్తీకమాసంలో భక్తితో నిర్వహించే దీపోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రపంచవ్యాప్తంగా ఉన్నభక్తుల కోసం ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తుందన్నారు. ఆయా రోజుల్లో సాయంత్రం 5.30గంటలకు స్వస్తితో దీపోత్సవం ప్రారంభమవుతుందని, అనంతరం దీపప్రశస్తి, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, విష్ణుసహస్రనామ పారాయణం, మహాలక్ష్మి పూజ, దీపలక్ష్మి నృత్యరూపకం, చివరగా కుంభహారతితో రాత్రి 8.30 గంటలకు దీపోత్సవం ముగుస్తుందని వివరించారు.

# ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లోని తడలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం

### రేపు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన, తిరుపతి జిల్లా ఎస్పీతో కలిసి ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్


మత్స్యకార దినోత్సవం సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి, తదితరులు

**తడ, నవంబర్ 19 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 21న తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట నియోజకవర్గంలోని తడ మండలంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవంలో పాల్గొంటున్నారు. ఇందుకు సంబంధించి మండలంలోని మాంబట్టు వద్ద ఉన్న అపాచి షూ తయారీ కేంద్రం దగ్గర బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. సూళ్లూరుపేట ప్రాంతానికి ముఖ్యమంత్రి హోదాలో వైఎస్ జగన్ రావడం ఇదే ప్రథమం కావడం విశేషం. తిరుపతి జిల్లాలో కోస్తా తీరప్రాంతం కలిసిన తర్వాత ఒక్క తడ మండలంలోనే సుమారు 12వేల మంది మత్స్యకారులు ఈ జిల్లాలో కలిశారు. ముఖ్యంగా తడ మండలంలో పులికాట్ సరస్సు ఒడ్డున 16 కుప్పాలలో జాలర్లు నివసిస్తున్నారు. ఆంధ్రా, తమిళనాడు సరిహద్దు పరిధిలో 600 కిలోమీటర్ల చదరపు విస్తీర్ణంలో ఉన్న ఈ ఉప్పునీటి సరస్సులో విస్తారమైన మత్స్య సంపద లభిస్తోంది. పర్యాటక రంగంలోనూ పులికాట్ సరస్సులో విహరించే వలస పక్షుల కారణంగా విశేష ప్రాధాన్యత ఏర్పడింది. అయితే వర్షాలు కురిసినప్పుడు ఈ సరస్సు నిండుతోంది. వేసవి కాలంలో సరస్సు ఎండిపోతోంది. దీనితో మత్స్యకారులు కొంత కాలంగా తమ వృత్తిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మత్స్యసంపద దొరకడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నోసార్లు విన్నవించుకున్నారు. ఎట్టకేలకు సరస్సు బంగాళాఖాతం కలిసేచోట డ్రెజ్జింగ్ పెట్టి పూడిక తీయాలని నిర్ణయించారు. రూ.130 కోట్లకు పైగా ఇందుకోసం వెచ్చించినట్లు ఇటీవల రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. ఇంతలో నవంబర్ 21న ప్రపంచ మత్స్యకార దినోత్సవం కూడా తోడవడంతో అదేరోజు ముఖ్యమంత్రి సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు వస్తున్నారు.

**చిన్నపాటి లోటుపాట్లు కూడా లేకుండా..** ముఖ్యమంత్రి పర్యటనలో చిన్నపాటి లోటుపాట్లు కూడా లేకుండా విధులు నిర్వహించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి పలు శాఖల అధికారులకు సూచించారు. ముందస్తు భద్రత లైజన్ (ఎఎస్ఎల్)లో భాగంగా ఆదివారం ఆయన పలు శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డితో సమీక్ష జరిపారు. ఈ నెల 21న ఉదయం 9.45 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని అక్కడి నుంచి 10.20 గంటలకు తడ మండలం మాంబట్టు సెజ్‌లోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారని జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి 10.45 గంటలకు బహిరంగ సభా ప్రాంగణానికి చేరుకొని ఫొటో ఎగ్జిబిషన్ సందర్శన, మత్స్యశాఖ, ఆర్అండ్‌బి, ఇరిగేషన్ శాఖల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు. 12.40 గంటలకు హెలిప్యాడ్ వద్ద ప్రజాప్రతినిధులతో స్థానికులతో మాట్లాడి మధ్యాహ్నం 1.45 గంటలకు హెలిప్యాడ్ నుంచి రేణిగుంట విమానాశ్రయం చేరుకొని, 2.15 గంటలకు గన్నవరం తిరుగు ప్రయాణం కానున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్, బహిరంగసభ ప్రాంగణాన్ని ముఖ్యమంత్రి కార్యక్రమ ఏర్పాట్లను సూళ్లూరుపేట, గూడూరు ఎమ్మెల్యేలు కిలివేటి సంజీవయ్య, వరప్రసాద్‌ల తో కలిసి పరిశీలించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ, ఎస్పీ పరమేశ్వరరెడ్డి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, గూడూరు ఆర్డీఓలు రవిశంకరరెడ్డి, చంద్రముని, కిరణ్‌కుమార్, ఎఎస్పీలు కులశేఖర్, విమలకుమారి, వెంకటరావు, డిఎం అండ్‌హెచ్ఓ శ్రీహరి, జిల్లా ఆర్అండ్‌బి అధికారి సుధాకర్‌రెడ్డి, నెల్లూరు ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ విజయన్, ఫైర్ అధికారి రమణయ్య, ఇతర అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష జరిపారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు నైనారు కుటుంబం విరాళం

**తిరుమల,నవంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అటవీశాఖ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ నైనారు శ్రీనివాసులు కుటుంబం టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు విరాళాలిచ్చారు. ఆదివారం ఉదయం తిరుమలలో నైనారుశ్రీనివాసులు, తండ్రి నైనారు గురువు కలసి 11,11,111రూపాయలు చెక్కు రూపంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. టిటిడి ఎంతో రుచిగా, శుచిగా అక్షయపాత్రలా నిత్యం లక్షలాదిమంది భక్తులకు ఆకలి అని తెలియకుండా అన్నప్రసాదాలు తయారుచేసి అందిస్తోంది. ఈ పథకం నిరంతరాయంగా కొనసాగించేందుకు దాతలు తమవంతుగా విరాళాలందిస్తున్నారు. ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు విరాళాలిచ్చిన దాత నైనారు శ్రీనివాసులు కుటుంబాన్ని ఇఒ ధర్మారెడ్డి అభినందించారు.




**KAKINADA MUNICIPAL CORPORATION**

**'e' PROCUREMENT NOTIFICATION**

**Roc No. 31030/2023/E2,** **Dated:-18.11.2023**

Tenders invited through ap e procurement platform for 58 works with an estimated contrat value of **Rs.6,60,53,077/-** from the eligible contractors in the following manner.

**Fifty Five Works for an amount of Rs.4,57,52,844/-**

Last date and time for downloading bid documents:
**01.12.2023 upto 02-00 PM**
Last date and time for submission of bids:
**01.12.2023 upto 02-30 PM**

**Three Works for an amount of Rs.2,03,00,233/-**

Last date and time for downloading bid documents:
**05.12.2023 upto 02-00 PM**
Last date and time for submission of bids:
**05.12.2023 upto 02-30 PM**

Tender inviting Authority: **Commissioner, Municipal Corporation, Kakinada,** Mail: Call Centre Phone:0884-2357722

Further details can be seen at 'e' procurement market place @ www.apeprocurement.gov.in

Sd/- **Ch.Naga Narasimha Rao (FAC), Commissioner Municipal Corporation Kakindad**

వార్త

మనల్ని అభినందించే అబద్ధాన్ని ఆశతో అమాంతంగా స్వీకరిస్తాం కానీ, మనకు చేదు కలిగించే నిజాన్ని మాత్రం నెమ్మదిగా తీసుకుంటాం.

-డెనిస్‌డై డెరాట్

# బోగస్ ఓటర్ల బెడద

పేదరికం, వ్యాధులు, ధనం వస్తుంటాయి, పోతుంటాయి. కానీ కీర్తి,జ్ఞానం, విద్య వస్తేపోవు. కాలం, యవ్వనం, పరువు పోతే రావు. ఇక పాపం,పుణ్యం నీడలా వెంట వస్తాయని పెద్దలు అంటారు.అందుకే ప్రజాసేవ చేయాలనుకునేవారు గతంలో ఎంతో నీతి నియమబద్ధంగా తమ ప్రవర్తనను, వ్యవహారశైలి, నడవడిక, క్రమశిక్షణే కాదు వేషభాషల్లో కూడా ఎంతో జాగ్రత్త తీసుకునేవారు. తమ నడవడిక, వ్యవహారశైలిని ప్రతినిత్యం వెయ్యికళ్లు గమనిస్తుంటాయని జంకు,భయం వారిలో ఉండేది. అందుకే రాజకీయాల్లో ప్రవేశించి మరింత ఎత్తుకు ఎదగాలనుకునేవారు ప్రతిఅడుగు ఆచితూచి వేసేవారు.ఆశ్రితపక్షపాతం, వీటన్నింటిని మించిన ప్రవర్తన పట్ల ఎన్నో జాగ్రత్తలు తీసుకునేవారు. గ్రామసర్పంచులుగా రాజకీయ ప్రవేశం చేసినవారు అంచలంచెలుగా ఎదిగి శాసనసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా, రాష్ట్రమంత్రులుగా, ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా ఎదిగినవారెందరో ఉన్నారు. కానీ ఇప్పుడు మారిన పరిస్థితుల్లో అన్నిరంగాలతోపాటు రాజకీయరంగం కూడా కలుషితమైపోయింది. ఎన్నికైన మరుసటిరోజు నుంచే మళ్లీ రాబోయే ఎన్నికల కోసం ప్రణాళికలు వేసుకొనే దురదృష్టపు పరిస్థితులు నెలకొన్నాయి. అందుకోసం చేయరాని, చేయకూడని పనులు కూడా చేయడానికి ఏమాత్రం వెనుకడుగు వేయడం లేదు. మద్యాన్ని ఏరులాపారిస్తూ డబ్బును నీళ్లలా వెదజల్లుతున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ముందు పెట్టుబడి, తిరిగి రాబడి, తర్వాత పెట్టుబడి మళ్లీ రాబడి ఇలా రాజకీయం ఒక విషవలయంగా మారిపోయింది. పార్టీలు కూడా ప్రజాసేవ, వ్యక్తిగత ప్రవర్తన, గత చరిత్ర లాంటివి పక్కన పెట్టి ఎంత ఖర్చుపెట్టుకుంటారు?పార్టీకి ఎంత ఇస్తారు? కులబలం ఏమిటి? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని టిక్కెట్లు కేటాయిస్తున్నారు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు దాదాపు అన్ని పార్టీలు అదే బాటలో నడుస్తున్నాయి. తమ పార్టీ అభ్యర్థులను ఏమి చేసిఅయినా గెలిపించుకోవాలనే ఆరాటంలో నైతిక విలువలకు తిలోదకాలు ఇస్తున్నారు. ఈ ఆరాటపోరాటంలో ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. ఎన్ని చట్టాలు చేసినా, మరెంత పకడ్బందీగా ఏర్పాట్లు చేసినా అవకతవకలను నిలువరించలేకపోతున్నారు. ఇప్పుడు కొత్తగా ఎన్నికలు ఎంతో దూరంలో ఉండగానే తమ అనుకూల ఓట్లను పెద్ద ఎత్తున చేర్పించడం, వ్యతిరేకుల ఓట్లను తొలగించే కార్యక్రమం ముమ్మరమైంది. ఒకపక్క బోగస్ ఓటర్లను తొలగిస్తున్నా మరొకపక్క ఏదోఒక రూపంలో జాబితాల్లోకి చొప్పించగలుగుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మరో ఐదు నెలల తర్వాత జరగబోయే ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలో లక్షలాది బోగస్ ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు అందాయి. విచిత్రమేమిటంటే అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండూ ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాయి. ఆ ఫిర్యాదు మేరకు కొన్ని నియోజకవర్గాల్లో బోగస్ ఓటర్లను తొలగించారు. ఇంకా ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. తెలంగాణలో పరిస్థితి ఇందుకు భిన్నంగాలేదు. ఓటర్ల జాబితా సవరణ సందర్భంగా,రాష్ట్రవ్యాప్తంగా గత రెండేళ్ల వ్యవధిలో దాదాపు ఇరవైరెండు లక్షలపైగా ఓట్లు తొలగించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పన్నెండు లక్షలకుపైగా బోగస్ ఓట్లు ఉన్నట్లు సమాచారం. ఇటీవల చేపట్టిన ప్రత్యేక సవరణ సమయంలో దాదాపు మూడు లక్షలకుపైగా ఓట్లను తీసివేశారు. అయితే ఈ ఓట్ల తొలగింపు కార్యక్రమంలో ఎందరో నిజమైన ఓటర్ల పేర్లు కూడా గల్లంతవుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 2014,2018 ఎన్నికల్లో పెద్దసంఖ్యలో ఓటర్లను తొలగించడంతో దుమారం చెలరేగింది. కొందరు అధికారులపై కూడా చర్యలు తీసుకున్నారు. అయితే క్షేత్రస్థాయిలో ఉన్నసిబ్బంది తమకు అందిన దరఖాస్తునుపరిశీలించడం మినహా ఇంటింటికి వెళ్లి ఆ ఇంట్లో గతంలో ఉన్న ఓటర్లువాస్తవంగా ఉన్నారా లేదా ప్రత్యక్షంగా తనిఖీ చేసే కార్యక్రమం చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. రాబోయే ఎన్నికలకు సంబంధించి గతనెల నాలుగోతేదీన తుదిఓటర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో కూడా తప్పులు పునరావృతం అయినట్లు వివిధ రాజకీయ పార్టీల నాయకులు గుర్తించారు. మృతిచెందినవారి ఓట్లను కూడా సైతం తొలగించకపోవడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తంచేస్తూ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. తుది ఓటర్ల జాబితాను ప్రకటించే ముందు అన్ని నియోజకవర్గాల్లోని అధికారులు ముసాయిదానుపరిశీలించి ఎలాంటి తప్పులులేవని నిర్ధారించుకున్న తర్వాతనే ఎన్నికల సంఘానికి పంపుతారు.కానీ ఈసారి అలాంటి కసరత్తు ఎంతమేరకు జరిగిందనేది అనుమానంగా మారింది. రెండు చోట్ల ఉన్నవారు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఇలా తప్పుల తడకలతో ఓటర్ల జాబితా విడుదల అయిందనే విమర్శలతోపాటు ఇందులో కొందరిరాజకీయ నాయకుల లోపాయికారీ ఉందని ఆరోపణలున్నాయి. బోగస్ ఓటర్ల బెడద రానురాను పెరిగిపోతుండడం ఆందోళనకలిగించే అంశం. ప్రజాస్వామ్యమనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి అనేదికాదనలేని వాస్తవం. ఆఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి.అందుకే భవిష్యత్తును దృష్టిలోఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్రఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు.ఈ బోగస్ ఓటర్లకు ఏమాత్రం అవకాశం లేకుండా స్పష్టమైన నిబంధనలతో ఎన్నికల నియమావళిని రూపొందించారు.ఆ నియమావళిని కూడా అతిక్రమించేందుకు కొందరు నేతలు వెనుకాడడంలేదు. ఎందుకో ఏమో కానీ ఎన్నికల కమిషన్ ప్రాముఖ్యత, ప్రాధాన్యత రానురాను తగ్గిపోతున్నది. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్య ఉనికే ప్రశ్నార్థకంగా మారకతప్పదు.

యుద్ధకాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి.



విలియం హెన్రీ హ్యారిసన్

కోపావేశంలో ఉన్న శక్తిమంతుని కన్నా, మౌనంగా ఉన్న చిన్నారి హృదయం ఇచ్చే శాపం తీవ్రమైనది.



ఎలిజబెత్ బారెట్ బ్రౌనింగ్

## ప్రజావాక్కు



### అభ్యర్థుల చిట్టా ఓటర్ల ముందుంచాలి?

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాల్లో కాంగ్రెస్, బిజెపి, బిఎస్పీ, బిఆర్ఎస్, డిఎస్పీ, జనసేన, ఇతర పార్టీల, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అందులో వారి ఆదాయ, ఆస్తుల,ఆర్థిక,సామాజిక, నేర చరిత్రను పేర్కొన్నారు. ఈనెల 13న నామినేషన్ల పరిశీలన, 15న ఉపసంహరణ ఇక తరువాయి. అనంతరం అభ్యర్థుల తుది జాబితా విడుదల కానుంది. ఇప్పటి నుంచి పోలింగ్‌కు దాదాపు పక్షం రోజుల వ్యవధి ఉంది. పోటీలో నిలబడే అభ్యర్థుల చిట్టా గురించి ప్రజలు, ఓటర్లు విద్యార్థులు, యువతకు తెలుసుకునే హక్కు బాధ్యత ఉంది. అందులో భాగంగా అభ్యర్థుల పూర్తి సమాచారాన్ని తెలియచేయాలి. అందుకు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో వాళ్ల పూర్తి వివరాలు, సమాచారం పొందుపరచి అందుబాటులో ఉంచాలి. తద్వారా ఆయా అభ్యర్థుల గురించి వెబ్‌సైట్‌లో చూసుకునే అవకాశం ఉంటుంది.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### సమర్థులని నియమించాలి

ప్రభుత్వం జులై నెలలో ముగ్గురు సమాచార హక్కు చట్ట కమిషనర్ల నియామకం కోసం అర్హుల నుంచి దరఖాస్తులు కోరింది. ఇప్పటికే వేలాదిగా అప్పీలు, ఫిర్యాదులు రాష్ట్ర సమాచారకమిషన్‌లో అపరిష్కృతంగా ఉన్నందునఎంపిక, సిఫార్సు కమిటీ ఛైర్మన్ అయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, సభ్యులైన మంత్రివర్యులు, ప్రతిపక్ష నాయకులు సమర్థులను ఎంపిక చేసి సమాచార కమిషనర్‌గా నియమించి సమాచార హక్కు చట్టలక్ష్యాలను పరిరక్షించి యువతకుఅవకాశం ఇవ్వాలి.

-టేకి సురేష్ కుమార్, విజయనగరం జిల్లా

### పెరుగుతున్న సైబర్ నేరాలు

సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారిని మోసం చేస్తున్నారు. వారి అకౌంట్‌లోఉన్న డబ్బులను కాజేస్తున్నారు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ సైబర్ నేరగాళ్లు ఆ సాంకేతికతను సైబర్ మోసాలకు వాడటం చాలా బాధాకరం. ఇలాంటి మోసాలు జరగకుండా ప్రభుత్వ అధికారులు సాంకేతికాభివృద్ధిపై అందరికి అవగాహన కల్పించాలి. ప్రతి ఒక్కరు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి. పోలీసు శాఖ వారు ఇచ్చే సలహాలు, సూచనలు తప్పకుండా పాటించాలి. అప్రమత్తంగా ఉండాలి. అప్రమత్తతే శ్రీరామ రక్ష.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### మంచి-చెడు

కొందరి మొహాల్లో అసలు నవ్వే ఉండదు. నవ్వటం అంటే ఏంటో తెలియని వీరిలో ఎప్పుడూమోహం మార్చుకుని ఉంటారు. ఇంకొందరు తమ మొహంలో కోపాన్ని కనబరుస్తున్న దగ్గరకి వెళితే కొడతారేమోనన్నట్టుగా ఉంటారు. మరికొందరు భారీ శరీరం గడ్డం మీసాలతో కఠినమైన చూపులతో రౌడీలు, గూండాల్లా కనిపిస్తూ ఒక చేత్తో పది మందిని వేసేసే వారిలా ఉంటారు. ఇలాంటి వారే కాక చూడ్డానికి అందంగా, మంచి వారిలాగా మొహంపైచక్కని చిరునవ్వుతో సంస్కారవంతులుగా కనిపించేవారూ ఉంటారు. వివిధ రాజకీయ పార్టీలకి చెందిన నాయకుల మొహాలను ప్రతిరోజూ దినపత్రికల్లో కనబడుతుంటాయి. అయితే వీరి మొహాలను ఆ మొహాలలోని భావాలను, ఆకారాలను చూసివారు మంచివారో చెడ్డవారో అనుకోకూడదు. ప్రజానాయకులని అపార్థం చేసుకోకూడదు. ఓటు వేయడానికి ఇవేవీకాదు అనర్హం.సమర్థవంతమైన నాయకున్నే ఎన్నుకోవాలి.

-మిథునం, హైదరాబాద్

### వృద్ధాశ్రమాలు నెలకొల్పాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వృద్ధాశ్రమాలు నెలకొల్పాలి. చాలా మంది పిల్లలు వారి తల్లిదండ్రులు భారమనిపించి రోడ్లపై వదిలేస్తున్నారు. మరి కొందరు ఆస్తులు రాయించుకుని వీధుల్లో వదిలేస్తున్నారు. పింఛను లేని వృద్ధుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది.అయిన వారికి దూరమై బతుకు భారమై ఆకలితోనూ, వ్యాధులతోనూ వృద్ధులు దిక్కుమాలిన మరణాన్ని పొందితే వారి కళేబరాన్ని ఏ మున్సిపాలిటీ వాళ్లో లేక స్వచ్ఛంద సంస్థ వాళ్లో ఖననం చేస్తున్నారు. ఒకప్పుడు వాళ్లు ఓటర్లు కారా? దేశానికి తమవంతు సేవ చేసిన వాళ్లే. ప్రభుత్వాలు తక్షణం వృద్ధాశ్రమాలు నెలకొల్పాలి.

-విమలకుమారి, విశాఖజిల్లా

### సీరియళ్లను నిషేధించాలి

ఇటీవల కాలంలో మనదేశంలో హింసావాదం పెరుగుతుంది. దీనికి కారణం సినిమాలు,టి.వీసీరియళ్లు యూట్యూబ్‌లు. మనిషిని చంపడం మహాపాపం.సినిమాలు, టి.వీసీరియళ్లు కాలక్షేపం కొరకే.వాటిలో చూసేవి నిజజీవితంలో పనికిరావు. టీవీ సీరియళ్లలోచూసి ఒకరినొకరుచంపుకుంటున్నారు.ఎక్కడి నుంచి అయిన మంచిని నేర్చుకోవాలనే గానీ చెడును కాదు. మనిషిలో పాపభీతి,దైవభక్తి కరవైపోతుంది. ఇందువలన సమాజం ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదు. ప్రభుత్వాలు హింసలను ప్రోత్సహించే సినిమాలు, టి.వీసీరియళ్లు నిషేధించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రశ్నార్థకమవుతున్న బాలల భద్రత!

*భావిపౌరులు మానసిక వికాసంతో స్వేచ్ఛగా, ఆరోగ్యవంతమైన వాతావరణంలో జీవించే పరిస్థితులను కల్పించాలి. ప్రపంచ దేశాల దృక్పథంలో మార్పురావాలి. ప్రపంచదేశాల ఆదాయంలో అధిక మొత్తం బాలల సంక్షేమం కోసం వినియోగించాలి. బాలలపై కొనసా గుతున్న అరాచకాలను అరికట్టాలి. బాధిత బాలప్రపంచాన్ని ఆదుకోవడానికి యునిసెఫ్ మరింత చొరవ తీసుకుని వినూత్న కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ప్రపంచ భవిష్యత్తు నేటి బాలల చేతుల్లోఉంది. బాలల భద్రత పట్ల, భవిష్యత్తు పట్ల ప్రపంచ దేశాలు పటిష్టమైన యంత్రాంగాన్ని నెలకొల్పాలి.*



సుంకవల్లి సత్తిరాజు

బాలల గురించి, బాలల భవితవ్యం గురించి ఎంతో మంది ప్రముఖులు, విద్యావేత్తలు రచయితలు, మేధావులు ఎంతో గొప్పగా తమ ఆలోచనా విధానాన్ని విశదీకరిస్తున్నారు. మేధోమథనం జరిపి పలు సూచనలు, సలహాలు అందిస్తున్నారు. అయినప్పటికీ బాలల భవితపై ముసురుకున్న కారుమేఘాలు పూర్తిగా తొలగిపోలేదు. బాలల సమస్యలు ప్రపంచ వ్యాప్తంగా ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అనుకున్న లక్ష్యాల సాధన సాధ్యంకాక చతికిలపడడం, ఆలోచనలు, ప్రణాళికలు క్రియారూపం దాల్చకుండా కేవలం కాగితాలకే పరిమితం కావడం, ఆచరణలో అడ్డంకులు ఎదురుకావడం, నిధుల కొరత వంటి సమస్యలు ఇందుకు కొన్ని కారణాలైతే, చిత్తశుద్ధి లేకపోవడం, కేవలం ప్రచారం కోసం ప్రాకులాడడం, బాలల సమస్యల పట్ల ఉదాసీన వైఖరి అవలంబించడం, నిర్లిప్తత, నిర్లక్ష్యం, బాధ్యతాయుతమైన భావన లేకపోవడం బాలల ప్రపంచంలో నేటికీ కొనసాగుతున్న సమస్యలకు మరికొన్ని కారణాలుగా భావించవచ్చు. బాలలందరికీ విద్య ఈనాటికీ నెరవేరని కలగానే మిగిలిపోయింది. బాలకార్మిక వ్యవస్థ ఇంకా కొనసాగుతూనే ఉంది. బాలల ఆరోగ్య, సంరక్షణ, పోషకాహారం విషయంలో ప్రపంచ సమాజం పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించాలి. ప్రపంచంలో 14 సంవత్సరాలలోపు బాలలసంఖ్య రెండు బిలియన్లు. వివిధ సామాజిక, ఆర్థిక కారణాల వలన పాఠశాలలకు దూరంగా ఉన్న బాలల సంఖ్య ప్రపంచవ్యాప్తంగా 250 మిలియన్లు. సబ్‌సహారన్ ఆఫ్రికాలో 98 మిలియన్లకుపైగా బాలలు చదువుకు దూరంగా ఉన్నారని యునెస్కో అంచనా. నైజీరియాలో 20 మిలియన్లు, ఇథియోపియాలో 10 మిలియన్ల మందికిపైగా, కాంగోలో ఆరు మిలియన్లు, కెన్యాలో సుమారు రెండు మిలియన్ల మంది బాలలు, యువకులు విద్యకునోచుకోక వెనుకబడి ఉన్నారు. అఫ్ఘానిస్థాన్‌లో 8 మిలియన్ల మంది విద్యకు దూరంగా ఉన్నారు. ప్రపంచంలో 16శాతం మంది బాలలు పాఠశాలలకు దూరంగా ఉన్నారు. ఇదిలా ఉండగా బాలల ఆరోగ్యం విషయంలో శ్రద్ధ చూపకపోవడం వలన అనారోగ్య కారణాలతో చాలామంది బాలలు చదువును కొనసాగించలేకపోతున్నారు. కొంతమంది ఆర్థిక ఒడిదుడుకుల వలన చదువుకు స్వస్తి వాక్యం చెబుతున్నారు. కొన్ని దేశాల్లో పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం వలన బాలలతల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపించడం లేదు.పలు కారణాల వలన బాల్యం విద్యావికాసం లేక వెలవెలబోతున్నది. బాల్యం అనారోగ్యభరితమై, అర్థాంతరంగా ముగియడం ఒకశాపంగా భావించకతప్పదు. బాలలు ఎదుర్కొంటున్న ప్రమాదకరమైన వ్యాధులకు తగిన చికిత సత్వరమే అందించగలగాలి. బాలల్లో రోగ నిరోధక శక్తిపెంపుదల కోసం పౌష్టికాహార లోపం, నిరోధించ దానికి అంతర్జాతీయ బాలలవేదికలు తగిన కృషిచేయాలి.బాలలకు వైద్యం ముఖ్యంగా టీకాల విషయంలో తల్లిదండ్రులు, ప్రభుత్వాలు తగిన జాగరూకత వహించాలి. అనారోగ్యం, ఆకలి కేకలు, ఆర్థిక అంతరాలు బాలల జీవితాలను శాసిస్తుంటే, బాలల ప్రగతి ఎలా సాధ్యం? బాలలకు కనీసం పాఠశాల విద్య అందించడంలో కూడా కొన్ని దేశాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో 2030నాటికి అందరికీ నాణ్యమైన విద్య అనే యునెస్కో లక్ష్యసాధన సాధ్యమేనా? 15 సంవత్సరాలలోపు వయసు గల బాలల్లో ప్రతియేటా సుమారు ఆరుమిలియన్ల మంది వివిధ కారణాలతో అర్థాంతరంగా మరణిస్తున్నారు.బాలల్లో ప్రతి పదిసెకన్లకు ఒకరు ఆకలి చావుకు గురవుతున్నారు. పౌష్టికాహార లోపం వలన ఆహార లేమి వలన ప్రతి సంవత్సరం ప్రపంచంలో3.1 మిలియన్ల మంది బాలలు మృత్యువాత పడుతున్నారు. ప్రపంచంలో నేటికీ 160 మిలియన్ల బాలలు బాలకార్మిక వ్యవస్థలో మగ్గిపోతున్నారు. ఏడు దక్షిణాసియా దేశాల్లో 17మిలియన్ల బాలలు బాలకార్మికులుగా బతుకీడ్చుతున్నారు. 50 మిలియన్ల మంది బాలలు విద్యకు దూరంగా ఉన్నారు. బాల ప్రపంచం ఇంతటి క్లిష్టమైన పరిస్థితుల



మధ్య దిక్కుతోచక దయనీయంగా రోదిస్తున్నది. బాల్యం ఈసురోమని విలపిస్తుంటే ప్రపంచం అపసవ్యదిశలో పయనించకతప్పదు. ఇందుకు తగిన పరిష్కార మార్గాలు అన్వేషించాలి. బాల్యం సక్రమంగా సాగితేనే యవ్వన దశ కూడా సజావుగా సాగుతుంది. ఎక్కడ పోగొట్టుకుంటే అక్కడే వెదకాలి. యవ్వనదశలో తీసుకునే తప్పుడు నిర్ణయాలకు, తప్పటడుగులకు మానసిక పరిపక్వత లోపించడమే కారణం. ఒకసారి చెడిపోయి తిరిగి బాగుపడాలంటే కష్టసాధ్యం. అలాంటి సందర్భాలు కూడా బహుస్వల్పం. బాల్యం తప్పుదారిపడితే యవ్వన దశ సవాలక్ష అవలక్షణాలతో అస్తవ్యస్తం కాకతప్పదు. చిరుప్రాయంలో అలవడే సద్గుణాలే యుక్త వయస్సు సజావుగా సాగడానికి ఆలంబనగా నిలుస్తాయి.కాబట్టి బాల్యంవాడిపోకూడదు. బాల్యాన్ని వికసింపనీయాలి.బాల్య దశలో మానసిక ఎదుగుదలకు, వికాసానికి ఎదురయ్యే అడ్డంకులను అధిగమించడానికి సమాజంలోని పెద్దలు, మేధావులు తగిన బాధ్యత స్వీకరించి. మార్గనిర్దేశకులుగా వ్యవహరించాలి. ఆర్థిక, సామాజిక పరిస్థితుల వలన బాలికలు పలు విషయాల్లో వెనుకంజ వేస్తున్నారు. 5-14 సంవత్సరాల మధ్యగల బాలికల్లో అధికశాతంమంది ఇంటి పనులకే పరిమితమైపోతున్నారు. చిన్న వయసులోనే లైంగిక హింసకు, వేధింపులకు బలైపోతున్నారు. తినడానికి సరైన తిండి లేక, ఆర్థిక స్థితిగతులు సరిగా లేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. బాలల విద్య కోసం ఎంతోమంది కృషి చేస్తున్నారు. యునెస్కో, ఇతర అంతర్జాతీయ సంస్థలు బాలల విద్యకోసం తీవ్రమైన కృషి చేస్తున్నాయి. పాకిస్థాన్‌కు చెందిన మలాలా యూసఫ్ జాయ్ ఉగ్రవాదుల బెదిరింపులకు సైతం లొంగక పాక్‌లో బాలికల విద్యకోసం విశేషంగా కృషి చేసి బాల్య దశలోనే నోబెల్ బహుమతి పొంది, చరిత్రకెక్కిన విషయం గమనార్హం.విద్య, వైద్య ఆరోగ్య సంబంధిత విషయాల్లో అడుగడుగునా బాలికల పట్లచూపుతున్న నిర్లక్ష్యాన్ని ఎండగట్టి,బాలికల విద్యపట్ల సానుకూల దృక్పథం ప్రదర్శించగలగాలి. పాఠశాలల్లో బాలికలు చదవడానికి అనుకూలమైన పరిస్థితులు లేకపోవడం వలనబాలికల విద్య అడుగంటుతున్నది. బాలల హక్కులను కాలరాసే చీకటివ్యవస్థలు ప్రపంచమంతా తిష్టవేశాయి. కుటుంబ ఆర్థికపరిస్థితుల నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపించకుండా పనులకు పంపించడం వలన బాలలు తమ బంగారు భవితవ్యాన్ని కోల్పోతున్నారు. విద్యాబుద్ధులు లేకపోవడంతో ఇతరుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారి అసాంఘిక శక్తులుగా మారుతున్నారు. ప్రపంచమంతా ఆధునికత్వం సంతరించుకుంది. ఈ ఆధునిక యుగంలో కూడా బాలలు నిర్లక్ష్యానికి, అణచివేతకు గురై, మానసిక వికాసానికి దూరమై అత్యంత దారుణమైన పరిస్థితుల్లోకి నెట్టబడుతున్నారు. అనేక మంది బాలికలు అత్యాచార బాధితులుగా మిగిలిపోతున్నారు. చట్టాలెన్ని చేసినా, యునెస్కో, ప్రపంచ కార్మికసంస్థ ఎన్నికల నియమాలు రూపొందించినా అవి పూర్తిస్థాయిలో ఆచరణ రూపం ధరించడం లేదు. సుస్థిరమైన అభివృద్ధిని సాధించి 2025 నాటికి బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచంలోని పలు దేశాలకు చెందిన ప్రభుత్వాలు చట్టాలను రూపొందించాయి. బాలల హక్కుల గురించి ప్రజల్లో అవగాహన, చైతన్యం కలిగించే ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రతి సంవత్సరం నవంబర్ 20వ తేదీని విశ్వబాలల దినోత్సవంగా జరపాలని తీర్మానించింది. ప్రపంచంలో చాలా దేశాల్లో బాలల చదువుకు అనేక ప్రతిబంధకాలు ఎదురవుతున్నాయి.ఆకలి,దరిద్రం, అజ్ఞానం, నిరక్షరాస్యత వంటి అనేకకారణాల వలన బాలప్రపంచం ఇంకా విలపిస్తూనే ఉంది.బాలల విద్యకు సరైన పరిస్థితులు ప్రపంచంలో ఈనాటికీ లేవు. రెండవ ప్రపంచ యుద్ధం వలన ఏర్పడిన పరిస్థితుల నుండి బాలల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని, వర్ధమాన దేశాల్లో బాలల స్థితిగతులను మెరుగుపరచడానికి యునిసెఫ్ ప్రయత్నిస్తున్నది. 150 దేశాల్లో విస్తృతమైన నెట్‌వర్క్ యునిసెఫ్ బాలలసమస్యల పరిష్కారంకోసం,వారిభద్రత,ఆరోగ్యం కోసం, విద్యాసౌకర్యాల మెరుగుదల కోసం, బాలల హక్కుల పరిరక్షణ కోసం మరింత పటిష్టవంతమైన ప్రణాళికతో ముందుకు సాగాలి. ప్రపంచం అనేకరంగాల్లో ముందుకు దూసుకుపోతున్నది. సాంకేతిక పరిజ్ఞానం సకల రంగాలను శాసిస్తున్నది. విజ్ఞానం ఎంతగా పెరిగినా ప్రపంచంలో ఈనాటికీ పలువురు బాలలకు తినడానికి తిండి లేదు. తాగడానికి సరైన నీరు లేదు. విద్యావకాశాలులేవు. పారిశుధ్య సౌకర్యాలు లేవు. ఇలాంటి అస్తవ్యస్త పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచం ఎలా పురోభివృద్ధి చెందుతుంది? భావిపౌరులు మానసిక వికాసంతో స్వేచ్ఛగా, ఆరోగ్యవంతమైన వాతావరణంలో జీవించే పరిస్థితులను కల్పించాలి. ప్రపంచ దేశాల దృక్పథంలో మార్పురావాలి. ప్రపంచదేశాల ఆదాయంలో అధిక మొత్తం బాలలసంక్షేమం కోసం వినియోగించాలి. బాలలపై కొనసాగుతున్న అరాచకాలను అరికట్టాలి. బాధిత బాల ప్రపంచాన్ని ఆదుకోవడానికి యునిసెఫ్ మరింత చొరవ తీసుకుని వినూత్న కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ప్రపంచ భవిష్యత్తు నేటి బాలల చేతుల్లోఉంది. బాలల భద్రత పట్ల, భవిష్యత్తు పట్ల ప్రపంచ దేశాలు పటిష్టమైన యంత్రాంగాన్ని నెలకొల్పాలి. అప్పుడే విశ్వబాలల దినోత్సవానికి విలువ చేకూరుతుంది. ●

# తక్షణ న్యాయానికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులే శరణ్యం!

బి.మధుసూదనరెడ్డి

ఏ విషయంలోనైనా ప్రజలకు ఇతరుల నుంచి అన్యాయం జరిగినప్పుడు, పరిష్కారం కాలేని సమస్య ఎదురైనప్పుడు సాధారణంగా మన పెద్దల దగ్గర పంచాయతీ ద్వారానో, లేక పోలీసు స్టేషన్‌లోనో బాధితులు తమకు న్యాయం జరిగేందుకు వెళుతూ ఉంటారు. అయితే ఆ రెండుదారులలో బాధితులకు న్యాయం జరగకపోతే చేసేదేమీలేక అనివార్యంగా కోర్టులను ఆశ్రయిస్తూ ఉంటారు. అయితే ఎందుకనో కొన్ని కేసుల విషయంలో బాధితుల పక్షాన న్యాయం ఉన్నప్పటికీ కోర్టు తీర్పులు సంవత్సరాల తరబడి వాయిదాలు పడటం మూలాన అంతవరకు విచారణ రూపంలో కోర్టు ఖర్చులు తడిసి మోపెడు అవుతుండటం, న్యాయం జరగడంలో భరించలేని, ఎనలేని జాప్యం జరుగుతుండడం అనేది పరిణామం. నిజంగా వారికి అత్యంత బాధాకరమైన విషయం. ఇది ఎలాంటే కోర్టుకు వెళ్లిన ఒకటే, కాశీకి వెళ్లినా ఒకటే అనే సామెత ఇప్పటికీ దాదాపు అందరి మెదళ్లలో నానుతూనే ఉన్న పచ్చినిజం కూడా. అయితే బాధితులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా వారికి త్వరగా తీర్పులు వెలువడాలంటే మాత్రం ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల అవసరత ఎంతైనా ఉంది. ఎందుకంటే బాధితులకు న్యాయస్థానంలో తీర్పు వెలువడేందుకు ఏళ్లతరబడి కాలం హరించుకుపోతే, అంతలో బాధితుడు కాలం అయిపోతే పరిస్థితి ఏమిటి అనేది ఒక అగమ్యగోచరమైన విషయం. కాబట్టి ఈ ప్రశ్నలన్నింటికి సమాధానం ఒక్క ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల వల్లే సాధ్యం. ఎందుకంటే బాధితులు తమకు త్వరగా న్యాయం జరుగుతుందని గంపెడు ఆశతో ఖర్చులకు వెనుకంజ వేయకుండా కోర్టుల తలుపులు తడుతూ ఉంటారు. అయితే తీర్పులు వెలువడటంలో అత్యంత జాప్యం జరిగితే మాత్రం వారి ఆశలు అడియాశలు అవుతాయి. తీర్పు కోసం వారి ఎదురు చూపులు ఒక ఎండమావిలా సైతం మారే అవకాశం ఉంది. ఏదిఏమైనా ఈ విషయంలో న్యాయస్థానం వారు, కేంద్ర ప్రభుత్వం ఒక్కసారి మానవతా దృక్పథంతో, మానవీయ కోణంలో ఆలోచించి బాధితుల సౌకర్యార్థం వారికి సత్వరమే న్యాయం జరి గేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు మరిన్ని యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసేలా గట్టి చర్యలు తీసుకుంటే అలాంటి నిర్ణయం బాధితులకు ఒక వరంలా మారడం తథ్యం. ఏమైనా బాధితులకు న్యాయం అనేది అందని ద్రాక్షలా కాకుండా అందేద్రాక్షలా న్యాయస్థానం తీర్పులకు పూర్తిగా,సంపూర్ణంగా వారు సంతృప్తిపడేలా, తీర్పులు అనేవి ఎలాంటి కాలయాపనకు తావులేకుండా వీలైనంత త్వరగా ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల రూపంలో న్యాయం అనేది త్వరితగతిన వారి దరిచేరేలా, న్యాయస్థానాలపట్ల వారి గౌరవ మర్యాదలు మరింత ఇనుమడించేలా, న్యాయస్థానాలు అంటేనే నీతి,న్యాయానికి, ధర్మానికి పట్టం కట్టేలా వారి మనస్సుల్లో, హృదయాల్లో శాశ్వతంగా నాటుకుపోయేలా నిలిచిపోయేలా న్యాయస్థానం వారు తమ తీర్పులను నా భూతో న భవిష్యత్ అన్న విధంగా ఇవ్వగలిగితే నిరాశ, నిస్పృహలతో కొట్టుకు పోతున్న బాధితుల జీవితాలు సుఖసంతోషాలకు నిలయంగా నిలువడం తథ్యం. ●

# సవాల్‌గా మారుతున్న ఎన్నికల హింస!



డాక్టర్ నీలం సంపత్

ప్రజాస్వామ్య వ్యవస్థకు తొలి మెట్టయిన చట్టసభలనునిర్మించడానికి భారత రాజ్యాంగం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓ స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన రాజ్యాంగ సంస్థ భారత ఎన్నికల కమిషన్. ఐదేళ్లకోసారి అనివార్యంగా జరిగే ఆయా రాష్ట్రాల శాసనసభ ఎన్నికలతోపాటు దేశపార్లమెంట్ ఎన్నికల్లో ఆ సమయంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని నడిపిస్తున్న పార్టీతోపాటు మిగతా అన్ని ప్రతిపక్ష పార్టీలలో ఏ రాజకీయ పార్టీ పట్లఎలాంటి పక్షపాతాన్ని ప్రదర్శించకుండా నిక్కచ్చిగా నిష్పక్షపాతంగా ఎన్నికల నియమావళిని త్రికరణశుద్ధిగా ఆచరణలో పెడుతూ క్రీడా పోటీల్లో రిఫరీలాగా న్యాయవ్యవస్థలో న్యాయమూర్తిలాగా తన గురుతర బాధ్యతను నిర్వహించాల్సి ఉంది.ఎన్నికల కమిషన్ నియమాల ప్రకారం నోటిఫికేషన్ జారీ అయిన క్షణంనుండే ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల నిర్వహణ యంత్రాంగంగా మారి ఎన్నికల కమిషన్ ఆధీనంలోకి వెళ్లడం రాజ్యాంగబద్ధమైన చర్యగా పరిగణించక తప్పదు. అందులో భాగంగా ఫ్రీ అండ్ ఫేర్ పోల్ కోసం ఆయా ప్రాంతాలలో సుదీర్ఘకాలం నుండి పనిచేస్తున్న జిల్లాపాలన,పోలీసు,రెవెన్యూ శాఖల అధికారులతోపాటు బ్యూరోక్రసీలో భాగమైన ఇతర అనేక ప్రభుత్వశాఖల అధికారులు ఆయా ప్రాంతాలప్రజలతో సుదీర్ఘకాలంపాటు తమకు ఏర్పడిన బంధంతో పరోక్షంగా, అనుచితంగా క్షేత్రస్థాయిలో ఓటర్లను ప్రభావితం చేసే అవకాశాలుండవచ్చనే భావనతో ముందస్తుగానే ఎన్నికల నిర్వహణలో పాలుపంచుకోబోయే అధికారులను ఇతర ప్రాంతాలకు బదలీ చేస్తారు. అయితే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఈ నియమాన్ని సైతం అనుచితంగా ఉపయోగించుకోవడం ద్వారా అధికారపార్టీ తమకు అనులకూమైన అధికారులను అవసరమైన ప్రాంతాలకు బదలీ చేయడం ద్వారా తమ పార్టీతరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపుకోసం సదరు అధికారులను ఉపయోగించుకుంటారనే ఆరోపణలు కొత్తమీ కాదని చెప్పకతప్పదు. ఈ ఆరోపణలను ధృవీకరించే విధంగా రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత పెద్దమొత్తంలో ఐ.ఎ.ఎస్, ఐపియస్ అధికారులను బదలీ చేయడం అధికారులుగా వారితోపాటు వారిని అలా చేయడానికి పురిగొల్పిన ప్రభుత్వ ప్రతిష్టకు మచ్చతెచ్చేవేననే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. ఎన్నికల కురుక్షేత్రంలోగెలుపు కోసం పోటీ పడే ఆయా రాజకీయ పార్టీలు వాటి ప్రతినిధులు ఎన్నికల్లో గెలవడం ద్వారా వారి గెలుపు కోసం వాహకాలుగా పనిచేసే ఓటర్లుగావ్యవహరించే ప్రజలు,వారి కుటుంబాల సమాహారమైన సమాజాన్ని సకలసౌకర్యాలను సమకూరుస్తూ ఓ ఆదర్శ,శాంతియుత సమాజంగా తీర్చిదిద్దుతామని వాగ్దానాలు చేయడం పరిపాటే. వారి వాగ్దానాలు చిత్తశుద్ధితో కూడినవి అయినప్పుడు దుబ్బాకలో, ఇబ్రహీంపట్నంలో, అచ్చంపేట, సిర్పూర్‌లో ఎన్నికల ప్రచార పర్వంలో హింస ఎందుకు ప్రజ్వరిల్లుతోందనే ప్రశ్న యక్షప్రశ్నగానే మిగిలిపోతుంది. నిజానికి అన్ని రాజకీయ పార్టీలు తమతమ కార్యకర్తలను సంయమనంలో ఉంచగలిగినప్పుడు వారు హింసకు పాల్పడే అవకాశమే లేదు. మరోవైపు ఎన్నికల ప్రచారంలో అడపాదడపా ఎక్కడైనా హింసాయుత సంఘటనలు జరిగినప్పుడు ఎన్నికల కమిషన్‌కు జవాబుదారీగా పనిచేసే పోలీ సువ్యవస్థ, నిఘా సంస్థలు తక్షణమే స్పందించి సదరుహింసాత్మక ఘటనల మూలాలను శోధించి దానికి పాల్పడిన వ్యక్తులను, పార్టీలను ఎన్నికల కమిషన్ నియమాలను అనుసరించి కఠినంగా శిక్షించాలి. ప్రతిచర్యగా అధికార పార్టీ తమ ఎన్నికల వ్యూహకర్తల పకడ్బందీ ప్రణాళికలో భాగంగానే ఇలాంటిడ్రామాలతో గతంలో ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో అమాయకులైన కార్యకర్తలను ఎన్నికల హింసకు బలి చేసి కొన్నిరాజకీయ పార్టీలు సింపతీ రూపంలో పొందినరాజకీయ లబ్ధే ప్రేరణగా నేటి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో అలాంటి వ్యూహాత్మక కుట్రలకు తెరదీస్తుందని ఆరోపిస్తున్నాయి. నిజానికి ఓ విశాలమైన ప్రజావేదికపై లేదా ప్రచార,ప్రసార సాధనాల మాధ్యమంద్వారా ఆయా రాజకీయ పార్టీలు ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం తామూ,తమ పార్టీలు గతంలో చేసిన, ప్రస్తుతం చేస్తున్న భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలను సోదాహరణంగా ఏకరువు పెడుతూ ప్రజల మనస్సులను గెలవడం ద్వారా ఓట్ల రూపంలో వారి అభిమతాన్ని కోరే ప్రయత్నాలు చేయాలి.అలాచేయకుండా తమ రాజకీయ ప్రత్యర్థులు అనేక ఆర్థిక నేరాలు, కుంభకోణాలలో పాలుపంచుకునే క్రమంలో రాష్ట్రాభివృద్ధికి ఆటంకంగా మారుతున్నారంటూ ఉచ్చరించడానికి, వినడానికి సైతం అసహ్యం కలిగే భాషలో పరస్పరం నిందించుకుంటూ తమ కార్యకర్తలతోపాటు ప్రజలను రెచ్చగొడుతున్న వైనం బాధాకరమే. యథారాజా తథాప్రజా అన్నట్లు అలాంటి రాజకీయ పార్టీల,నాయకుల నేతృత్వంలో ఎన్నికల హింస ప్రజ్వరిల్లుతోందనీ, ఆ హింసకు ఉద్యోగధర్మంలో భాగంగా ఆయా పార్టీల కార్యకర్తలతోపాటు పోలీసులు సైతం గురవుతున్న వైనం విషాదంగా భావించకతప్పదు. మరోవైపు పోలీసులు అధికార పార్టీ తాబేదార్లుగా వ్యవహరిస్తున్నారని అలాంటి అధికారుల పేర్లు ఎర్రడైరీలో రాస్తున్నామనీ, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మిత్తితోసహా తిరిగి చెల్లిస్తామని హెచ్చరికలు చేయడం దురదృష్టకరమే. ఏదేమైనప్పటికీ ఎన్నికల హింసకు కార్యకర్తల రూపంలో మధ్యతరగతి, అట్టడుగు బడుగుబలహీనవర్గాలకు చెందిన ప్రజలే సమిధలవుతున్నారు. రాజకీయ నాయకులు తాము అందలమెక్కడం కోసం కార్యకర్తలను అగాధంలోకి నెట్టడం శోచనీయమే. ఎన్నికల నేరాల్లో పాలుపంచుకుంటున్న యువత తమ ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవడంతోపాటు పోలీసుకేసుల్లో ఇరుక్కొంటూ ప్రభుత్వ ఉద్యోగాలకు దూరమయ్యే ప్రమాదాన్ని కొని తెచ్చుకుంటూ తమ భవిష్యత్‌నూ తమ కుటుంబాల భవిష్యత్‌నూ అంధకారంలోకి నెట్టివేసుకుంటున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. రాజ్యాంగ చట్టాలప్రకారం అస్థిత్వంలోకి వచ్చిన రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తమతమ పార్టీల నియమావళితోపాటు ఎన్నికల నియమావళిలో నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఇతర పార్టీలను నిందించడం, తమ ప్రత్యర్థి రాజకీయ పార్టీల నాయకులను అసభ్యపదజాలంతో దూషించడం, కుల,మత, విద్వేషాలను రెచ్చగొట్టే ఉద్రేకపూరిత ప్రసంగాలు చేయకుండా సంయమనం పాటించాల్సి ఉంది. ఎన్నికల మార్గదర్శకాలను త్రికరణశుద్ధిగా అమలు పరచాల్సిన ఎన్నికల యంత్రాంగం బహిరంగ సభలూ,ఊరేగింపుల సందర్భంగా సౌండ్ సిస్టమ్‌లూ,మైక్‌ల నిర్వహణతోపాటు ఆయా పార్టీల క్రౌడ్ రూడ్ బిహేవియర్‌ను అదుపులో ఉంచడానికి అవసరమైన పాలనా పరమైన చర్యలుతీసుకునే క్రమంలో రెవెన్యూ,పోలీసు శాఖలు అధికార విపక్ష పార్టీల మధ్య ఎలాంటి వివక్షను ప్రదర్శించరాదు. ప్రజలెప్పుడూ శాంతికాముకులే.రాజకీయ నాయకులేతమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వారి మధ్యవిద్వేషపు విషబీజాల్ని నాటుతూ ప్రజాజీవనాన్ని విచ్ఛిన్నం చేస్తారనే పాలన,ఎన్నికల సంస్కరణల నిపుణుల అభిప్రాయం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటున్న వేళ నేడురాష్ట్రంలో ఎన్నికల కమిషన్ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికలహింసకూ, అవినీతికి,అన్నిరకాల ప్రలోభాలకూ అతీతంగా ఎంతో సజావుగా ఎన్నికలను నిర్వహించాలి. ●

# గుంటూరు వార్త

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

మంగళగిరి,నవంబర్ 19,ప్రభాతవార్త : భారత తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ 106వ జయంతి కార్యక్రమం నియోజకవర్గ సమన్వయకమిటి ఆధ్వర్యంలో కమిటీ కన్వీనర్ షేక్ సలీం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సలీమ్ మాట్లాడుతూ బ్యాంకుల జాతీయకరణ 20సూత్రాల పధకముల ద్వారా పేద బడుగు,బలహీనవర్గాలకు ఉపాధి కలి ్పంచారని కొనియాడారు.ఇందిరాగాంధీ ఆశయ సాధనకై కాం గ్రెస పార్టీని వాడవాడలా బలోపేతం చేయాలని,2024లో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని అధికారంలోనికి తీసుకొచ్చి రాహుల్‌గాంధీ ప్రధానిగా చేయాలని నాయకులను మహిళలను కార యకర్తలకు పిలుపునిచా ్చరు.ఈ క కార్యక్రమంలో సమన్వయ కమిటీ కన్వీనర్ షేక్ సలీం,తదితరులు పాల్గొన్నారు.



## మంగళగిరిలో బిసివై కేంద్ర కార్యాలయం ప్రారంభం

మంగళగిరి,నవంబర్ 19,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద,బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యామ్నాయ పార్టీగా బిసివై పార్టీ ఈ ఏడాది జూలై 23వ తేదిన ఆవిర్భావించిందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ అనా ్నరు.ఆదివారం గుంటూరు జిల్లా మంగళగిరి నగరంలో ఏర్పాటుచేసిన బిసివై రాష్ట్ర కార్యాలయాన్ని రామచంద్ర యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నాలుగు మాసాలు రాష్ట్రవ్యాప్తంగా విస ృతంగా పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు.వైసీపి అధికారంలోనికి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి,మంత్రులు ఎమ్మెల్యేలు దోపిడి చేస్తున్నారని రామచంద్ర యాదవ్ అన్నారు.విజయవాడ టు పులివెందుల వెళ్ళి పోలీస్టేషన్‌లో సీఎం జగన్ పై కేసు నమెదుచేయనున్నట్లు తెలిపారు. జగన్‌తోపాటు ఆపార్టీ నేతలందరిపై కేసులు పెట్టి అక్రమాలకు అడ్డుకట్ట వేస్తామన్నారు.48 అభ ్యర్థులను తెలంగాణా రాష్ట్రంలో బిసివై పార్టీ నుంచి పోటీలో పెట్టడం జరిగిందన్నారు.టిడిపి జనసేన పార్టీలతో కలపి పోటీ చేస్తారా అని మీడియా ప్రశ్నకు సమాధానం ఇస్తూ రాష్ట్రంలో ఏ పార్టీతో పొత్తు లేకుండా అన్ని స్థానాల్లో సింగిల్‌గా పోటీ చేస్తామన్నారు.పెద్దిరెడ్డి అధికారం ఉపయోగించుకొని చేసిన అవినీతిని కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు.చంద్రబాబు పై చర్య కక్ష సాధింపే నని 36మందిని అరెస్టు చేయకుండా ఆయన ఒక్కరిని అరెస్టు చేయడం దారుణమన్నారు.టిడిపి భవిష్యత్‌కి గ్యారంటీ ఇచ్చి ఉంటే 2019లో వైసీపీ అధికారంలోనికి వచ్చి ఉండేది కాదని అధికార ప్రతిపక్ష పార్టీలపై వ్యతిరేకిస్తున వారందరూ మా బిసివై పార్టీ వైపు చూస్తున్నారని ఎసీ ్స,ఎస్టీ,బిసి,మైనార్టీ సమస్య ల పరిస్కారానికి రాష్ట్రాభివృద్ధి పథంలో తీసుకురావడానికి మా పార్టీ ఎంతో కృషిచేస్తుందని రామచంద్ర యాదవ్ ధీమా వ ్యక్తం చేశారు.బిసీవై పార్టీ కేంద్ర కార్యాలయ ప్రారంబోత్స వంలో రాష్ట్రం నలుమూలల నుండి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు భారీగా పాల్గొన్నారు.



## స్టెమ్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య,నవంబర్ 19,ప్రభాతవార్త : గుంటూరు అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన అథ్లెటిక్స్ మీట్‌లో రన్నింగ్ రేస్,లాంగ్ జంప్ విభాగాల్లో స్టెమ్ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి అథ ్లెటిక్స్ మీట్‌లో విజయం సాధించారు.లాంగ్‌జంప్ విభాగంలో ఆర్.తేజస్విని రెండో స్థానంలోనూ,రన్నింగ్ రేస్‌లో ఎం.లోహిత్ 100మీటర్లు, 60మీటర్లలో రెండో స్థానంలో,వి.గీత ఐశ్వర్య 100మీటర్ల రని ్నంగ్‌లో మూడోస్థానంలో నిలిచి బహుమతులు సాధించారు.విజేతలను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ రెవ.ఫాదర్ భరత్‌రెడ్డి మాట్లాడుతూ మా విద్యార్థులు చదువులోనే కాదు ఆటల్లోనూ పాల్గొని విజయాలు సాధిస్తూ పాఠశాల కీర్తిపతాకాన్ని ఎగురవేశారని తెలుపుతూ వారిని ఆశీర్వదించారు.అలాగే వైస్ ప్రిన్సిపాల్ జయశీలి,ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



## 'భవిష్యత్తుకు దిక్సూచి బాలలే'

గుంటూరు కల్చరల్,నవంబర్ 19,ప్రభాతవార్త : స్కోప్ ఫౌండేషన్ డాక్టర్ దేవరపల్లి కొండలరావు ఆధ్వర్యంలో నంబూరు మండల పరిధిలోని అలీ రాఫత్ కాలనీలో (బ్రిందా ట్యూషన్ సెంటర్) ముఖ్యఅతిధులుగా మదిర శేషయ్య డాక్టర్ వినయ్ డానియేల్ (శంకర్ కంటి ఆస్పత్రి) డాక్టర్ తాజ్‌మల్ (కంటి హాస్పటల్) పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనాటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దబడాలంటే వారి వెనుక తల్లిదండ్రులు బాధ్యత కూడా చాలా ఉంది.బాలలు గురువులు చెప్పిన మార్గంలో నడిచినట్లయితే మంచి భవిష్యత్తు ఉంటుంది మరియు భవిష్యత్‌కు మార్గదర్శకులు మీరే స్కోప్ ఫౌండేషన్ బాలల వారం రోజులు పండుగలు జరపడం చాలా గొప్ప విషయం అని స్కోప్ సేవలను కొనియాడారు.డాక్టర్ వినయ్ డానియేల్ దాత అయిన వినయ్ డానియేల్ 100మంది విద్యార్థిని విద్యార్థులకు నోట్‌బుక్స్ పలకలు పెన్నులు,పెన్సిల ్స్,జామెట్రీ బాక్స్‌లు,పండ్లు,కేకులు అందజేశారు.ముఖ్యఅతిధులు మధిర ఫౌండేషన్ డైరెక్టర్ మధిర శేషయ్య మరియు డాక్టర్ తాజ్ మల్ ఇస్లాం ముఖ్యఅతిధులుగా పాల్గొని అందజేశారు.

## 'కులగణన హర్షణీయం'

గుంటూరు విద్య,నవంబర్ 19,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కులగణన-2023కు సంబంధించిన జిల్లాస్థాయి సమావేశం గుంటూరు నగరం రెవెన్యూ కళ్యాణ మండపంలో జరిగింది.దీనికి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందర్ బాబు తన అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత,



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కులగణన జరగటం ఇదే మొదటి సారి అని,ఇది హర్షించదగిన విషయమని పేర్కొన్నారు.ప్రధానంగా బీసీలకు ఎస్సీలకు,ఎస్టీలకు మైనార్టీలకు సామాజిక రాజకీయ ఆర్థిక రంగాల్లో కులాల సంఖ్యకు దామాషా ప్రాతిపదికన ఉపయోగిస్తుందని డాక్టర రాజా సుందర్‌బాబు అభిప్రాయపడ్డారు.రాజ్యాంగం అమల్లోకి వచ్చిన దగ్గరనుండి నేటి వరకు కూడా బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు లేకుండా పోయాయని,వారు సమాజంలో ఎంత సంఖ్యలో ఉన్నారో ఇప్పటివరకు తెలియకుండా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు.1931లో బ్రిటిష్ ప్రధాని వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జనాభా లెక్కలు చేపట్టాలని ప్రధానంగా బిసి,ఎసీ ్స,ఎస్టీల యొక్క సంఖ్య తేల్చాలని చాలా గట్టిగా వాదించారనే విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు.అయితే ఓసి కులానికి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కుల గణనను చేపట్టడం చారిత్రాత్మకమైన విషయమన్నారు.గుంటూరు జిల్లాలో కులగణన జరిగే సందర్భంలో ఉత్పన్నమయ్యే సమస్యలను అధిగమించడానికి మండల స్థాయిలోనూ డివిజన్ స్థాయిలోనూ జిల్లాస్థాయిలోనూ ప్రత్యేక సేల్స్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరుతూ డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందర్‌బాబు వినతిపత్రం సమర్పించారు.సమావేశంలో ఎసీ ్స,ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు తిప్పబోతుని గోవిందు,బహుజన మహాసభ నాయకులు జి.ఆర్.భగత్‌సింగ్,బిసి కులాల సీనియర్ నాయకులు వైకె,దళిత బహుజన ఫ్రంట్ నాయకులు కొరివి వినయ్‌కుమార్,అనేక కులాలు తమ తమ సమస్యలను చెప్పారు.

## 'కులగణనలో నూర్‌భాషాలకు న్యాయం చేయాలి'

.గుంటూరు కల్చరల్,నవంబర్ 19,ప్రభాతవార్త : ప్రభుత్వం చేపట్టిన కులాల వారీ జనాభా సేకరణ కార్యక్రమంలో షేక్ మస్తాన్ వలి వైస్ ప్రెసిడెంట్ వక్ ్ఫబోర్డు కమీటి గుంటూరు జిల్లా మాట్లాడుతూ కులాలకు సంబంధించిన నూర్‌భాషా ముస్లీం దూదేకుల వారికి తగిన గుర్తింపు ఈరోజుకి నోచుకోలేక అట్టడుగున ఉన్న మా కులానికి చాలా అన్యాయం జరుగుతుందని ఆరోపించారు.కులగణన మన వైఎస్సా ర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వైఎస్ జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలు వెల్లడించారు.రాష్ట్రంలో నూర్‌బాషా సోదరులు సుమారుగా 20లక్షల పై చిలుకు ఉన్నారన్నారు.కొన్ని కారణాల వలన నూర్ భాషా దూదేకుల సంఖ్య అతి తక్కువగా చూపించడం జరిగిందని మస్తాన్‌వలి పేర్కొన్నారు.కలెక్టర్ వేణుగోపాలరెడ్డి కిందిస్థాయి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చి మా యొక్క నూర్‌బాషా సోదరుల నిజనిర్ధారణతో గణాంకాలు చేపట్టాల్సి ందిగా కోరారు.రాబోయే 2024ఎన్నికల్లో జనగణన నూర్‌బాషా జనాభా ప్రాతిపదికన మాకు రావాల్సి న హక్కులను,చట్ట సభల్లో మా వాణి వినిపించటానికి రెండు ఎమ్మెల్యే సీట్లను,రెండు ఎంపి సీట్లను కేటాయించాలని సీఎం జగన్మోహనరెడ్డిని స్టా ర్ మస్తాన్ కోరడమైందని పేర్కొన్నారు.కార్యక్రమంలో నూర్‌భాషా సంఘీయులు ఎల్‌ఐసి షేక్ వలి మరియు మీరావలి మార్కెట్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సాధికార బస్సుయాత్రకు సర్వం సిద్ధం

### ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట, నవంబర్ 19 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో సోమవారం జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రకు సకల ఏర్పాట్లు పూర్తి చేశామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం బస్సు యాత్రకు సంబంధించి రూట్ మ్యాప్‌ను, బహిరంగ సభా స్థలిని, ఎస్‌ఎస్‌ఎన్ కళాశాలలో ఏర్పాటు చేసిన భోజన స్టాల్స్ ను, పార్కింగ్ స్థలాలను కేసానుపల్లి వద్ద బస్సు యాత్ర ప్రారంభం అయ్యే లలితాకాలనీ సెంటర్‌ను పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గోపిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులకు ఆయన పలు సూచనలు చేశారు. విలేకర్లతో మాట్లాడుతూ సామాజిక సాధికార బస్సు యాత్రలో ఎం.పి.విజయసాయిరెడ్డి, సినీనటులు ఆలీ, మంత్రి మేరుగ నాగార్జున, కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీలు డొక్కా మాణిక్యవరప్రసాద్, జంగా కృష్ణమూర్తి, మర్రి రాజశేఖర్, ఎం.పి. మోపిదేవి వెంకటరమణ బస్సు యాత్ర బహిరంగ సభలో పాల్గొంటారని ఆయన తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు లలితాదేవి కాలనీ వద్ద ఉన్న శ్రీలక్ష్మి తిరుపతమ్మతల్లి ఆలయం వద్ద పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. రొంపిచర్ల, నరసరావుపేట, పట్టణంలోని వార్డుల నుండి వచ్చే టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ బస్సు యాత్రలో పాల్గొంటారని, వివిధ గ్రామాల నుండి బస్సుల ద్వారా వచ్చే వారు నేరుగా బహిరంగ సభాస్థలికి చేరుకోవాలన్నారు. గత ఆరు రోజులుగా అనేక పర్యాయాలు సమావేశాలు, నాయకులతో సమన్వయ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఎస్ఆర్‌కెటి కాలనీ వద్ద ఇమామ్‌లతో ముస్లిం మత పెద్దల ప్రార్థన, క్రిష్టియన్‌పాలెం వద్ద చర్చి ఫాదర్‌లచే క్రైస్తవ మత పెద్దల ప్రార్థనలు, శివునిబొమ్మ సెంటర్‌లో పూజారులచే హిందూ మత పూజలు జరుగుతాయన్నారు. అదే విధంగా 25 భోజన స్టాల్స్‌ను ఏర్పాటు చేశామని, మహిళలకు ప్రత్యేకంగా స్టాల్స్ ఉన్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు.



## వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ల ఆత్మీయ సమావేశం

గుంటూరు విద్య,నవంబర్ 19,ప్రభాతవార్త : రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గల గ్రామవార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌ల ఆత్మీయ సమావేశం గుంటూరు బ్రాడీపేటలోని బండ్లమూడి హనుమాయమ్మ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఆదివారం జరిగింది.సమావేశంలో ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు ద్వారా అనేక సంక్షేమ క కార్యక్రమాలను అమలు చేయడంలో కీలకపాత్ర వహిస్తున్న వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లకు ఇప్పటివరకు సరైన ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్నారు.ఇకై రాబోయే



కాలంలో వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లు అందరూ వారి సమస్యలపై కలసి ఉమ్మడి పోరాటం చేయాలని,ఏలాంటి సమస్య అయినా ఉమ్మడిగా కలసి పరిష్కారం కొరకు కృషిచేయాలని నిర్ణయం తీసుకున్నారు.సరైన ప్రమోషన్ చానల్ కొరకు కృషి చేయాలని,ఇతర అన్ని రకాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం అయ్యేలా చూడాలని నిర్ణయించారు.అతి త్వరలో వెల్ఫేర్‌లకు ప్రమోషన్ చానల్ కొరకు కృషిచేయాలని అందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు,దీని కొరకు అన్ని ఇతర యూనియన్‌లను పక్కన పెట్టి వెలే ్ఫర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లు ఒకే యూనియన్‌గా అందరం ఒకే తాటిపై ఉండి ఒకే మార్గంలో ఉంటామని దీని కొరకు అందరం ఒకే సంఘంగా ముందుకు వెళ్ళాలని తీర్మానం చేశారు.

## పుస్తకం అంటే ఒకబంధం...ఒక భావోద్వేగం

గుంటూరు కల్చరల్,నవంబర్ 19,ప్రభాతవార్త : మనిషిని మహోన్నతునిగా మార్చగలిగే మహిమగల ఏకైక మంత్రదండం పుస్తకమేనని,పుస్తకం అంటే ఒక బంధం,ఒక భావోద్వేగం,ఒకసాంప్రదాయ పరంపర అని అవగాహన సంస్థ జాతీయ గ్రంధాలయ వారోత్స వాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మేథావులు,విద్యావంతులు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో



సినీదర్శకులు,రచయిత కె.జయకుమార్ మాట్లాడుతూ గ్రంధాయాల వినియోగంతో అందరికీ చదవడమనే సద్గునం అలవడటం శుభ పరిణామంగా భావించాలని అక్షరాలయంతో మానవ మేధస్సు చురుకుదనం పెరుగుతుందన్నారు.అన్ని రకాల పుస్తకాలను,పత్రికలను అందుబాటులో ఉంచడానికి కాలేజీలు,స్కూల్స్ ప్రత్యేకకృషి చేయాలన్నారు.న్యాయవాది అవధానుల హరి మాట్లాడుతూ పుస్తకపఠనంతో విశ్వదర్శనం,మానసిక మేధోవికాసం,బంగారు భవిష్యత్తు నిర్మాణం,సమాజ గుర్తింపు ప్రయోజనాలు ఒనకూడతాయన్నారు.కార్యక్రమంలో ఇంజనీర్ సదాశివమ్,మల్లేశ్వరరావు,మురళీకృష్ణ తదితరులు ప్రసంగించారు.

## భరతమాత పూజా దినోత్సవ వేడుకలు

గుంటూరు కల్చరల్,నవంబర్ 19,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం శ్రీపద్మావతి కళ్యాణమండపం వేదికగా జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి ఆదివారం సంస్కార భారతీ అధ్యక్షులు ఇండ్ల శ్రీధర్‌బాబు వారి కార్యవర్గం ఆధ్వర్యంలో భరతమాత పూజా దినోత్స వాల్లో మొదటి ఆదివారం పాల్గొన్న సుమారు 2వేల మంది విద్యార్థిని విద్యార్థులకు 1 నుంచి 10వ తరగతి వరకు సబ్ జూనియర్స్,జూనియర్ ్స,సీనియర్స్ విద్యార్థులకు భారత మాత చిత్రానికి రంగులు వేయుట,వేమన పద్య శతక పద్యముల పోటీలు,ఏకపాత్రాభినయం పోటీలను విశేషంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ఆలయ ప్రాంగణంలో కిక్కిరిసింది.తొలుత కార్యక్రమాలను ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సిహెచ్ మస్తానయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.



**ఆంధ్రప్రదేశ్‌కు దారేదీ? కార్యక్రమంలో భాగంగా ఆదివారం గుంటూరు తూర్పు పరిధిలో రోడ్ల దుస్థితిపై ఆందోళన చేస్తున్న టిడిపి ఇన్‌చార్జి నసీర్ అహ్మద్. చిత్రంలో టిడిపి-జనసేన నాయకులు తదితరులు (గంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)**

## జీఎంసీ ఇన్‌చార్జీ ఎంహెచ్‌ఓగా మధుసూదన్



గుంటూరు నగరపాలక సంస్థ,నవంబర్ 19,ప్రభాతవార్త : గుంటూరు నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి (ఇన్‌చార్జీ)గా బయాలజిస్ట్ మధుసూధన్ ని నియమిస్తూ నగర కమీషనర్ కీరి ్త చేకూరి ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటివరకు ఎంహెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ భాను ప్రకాష్ ఉన్నత చదువు నిమిత్తం వెళ్ళినందున,సదరు పోస్టులో పూరి ్త అదనపు బాధ్యతలను బయాలజిస్ట్ మధుసూధన్‌కి కేటాయిస్తూ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## సర్రాజు సేవలు చిరస్మరణీయం

గుంటూరు కల్చరల్,నవంబర్ 19,ప్రభాతవార్త : కళాసాంస్కృతిక సాహిత్య రంగాల్లో సర్రాజు శ్రీవేణుగోపాలరావు సేవలు చిరస్మరణీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు.ఆదివారం సాయంత్రం లక్ష్మీపురం మెయిన్‌రోడ్డులోని శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం లో సర్రాజు స్మారక యశస్వీ పురస్కార ప్రధాన సభ జరిగింది.మోదుగుల రవికృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో డా క్టర్ కందిమళ్ళ సాంబశివరావు,పసుపులేటి శ్రీధర్,యస్‌వై గౌతంరాజులను యశస్వీ సాహితీ పురస్కారాలతో

## సిటి లెవల్ బెల్ టెస్ట్ కాంపిటీషన్స్

గుంటూరు స్పోర్ట్ ్స,నవంబర్ 19,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్ ్స ఇన్నర్‌రింగ్‌రోడ్డులోని టైనీ టోట్స్ స్కూల్లో గుంటూరు సిటి లెవల్ బెల్ టెస్ట్ కాంపిటీషన్స్ నిర్వహించారు.పోటీలకు దాదాపు 98మంది క్రీడాకారులు హాజరయ్యారు.పోటీలు ఆర్‌బి డ్రాగన్స్ షోటోకాన్ కరాటే డు ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించారు.పోటీలకు ముఖ్యఅతిధులుగా స్కూల్ డైరెక్టర్ ్స



వై.సుధాకర్‌రెడ్డి,కె.అసుంతా లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్ా్లడుతూ క్రీడాకారులు మార్షల్ ఆర్ట్ ్స వంటి క్రీడల్లో రాణించాలంటే తల్లిదండ్రుల ప్రోత్సా హం ఎ ంతగానో అవసరం అన్నారు.పోటీలకు జడ్జిగా షాటోకాన్ అసోసియేషన్ చీఫ్ పి.రాంబాబు వ్యవహరించారు.క్రీడాకారులకు సర్టిఫికేట్లు,మెడల్స్ అందజేశారు.అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.సాయిరాం,సెక్రటరీ ఆలపాటి రవికుమార్,ప్రెసిడెంట్ ఓ.శివకృష్ణ,ఏపి సైకిల్ పోలో సెక్రటరీ పి.అరవింద్,కోచ్ లక్ష్మీప్రసన్న లు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ జయంతి

తాడేపల్లి,నవంబర్ 19,ప్రభాతవార్త : ఉండవల్లి కా ంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 106వ జయంతి కార్యక్రమం జరిగింది.ముఖ్యఅతిధిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబిసి చైర్మన్ కుర్రా పున్నారావు



హాజరయ్యారు.ఇందిరాగాంధీ చిత్రపటానికి చైర్మన్ పున్నారావు,నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పున్నారావు మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు మరువరానివన్నారు.కార్యక్రమంలో సమన్వయ కమిటీ నాయకులు బొమ్మరెడ్డి శివసామిరెడ్డి,ఏలే హేమచంద్రరావు,సుధాకర్,శివ,ఆళ్ళరాజు,కూర్మాల రాధిక,సిహెచ్ రాఘవరావు,పి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 'నాగరిక సమాజపు అసలైన లక్షణం సహనం'

గుంటూరు కల్చరల్,నవంబర్ 19,ప్రభాతవార్త : నాగరిక సమాజపు అసలైన లక్షణం సహనమని తెలియని విషయాలను తెలుసుకోవడానికి ఉత్తమ మార్గం అని తెలుసుకోవాలని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ సహ దినోత్స వ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాట్లాడుతూ అన్నారు.సంస్థ కార్యాలయంలో సహనం,అహింసలే ప్రపంచశాంతి కి పునాదులు అంశంపై పాల్గొన్నవారు మాట్లాడారు.కార్యక్రమంలో మేధావుల ఫోరం కన్వీనర్ పిఎస్ మూర్తి మాట్లాడుతూ అసహనం అనర్థదాయకం,ప్రమాద కారణం నష్టదాయకం,అపఖ్యాతి కారణమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.సహనం మనకు ఓ మానవ హక్కుగా మారాల్సి ఉందని విద్యాలయాల్లో చిరుప్రాయం నుంచే సహనగుణం గురించి పాఠాలు నేర్పాలన్నారు.ప్రముఖ విశ్లేషకులు అమరాచారి మాట్లాడుతూ కుటుంబ సమస్యలు మొదలుకొని ప్రపంచదేశాల సమస్యల వరకు సాధారణంగా కనిపించే కారణం సహనం లేకపోవటమే అన్నారు.భిన్నత్వ ంలో ఏకత్వాన్ని సాధించడానికి ప్రయత్నిస్తున్న భారతదేశంలో సహనానికి పెద్దపీట వేయాలన్నారు.సహనం మన జీవన విధానంలో ఒక భాగం కావాలని ఇతరులను గౌరవించడం,వారి అభిప్రాయాలను గౌరవించటం సహనం ప్రసాదించిన సద్గుణాలేనన్నారు.కార్యక్రమంలో సాయిబాబు,పోతురాజు,రాజశేఖర్ తదితరులు ప్రసంగించారు.


## చిప్స్ కళాశాలలో ముగిసిన అంతర్జాతీయ సదస్సు

గుంటూరు విద్య,నవంబర్ 19,ప్రభాతవార్త :చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదసు ్స ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యదేవర విద్యాధర తెలిపారు.సదస్సుకు ముఖ్యఅతిధులుగా ఏపిటిఐ



రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వెంకట రమణ,ఉపాధ్యక్షుడు డాక్టర్ వై.అంకమ్మచౌదరి,ఐపిజిపి రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాస్‌బాబు,ఐపిఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎం.ప్రసాదరావు లు పాల్గొన్నారు.రెండు రోజుల సదస్సులో ఉత్తమ పరిశోధన పత్రాలు సమరి ్పంచిన 16మంది స్కాలర్లకు అతిధుల ద్వారా ప్రశంసాపత్రాలు,బహుమతులు అందజేశారు.కార ్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,కార్యదర్శి డాక్టర్ సి.ఎన్.శ్రీనివాస్,కళాశాల కోశాధికారి రాయపాటి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## అయ్యప్ప దీక్షా స్వాములకు సద్ది



వినుకొండ, నవంబర్ 19, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆధ్వర్యంలో స్థానిక మార్కాపురం రోడ్డు నందు గల అయ్యప్పస్వామి దేవస్థానం నందు మాల ధరించిన దీక్షా స్వాములందరికీ సద్ది ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీ.వీ ఆంజనేయులు ఆలయంలో స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. కఠినమైన నియమ, నిష్ఠలతో కొనసాగే అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైందన్నారు. మాల ధరించిన స్వాములకు అయ్యప్పస్వామి ఆశీసు ్సలు మెండుగా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఛైర్మన్, జీ.వీ ఆంజనేయులు సతీమణి గోనుగుంట్ల లీలావతి, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మ్యూజికల్ ఛైర్స్ పోటీలు

ఈపూరు, నవంబర్19, ప్రభాతవార్త: 56వ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా మండలంలోని ముప్పాళ్ళ శాఖ గ్రంథాలయం నందు విద్యార్థులకు మ్యూజికల్ ఛైర్ ్స పోటీలు ఆదివారం నిర్వహించారు.



కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి నాగ లక్ష్మి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బాంఢాగారాలు అన్నారు. విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవడం వల్ల మంచి వ ్యక్తిత్వం అలవడు తుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

## ఐనవోలు ఎస్ఐగా లక్ష్మీనారాయణరెడ్డి బాధ్యతల స్వీకారం



నూజెండ్ల, నవంబర్19, ప్రభాతవార్త: ఐనవోలు ఎస్సైగా లక్ష్మీ ్నారాయణరెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఫిరంగిపురం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ లక్ష్మీనారాయణరెడ్డి బదిలీపై ఐనవోలుకు ఎస్సైగా వచ్చారు. గతంలో వినుకొండ, ముప్పాళ్ళ, మాచవరంలో విధులు నిర్వహించారు.

## మరుగుదొడ్ల దినోత్సవం అవగాహన ర్యాలీ

నూజెండ్ల, నవంబర్19, ప్రభాతవార్త: ప్రపంచ మరుగుదొడ్ల దినోత్స వం సందర్భంగా గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహిం చడం జరిగింది.



కార్యక్రమంలో ఈవోపిఆర్డి డి. రవికుమార్, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కో ఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు దేవి, రమాదేవి, ఈఓఏ ధనలక్ష్మి, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, వీఆర్ఏలు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పరుగుపందెం పోటీల్లో సత్తా చాటుతున్న అబ్దుల్లా



వినుకొండ, నవంబర్19, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన ప్రముఖ అంతర్జాతీయ క్రీడాకారుడు షేక్ అబ్దుల్లా విజయవాడ మారథాన్ వారు జింఖానా గ్రౌండ్ నందు నిర్వహించిన పరుగుపందెంలో 21 కిలో మీటర్ల పోటీలో పాల్గొని పార్టిసిపేషన్ మెడల్ సాధించినట్లు తెలిపారు. త్వరలో జరగబోయే అనేక జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొననున్నట్లు వెల్లడించారు.

## వెంకటేశ్వరస్వామికి పుష్పయాగం

వినుకొండ, నవంబర్19, ప్రభాతవార్త: స్థానిక శ్రీనివాస్‌నగర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి పుష్పయాగం ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు నుంచి స్వామివారికి అర్చన బాలభోగము, 8 గంటలకు దివ్యశుద్ధి ఆరాధన, తదనంతరం యాగశాల ప్రవేశం, రుత్విక్



వారణం, శ్రావణ నక్షత్ర, బెంగళూరు నుంచి ప్రత్యేకంగా తెప్పించిన 108 రకాల తామర పుష్పాలతో యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య, సెక్రటరీ కృష్ణ సుబ్బారావు, కోశాధికారి కాళ్ళ రామ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 'కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి'

వినుకొండ, నవంబర్19, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత ్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 27, 28వ తేదిల్లో చేపట్టనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. హనుమంతరెడ్డి పిలుపునిచ్చారు.



ఈ మేరకు స్థానిక సిఐటియు కార్యాల యంలో రైతు సంఘం కార్యదర్శి రాజారపు ముని వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించి మాట్లా డారు. కార్యక్రమంలో సిఐటియు నాయ కులు తిరుమల లక్ష్మి, ఆంజనేయులు, రంజాన్‌బి తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వం అసమర్థపు పాలన: టిడిపి-జనసేన నేతల ధ్వజం

కారంపూడి, నవంబరు 19 ప్రభాతవార్త: రోడ్ల మరమ్మతులు చేయడంలో వైసీపీ ప్రభుత్వం అసమర్థపు పాలన చేస్తుందని తెదేపా, జనసేన పార్టీ నేతలు అన్నారు. ఆదివారం ఒప్పిచర్ల-నరమాలపాడు రోడ్డు అధ్వానంగా ఉండటంతో గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి నాయ కత్వంలో ఇరుపార్టీల నేతలు కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. రాష్ట్రంలోని రోడ్లను చూసి ఇతర రాష్ట్రాల ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. రోడ్ల దుస్థితికి వైసీపీ ప్రభుత్వం అసమర్థపాలనని దుయ్యబట్టారు. రోడ్లపై గుంతల వలన ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నా ప్రభుత్వానికి చలనం కూడా లేదని



విమర్శించారు. ఇటీవల కారంపూడి సమీపంలో గుంతల పడి ఆనంద్ అనే వ్యక్తి మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. నేతలు పంగులూరి అంజయ్య, ఉన్నం లక్ష్మీనారాయణ, గోళ్ల సురేష్ యాదవ్, చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, ఆముదాలపల్లి కృష్ణ, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, గుడిపాటి పున్నయ్య, గంధం మల్లయ్య, లక్ష్మయ్య, మాదాల శ్రీహరి, జనసేన పార్టీ నేతలు బూసా రామాంజనేయులు, పులి హరి, కేసానుపల్లి కృష్ణబాబు, ఎస్ఎంకే నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకలగుంట వెల్ఫేర్ అసోసియేషన్ వనసమారాధన

నరసరావుపేట, నవంబర్ 19 ప్రభాతవార్త : కుంకలగుంట వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 14వ కార్తీక వనసమారాధన, కుంకలగుంట పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, పల్నాడు జిల్లా



అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ ఛైర్మన్ డాక్టర్ గజ్జల శ్రీనివాసరెడ్డి, స్టేట్ సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ మేనేజర్ డాక్టర్ అత్తులూరి శ్రీధర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, కొల్లి బ్రహ్మయ్య, మహబూబ్ సుభాని తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖ వైద్యులు, వ్యాపారులు, రాజకీయ ప్రముఖులు వేడుకలలో పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల నిర్వహణ ఎంతో సంతోషమన్నారు. కుంకలగుంట గ్రామం నుండి ఎందరో వైద్యులు, వ్యాపారులు, విద్యాసంస్థల నిర్వాహకులు, రాజకీయ నాయకులుగా ఎదగడం ఆనందమన్నారు. గ్రామస్తుల ఐకమత్యంతో 14 సంవత్స రాలుగా ఈ కార్యక్రమం కుల, మత, రాజకీయాలకు అతీతంగా జరగడం అద్భుతంగా ఉందని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మహిళలకు, చిన్నారులకు నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు బహుమతులను ఆయన అందజేశారు.

## అనన్య హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నకరికల్లు, నవంబర్ 19 ప్రభాతవార్త : మండల కేంద్రమైన నకరికల్లులో అనన హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, డాక్టర్ సింగరాజు విద్యల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను నిర్వహించారు. అదే విధంగా శిబిరానికి హాజరైన వారికి ఉచిత వైద్య పరీక్షలతో పాటు వైద్య సేవలను అందించారు.



అనన్య హాస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహించని వైద్య శిబిరానికి నకరికల్లు గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశా మన్నారు. ఆర్యవైశ్య సోదరులు ఈ మెగా వైద్య శిబిరానికి తమవంతు సహాయ సహకారాలను అందజేశారని ఈ సందర్భంగా డాక్టర్ సింగరాజు సాయికృష్ణ తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి

నరసరావుపేట, నవంబర్ 19 ప్రభాతవార్త : నరసరావుపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను డిసిసి అధ్యక్షులు అలెగ్జాండర్



సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1959లో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా, 1966లో దేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. తన అద్భుత పాలనతో చరిత్ర సృష్టించారన్నారు. ధైర్యం, సమయస్ఫూర్తితో ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని గొప్ప స్థానంలో నిలిపారని తెలిపారు. పేద ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలను అందించారన్నారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకున్నారని తెలిపారు. దేశంతో పాటు ప్రపంచంలోనూ ఇందిరాగాంధీకి ఎంతో మంది అభిమానులు ఉన్నారని, వారి ఆశయసాధన కొరకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఈ సందర్భంగా అలెగ్జాండర్ సుధాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్ఎం బాషా, కృష్ణ, నాగేంద్ర, కోటి, ఇమ్మానియేలు, కొండలు తదితరులు పాల్గొన్నారు.

## కోటప్పకొండలో ప్రత్యేక పూజలు

నరసరావుపేట, నవంబర్ 19 ప్రభాతవార్త : మండలంలోని కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి వారికి ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు,



పర్యాటకులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదే విధంగా కార్తీకమాసం, ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు తమ కుటుంబసభ్యులతో కోటప్పకొండకు తరలివచ్చారు. త్రికోటేశ్వరస్వామి ఆలయంతో పాటు పర్యాటక కేంద్రంలోనూ భక్తులు సందడి చేశారు. ఆలయ ఈవో గోలమారి శ్రీనివాసరెడ్డితో పాటు మేనేజర్ నాగిరెడ్డి, వారి సిబ్బంది త్రికోటేశ్వరస్వామి చెంతకు వచ్చిన భక్తులకు దర్శన ఏర్పాట్లతో పాటు తీర్థ ప్రసాదాలు, అన్నదానం ఏర్పాటు చేశారు.

## స్వామి అయ్యప్ప మహా పడిపూజ

రొంపిచర్ల, నవంబర్ 19 ప్రభాతవార్త : మండలంలోని తుంగపాడు గ్రామంలో స్వామి అయ్యప్ప మహా పడిపూజా మహోత్స వాన్ని ఆదివారం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి హాజరయ్యారు.



అదే విధంగా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, మాలధారణ స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించి ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడారు. అయ్యప్పస్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. అదే విధంగా సోమవారం జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## గ్రంథాలయంలో దిశ చట్టంపై అవగాహన సదస్సు

నరసరావుపేట, నవంబర్ 19 ప్రభాతవార్త : పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో ఆదివారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా దిశ చట్టం – మహిళా సాధికారతపై అవగాహన సదస్సు ను నిర్వహించారు. జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ అధికారిణి దీప్తి, జిల్లా గనులు, భూగర్భశాఖ అధికారిణి వాసికర్ల నాగిని, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారిణి లోతేటి వరలక్ష్మి పాల్గొన్నారు. మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకొని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు.

## వైసీపీ ప్రభుత్వంపై పోరాటాలకు యువత కలసి రావాలి: బ్రహ్మారెడ్డి

మాచర్ల, నవంబర్ 19 ప్రభాతవార్తః వైసీపీ ప్రభుత్వంపై పోరాటాలకు యువత కలిసి రావాలని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం వైసీపీకి చెందిన 45 కుటుంబాలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. వీరికి



బ్రహ్మారెడ్డి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ నా ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు అంటూ ప్రభుత్వం మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సి న అవసరం ఉందన్నారు. అన్యాయాన్ని ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయించడంతోపాటు భౌతిక దాడులకు పాల్పడుతున్నారని తమ గోడును బ్రహ్మారెడ్డి వద్ద వెల్లబోసుకున్నారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ అన్యాయానికి గురైన ప్రతి ఒక్కరి తరుపున టీడీపీ పోరాటానికి సిద్ధంగా ఉందన్నారు. టీడీపీ హయాంలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు న్యాయం జరిగిందన్నారు.

## 'సతీష్‌బాబు కృషి అభినందనీయం'

మాచర్ల, నవంబర్ 19 ప్రభాతవార్తః పల్నాడు ప్రాంతంలో చరిత్రను వెలుగులోకి తెస్తున్న రచయిత, పాత్రికేయుడు పావులూరి సతీష్‌బాబు కృషి అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా సతీష్ బాబును దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు.



ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సతీష బాబు రచనలు ఎంతో ఆదర్శనీయమన్నారు. ఆయన మాచర్ల శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయ చరిత్ర, తేరాల సిద్ధేశ్వరస్వామి ఆలయ చరిత్ర, మాచర్ల రామప్ప గుడి చరిత్ర వంటి పుస్తకాలను రచించి ప్రజల మన్ననలు పొందారన్నారు. అంతేకాకుండా వెల్దుర్తి మండలం గంగలకుంటలో క్రీ.పూ. 2వేల సంవత్స రాల నాటి మెన్హీర్లను సతీష్‌బాబు గుర్తించారన్నారు. అలాగే మాచర్ల మండలంలోని కొప్పునూరు వద్ద క్రీ.పూ. 3వేల సంవత్స రాల నాటి దుప్పి బొమ్మను ఓ కొండపై గుర్తించారన్నారు. ఇవి రెండు కూడా ఆదిమానవుల కాలం నాటివన్నారు. పల్నాడులో మరుగున పడ్డ చరిత్రను వెలుగులోకి తెస్తున్న సతీష్‌బాబు కృషి అసమాన్యం అంటూ ప్రశంసించారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు పోలిశెట్టి పుల్లారావు, కన్వీనర్ గాదె కిరీటిరెడ్డి, మాదిరాజు బాబు శ్రీనివాసరావు, షేక్ ఆయేషా సుల్తానా, షేక్ చినలాలుసాహెబ్, పాత్రికేయుడు ఉప్పుతోళ్ల రమేష్, గ్రంథాలయాధికారి ఫణిభూషణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

మాచర్ల, నవంబర్ 19 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం దేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ మాచర్ల నియోజకవర్గ



ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామ చంద్రారెడ్డి ఆధ్వర్యాన ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఇందిరాగాంధీ చేసిన సేవలను కొనియాడారు. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నాడు ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయకరణ చేస్తే నేడు బీజేపీ బ్యాంకుల ప్రైవేటీకరణ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. జమీందార్ రద్దు, పాకిస్తాన్ నుంచి బంగ్లాదేశ్ విముక్తిలో ఇందిరాగాంధీ ప్రధాన పాత్ర పోషించారన్నారు. ఇందిరాగాంధీని మహిళలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటి సభ్యుడు జీవీ సత్యనారాయణ, చిమటా వెంకటేశ్వర్లు, షేక్ బాబు, వంగపాటి నాగరాజు, రాగిడి ప్రతాప్‌బాబు, షకీర్ అలీ, కొమ్ము కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

గురజాల, నవంబర్ 19 ప్రభాత వార్తః చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో పట్టణంలోని చల్ల గుండ్ల గార్డెన్స్‌లో ఆదివారం పెదకాకాని శంకర కంటి వైద్య శాల, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యాన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వ హించారు. ఈ శిభిరాన్ని ప్రముఖ వైద్యులు మధుకరరెడ్డి ప్రారం భించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న 421 మందికి పరీక్షలు నిర్వహించి 220 మందికి కంటి శుక్లముల శస్త్ర చికిత్స లకు శంకర కంటి వైద్యశాలకు రిఫర్ చేశారు. శంకర కంటి వైద్యశాల వైద్య నిపుణులు సోనాలి బెహరా, దీక్షాగుప్తా, చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్, బండారు చిరంజీవి, చల్లగుండ్ల నాగేశ్వరరావు, అక్కినపల్లి సైదులు, గూడూరి జానకిరామ్, తన్నేటి బుజ్జిబాబు, సూదిరెడ్డి చిన లక్ష్మయ్య, చల్లగుండ్ల రామకృష్ణ, చల్లా శ్రీకాంత్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రామారావుకు 'యరపతినేని' నివాళి

గురజాల, నవంబర్ 19 ప్రభాత వార్తః మండలంలోని కొత్త అంబాపురం గ్రామానికి చెందిన పత్తి రామారావు హత్యకు గురవడంతో ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పట్టణం లోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు. విషయం తెలుసు కున్న గురజాల మాజీ శాసన సభ్యుడు



యరపతినేని శ్రీనివాస రావు ఆదివారం ఆసుపత్రికి చేరుకొని రామారావు భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. ముందుగా కొత్త అంబాపురంకు చేరుకొని రామారావు కుటుంబసభ్యులను పరామర్శించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ రామారావు హత్య కేసును నిష్పక్షపాతంగా విచారణ జరపాలని పోలీసులను కోరారు.

**పులిపాడు నేతలతో సమావేశం**

గురజాల పట్టణంలో యరపతినేని శ్రీనివాసరావు మండలంలోని పులిపాడు గ్రామ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం పనితీరు, ఓటరు వెరిఫికేషన్‌పై చర్చించారు. భవిష్యత్తు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తే ఒక్కో కుటుంబానికి ఎన్ని పథకాలు వర్తిస్తాయో ప్రతి ఇంటికి వెళ్లి వివరించి భవిష్యత్తు గ్యారంటి కార్డు ఇవ్వాలన్నారు. ఓటరు వెరిఫికేషన్‌లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత పులుకూరి కాంతారావు, మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల దుస్థితిపై తెదేపా-జనసేన నేతల నిరసన

గురజాల, నవంబర్ 19 ప్రభాతవార్తః గురజాల పట్టణంలో ఆదివారం టీడీపీ, జనసేన నేతలు గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేటి పేరిట నిరసన కార్యక్రమం నిర్వహించారు. రహదారిపైకి చేరుకొని తమ పార్టీల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కటికం అంకారావు మాట్లాడుతూ సొంత చెల్లి షర్మిల మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎవరైపా కావొచ్చు.. దొంగ మాత్రం కాకూడదని అని అన్నారని, రాష్ట్ర ప్రజలు ఇది గమనించాలని అన్నారు. తెలంగాణలో కేసీఆర్ సింగిల్ రోడ్డు ఉంటే ఆంధ్ర, డబుల్ రోడ్డు ఉంటే తెలంగాణ అని అన్నారని, అప్పుడే ఆంధ్ర పరువు పోయిందని ఎద్దేవా చేశారు. టీడీపీ, జనసేన అధికారంలోకి వస్తే రాష్ట్రంలో రహదారులు అభివృద్ధి చేస్తామన్నారు. టీడీపీ పట్టన కన్వీనర్ అడపా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ, జనసేన



పిలుపుమేరకు గుంతల రోడ్లపై నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో యరపతినేని శ్రీనివాసరావు గెలిపించుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి బడిదెల శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు నరసింహారావు, 18వ వార్డు కౌన్సి లర్ కల్యాణ్, పసుమర్తి మణి, టీడీపీ నేతలు శరమాల హనుమంతురావు, పోటు నాగేశ్వరరావు, అడపా మల్లయ్య, దావీదు, నజీమూన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో కష్టపడే వారికే పదవులు: వెంకట్రామిరెడ్డి

కారంపూడి, నవంబరు 19 ప్రభాతవార్త: పార్టీలో కష్టపడే వారికే పదవులు దక్కుతాయని వైకాపా రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. ఆదివారం నూతనంగా కారంపూడి మండల పరిషత్ ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన బొమ్మిన సావిత్రి అల్లయ్యలు వెంకట్రామిరెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడుతూ పనిచేసే వారికి పదవులు సముచిత స్థానం కలుగుతుందని, అలాంటి వారికి పదవులు కూడా దక్కుతాయని అన్నారు.



పార్టీ కోసం సావిత్రి అల్లయ్య తొలి నుండి కూడా నమ్ముకొని ఉన్నారని పార్టీ నిర్ణయం మేరకు వారికి అరుదైన పదవి దక్కుతుందని తెలిపారు. పార్టీ తీసుకునే ఏ నిర్ణయానికైనా కార్యకర్తలు కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాడిపర్తి పూర్ణయ్య, సచివాలయాల కన్వీనరు అల్లు వెంకటేశ్వరరెడ్డి, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొమ్మిన హనుమయ్య తదితరులు ఉన్నారు.

# గ్రంథాలయంలో మహిళా దినోత్సవం

దుర్గి, నవంబర్ 19, ప్రభాతవార్త : దుర్గిశాఖ గ్రంథాలయంలో ఆదివారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించి మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జయంతిని నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి గ్రంథాలయ సహాయ సంచాలకులు షేక్ పీర్ హమద్, గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.జాన్సిలక్ష్మీ శ్ర, స్థానిక గ్రంథాలయ అధికారి వేణుగోపిలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర భంగా విద్యార్థినులకు ముగ్గుల



పోటీలు నిర్వహించారు. జూనియర్ విభాగంలో దుర్గి జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థిని కె.వర్షిణి ప్రథమ స్థానంలో నిలవగా, ఎపిమోడల్ స్కూల్ విద్యార్థిని జి.గ్రీష్మకావ్య ద్వితీయస్థానాన్ని, ప్రగతి పబ్లిక్‌స్కూల్ విద్యార్థిని శ్రీలేఖ తృతీయ బహుమతిని సాధించారు. సీనియర్స్ విభాగంలో సెక్రెడ్‌హార్ట్ పబ్లిక్‌స్కూల్ విద్యార్థిని పి.నాగవైష్ణవి ప్రథమ బహుమతి, కెజిబివి పాఠశాల విద్యార్థిని ఆర్.స్నేహ ద్వితీయ బహుమతి, ఇదే పాఠశాలకు చెందిన పిహైమా తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. వార్షికోత్సవం ముగింపులో భాగంగా సోమవారం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం జరుగుతుందని గ్రంథాలయ అధికారి వేణుగోపి తెలిపారు.

# కొల్లిపరలో ఘనంగా శ్రీగంగానమ్మ కొలుపులు

కొల్లిపర,నవంబరు 19 ప్రభాతవార్త: తప్పెట్లు...మేళతాళాలు...టపాసులు మోత...కళాకారుల విన్యాసాలు మధ్య గ్రామబండిని ఊరేగిస్తూ..సంబరాలు చేసుకుంటూ అట్టహాసంగా...శ్రీగంగానమ్మ కొలుపులు కొల్లిపరలో ఘనంగా నిర్వహించారు.గ్రామం అంతా కలసికట్టుగా ఒకే త్రాటిపై నిలబడి కొలుపులను జరిపారు.సుమారు 112 సంవత్సరాల నుండి జరుపుకుంటున్న కొలుపులకు దూర ప్రాంతాలలో ఉన్న గ్రామస్తులు సైతం హాజరవటం విశేషం..తొలుత గ్రామంలో మదార్‌సాహెబ్ ప్రతిమ గుర్తుగా జెండాను ముస్లింలు గ్రామంలో ఊరేగింపుగా రామిరెడ్డి బొమ్మమ వద్దకు



తీసుకొచ్చారు.దీంతో హిందువులు అందరూ చుట్టలు,రొట్టెలు తీసుకొచ్చి తమ భక్తి భావం చాటారు.అనంతరం గ్రామ చివరలో ఉన్న పొలిమేర దగ్గర జెండా పాతారు.తరువాత మద్దిరావమ్మ బొమ్మను అత్యంత ఘనంగా గ్రామంలో ఊరేగిస్తూ తీసుకొచ్చి రామిరెడ్డి బొమ్మ వద్ద పురంలో ఉంచారు.దీంతో గ్రామమంతా మహిళలు అమ్మవారికి నైవేద్యం తీసుకొచ్చి మొక్కుబడి తీర్చుకున్నారు.నైవేద్యాలను పురస్కరించుకుని గ్రామంలో భీమవరపు వారి ముఠా తరపున గ్రామబండిని ఏర్పాటుచేసి గ్రామం అంతా ఊరేగింపు నిర్వహించారు.మద్దిరావమ్మ చుట్టూ తిప్పిన అనంతరం పసుపుబండ్లు తిప్పిన తరువాత భక్తులు తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు.అనంతరం రాత్రికి మద్దిరావమ్మను పొలిమేరల్లో పెట్టారు.రాత్రి 12 గంటల నుంచి ముత్యాలమ్మ,మారెమ్మ గ్రామ దేవతలకు ఘనంగా గ్రామ నడిబొడ్డున ఉంచి జాతర చేసారు.కొలుపులు సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.కొన్ని వేలమంది భక్తులు హాజరయి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు.ఎస్ఐ రవీంద్రరెడ్డి ఆద్వర్యంలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.వైసీపీ నాయకులు చెంచల రామిరెడ్డి,గుదిబండి శ్రీనివాసరెడ్డి,భీమవరపు రామిరెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన పసుపుబండి ఊరేగింపులో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కొలుపులు సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆర్‌టిసి బస్సులు రద్దీగా నడిచాయి.



గ్రామపెద్దలు అంతా ఐకమత్యంతో కొలుపులు ఘనంగా నిర్వహించటం చూస్తే కొల్లిపర గ్రామం ప్రక్క గ్రామాలకు ఆదర్శంగా నిలిచింది.

# 'సమాజ వికాసానికి గ్రంథాలయాలు తోడ్పాటు'

కొల్లిపర,నవంబర్ 19 ప్రభాతవార్త: సమాజ వికాసానికి గ్రంథాలయాలు తోడ్పడతాయని మున్నంగి లైబ్రరీయన్ బి.నాగసాంబశివనాయక్ అన్నారు.ఆదివారం మండల కేంద్రం కొల్లిపర గ్రామ శివారు ప్రాంతమైన గుదిబండివారిపాలెం,మున్నంగి,తూములూరు శాఖా గ్రంధాలయంలో 56 వ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్నాయి.ఈ సందర్భంగా మున్నంగిలో జరిగిన వారోత్సవాలలో లైబ్రరియన్ నాగసాంబశివనాయక్ మాట్లాడుతూ గ్రంథాలయాలు అందరూ వినియోగించుకోవాలన్నారు.లైబ్రరియన్ సుబ్బారావు మాట్లాడుతూ గ్రంథాలయాలు దేశ భవిష్యత్‌కు వర్తమాన ప్రగతికి,చారిత్రిక అంశాలు నిక్షిప్తమై ఉన్నాయన్నారు.విద్యార్థులు గ్రంథాలయాల ఆవశ్యకత గుర్తించాలని,పేద విద్యార్థులు గ్రంథాలయాల్లో పుస్తకాలు వినియోగించుకోవాలన్నారు.తూములూరు లైబ్రరీ వద్ద గ్రంథాలయాధికారి సత్యమ్మ మాట్లాడుతూ సమాజం మనుగడకు,దేశ భవిష్యత్తుకు గ్రంథాలయాలు అభివృద్ధి కూడా అవసరమన్నారు.మనిషికి ఒక పుస్తకం..ఊరికి ఒక గ్రంథాలయం అవసరమని తెలిపారు.అనంతరం విద్యార్థులకు కుర్చీలాట,కుందుళ్ళు,లెమన్ స్కూనింగ్,స్లో సైక్లింగ్ వంటి ఆటలు,ముగ్గుల పోటీలు నిర్వహించారు.అనంతరం ప్రగతి నివేదికలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో గుదిబండివారిపాలెం స్థలధాత భీమవరపు సీతారామిరెడ్డి,విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగన్‌పాలన అవినీతి మయం: వంగా సాంబిరెడ్డి

కొల్లిపర,నవంబరు 19 ప్రభాతవార్త: కాష్టంలో రహదారులపై గోతులు..చెరువులను తలపిస్తున్నాయని..రహదారులపై గోతులు కూడా పూడ్చలేని దుస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అన్నారు. ఆదివారం తెలుగు దేశం--జనసేన పార్టీల ఉమ్మడిగా చేపట్టిన గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది అనే పేరుతో ఉమ్మడి కార్యక్రమం అత్తోట,శివలూరు గ్రామాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ జగన్‌పాలన మొత్తం అవినీతిమయంగా మారిపోయిందంటూ ..నేతలు సైతం దోచుకోవటంలో నిమగ్నమైపోయారంటూ విమర్శించారు .నాలుగున్నర ఏళ్ళుగా నిర్వహణలేక రాష్ట్ర వ్యాప్తంగా ధ్వంసమైన రోడ్లను చూస్తూ వైసీపీ నాయకులు నిద్రపోయారంటూ ప్రజలు కష్టాలు గాలికి వదిలేసారన్నారు.ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందర్నారు.రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం సంక్షేమం మాటున దోపిడికి పాల్పడుతుందన్నారు.రాష్ట్రంలో అన్ని వర్గాల పేదలకు సామాజికంగా..ఆర్థికంగా న్యాయం చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.నిత్యావసర సరుకుల దరలు ఆకాన్నంటాయని..దీంతో పేద ప్రజలు బ్రతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.కార్యక్రమంలో మండల టీడీపీ అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి, గిరిబాబు,దాసరి నర్సయ్య,కొల్లి కోటిరెడ్డి,ఎటిఎం శ్రీను,విప్పల రమేష్‌రెడ్డి,గుమ్మడి సాయిభావన,గుమ్మడి సాయివాణి,వల్లభాపురం కిషోర్,దున్న ఆరుణారావు,బొట్టా శ్రీరాములురెడ్డి, టీడీపీ,జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బీమా అందజేసిన సంగండైరీ మేనేజర్



బెల్లంకొండ, నవంబర్ 19 ప్రభాతవార్త : నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన షేక్.మస్తాన్‌వలికి గంగిరెడ్డిపాలెం బిసి పాయింట్ సంఘం డైరీ మేనేజర్ శ్రీనివాసరావు ఇన్సూరెన్స్ చెక్కును ఆదివారం అందజేశారు. మస్తాన్‌వలి భార్య మహబూబ్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందింది. ఆమె నాగిరెడ్డిపాలెం సంగం డైరీ పాల కేంద్రంలో సభ్యురాలుగా ఉండటంతో ఆమె భర్తకు రూ.60 వేల విలువ చేసే చెక్కును నాగిరెడ్డిపాలెం సంగం డైరీ పాల కేంద్రం అధ్యక్షుడు సీతారామిరెడ్డి, రెంటపాళ్ళ బీసీ పాయింట్ సంగం డైరీ మేనేజర్ గోపి, సూపర్‌వైజర్లు సుధీర్, సాయి ఆధ్వర్యంలో గ్రామస్తులు బూతుకూరి తిరుపతిరెడ్డి, గోవిందరెడ్డి, శ్రీహరి, కిచ్చారెడ్డి, బద్దూరి వీరారెడ్డి అందజేశారు.

## జనసేన, టిడిపి ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్ కి దారేదీ?' కార్యక్రమం

క్రోసూరు, నవంబర్ 19 ప్రభాతవార్త : మండలంలోని దొడ్లేరు - హసానాబాద్ గ్రామాల మధ్యలో ఆదివారం తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు ఆంధ్రప్రదేశ్ కి దారేది కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆయా పార్టీల నాయకులు రోడ్లపై గుంటలను చూపుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గుడిపాడు బాషా, గాదె సూర్యనారాయణ, తోక వెంకట్రావు, మొగల్ జాను బడే, వల్లాల వెంకటేశ్వరరావు, సమీర్, దుద్దుల యోహాను, బండారు మైసూర్, నాగిరెడ్డి, కొమ్మినేని సతీష్, ముస్తఫా, జనసేన నాయకులు యర్రంశెట్టి రామకృష్ణ, కడియం శివ నాగేశ్వరరావు, శాఖమూరి శ్రీనివాస రావు, నాగ కోటి, శెట్టి వెంకట్రావు, కంభపు శివనాగేశ్వరరావు, గరట బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. కనీసం రహదారులను బాగు చేసే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. ఆంధ్రరాష్ట్రాన్ని గుంతల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని వారు ఎద్దేవ చేశారు. ఇతర రాష్ట్రాల వారు ఏపిలో రోడ్ల దుస్థితి గురించి ఎద్దేవ చేస్తున్నారని తెలిపారు. వాహనాలు నడిచే పరిస్థితి ఏపిలో లేదన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాను ఓడించాలని నాయకులు పిలుపునిచ్చారు.



# 'రహదారిపై హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి'

పెదకూరపాడు, నవంబర్ 19 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని పేరమ్మ వాగు సమీపంలో కాలచక్ర ప్రధాన రహదారిపై వాటర్ సప్లయ్ కోసం పెద్ద పెద్ద గోతులు తీశారని స్థానిక ప్రజలు తెలిపారు. రోడ్డుపై ప్రమాదపు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. వాహనాల రద్దీ అధికంగా ఉన్న సందర్భంగా ప్రమాదవశాత్తు గోతిలో పడే అవకాశం ఉందని ప్రజలు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో తీసిన గోతులను త్వరగా పూడ్చాలని కోరారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.



## మహిళా సాధికారతపై ప్రత్యేక అవగాహన

పెదకూరపాడు, నవంబర్ 19 ప్రభాతవార్త : శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో జెడ్పీ హైస్కూల్ నందు మహిళా దినోత్సవం సందర్భంగా దిశయాప్ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. మహిళా సాధికారత గురించి మహిళా పోలీస్ విమల విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు పలు రకాల సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ వాణి తదితరులు పాల్గొన్నారు.



## 'బొమ్మలు చూస్తూ అక్షరాలు నేర్చుకోండి'

పెదకూరపాడు, నవంబర్ 19 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఏడవ అంగన్‌వాడీ సెంటర్‌లో ఫ్రీ స్కూల్ విద్యార్థులకు బొమ్మలు చూపిస్తూ అక్షరాలు పలికేలా అంగన్‌వాడీ కార్యకర్త స్రవంతి విద్యార్థులతో పలికించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీ పాఠశాలల్లో చిన్నారులకు పాలు, గుడ్డు, బలమైన ఆహారం అందించడం జరుగుతుందని ఆమె అన్నారు. గర్భిణీలు, బాలింతలకు పౌష్టి కాహారం అందిస్తున్నామని ఆమె తెలిపారు. అంగన్‌వాడీ పాఠశాలల్లో 01 నుండి 03 వరకు ఫ్రీ పాఠశాల ఉంటుందన్నారు.



## 21న తెదేపా బిసి సెల్ సమావేశం

పెదకూరపాడు, నవంబర్ 19 ప్రభాతవార్త : టిడిపి బిసి సెల్ ఆధ్వర్యంలో ఈ నెల 21వతేదీ మంగళవారం బిసి సంఘాలు కలిసికట్టుగా జరుగుతున్న సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని బిసి సంఘ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని టిడిపి శాలివాహన సాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు మోదుగుల చంద్రశేఖర్ అన్నారు. ఈ సమావేశంలో బీసీల మీద జరుగుతున్న దాడుల గురించి, రానున్న ఎన్నికల్లో మన బీసీల పాత్ర గురించి చర్చించడం జరుగుతుంది. పల్నాడు జిల్లాలోని బీసీ నాయకులు అందరూ పాల్గొనాలని కోరారు. నరసరావుపేటలోని జమిందార్ ఫంక్షన్ హాల్లో జరుగుతుందని తెలియజేశారు.



## 'మహిళల అభ్యున్నతికి ఇందిరాగాంధీ కృషి'

బాపట్ల.నవంబర్19, ప్రభాతవార్త: భారత దేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అశయాలను నేటి పాలకులు అదర్శంగా తీసుకోవాలని బాపట్ల జిల్లా కా ంగ్రెస్‌పార్టీమైనార్టీ అధ్యక్షులు రాజేష్ పఠాన్ ఇందిరాగాంధీ 106జయంతి సందర్భంగా రైలుపేట 8వ వార్డు వద్దగల ఇందిరాగాందీ విగ్రహానికి అదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ తోలి మహిళా ప్రధానిగా దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని అన్నారు.మహిళల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన వ్యక్త ఇందిరాగాందీ అని అన్నారు. భారత దేశాన్ని అబివృద్ధి విషయంలో అగ్రస్థానంలో నిలిపిన నాయకురాలు అనిఅన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పధకాలను ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు.బ్యాంకులను జాతీయకరణం చేసి గోప్ప నిర్ణయం తీసుకున్నారన్నారు.అమె చేసిన సేవలు నేటికి మరవలేమన్నారు,రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా భారతదేశానికి ప్రధాన మంత్రిగా రాహుల్ గాంధీని కూర్చోపెట్టడం ఖాయమన్నారు. ఇంతటి గొప్ప వ్యక్తులు పరిపాలించిన ఈ కా ంగ్రెస్ పార్టీలో పనిచేయడం ఎంతో అనందంగా ఉందన్నారు. కా ంగ్రెస్‌పార్టీని బలోపేతానికి అహర్నిశలు కృషి చేసి పార్టీకి పూర్వవైభవం ఏర్పడే విధంగా అడుగులు వేస్తామన్నారు. పార్టీ మాజి కౌన్సిలర్ బక్కా రోశయ్య,దోనెపూడి రవి,దండు రేణుక, పాల్గొన్నారు.



## వివాహ వేడుకలకు హాజరైన 'కోనా' దంపతులు

కర్లపాలెం,నవంబర్19,ప్రభాతవార్త : కర్లపాలెం మండలం పేరలి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు అక్కల అర్జున్‌రెడ్డి వివాహావేడుకల్లో బాపట్ల శాసన సభ్యులు కోనా రఘుపతి దపంతులు అదివారం పాల్గొని నూతన దంపతులను అశీర్వదించారు.ఈ సందర్భంగా కో నా రఘుపతి మాట్లాడుతూ అర్జున్‌రెడ్డి వైసిపిలో కీలక నాయకులుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూన్నాడన్నారు. వివాహ వేడుకల్లో కోనా రఘుపతితో పాటు స్థానిక పార్టీ నాయకులు జడ్పీటీసి వేణుగోపాల్‌రెడ్డి,మండల వైసిపి కన్వీనర్ ఏడుకొండలు ,జేఎసి కన్వీనర్ వెంకటేశ్వరెడ్డి,సర్పంచ్ అదాము కార్యవర్గ సభ్యులు అట్ల నాగేశ్వరెడ్డి,మండల పరిషత్ ఉపాధ్యక్షులు సుబ్బారావు,వైసిపి నాయకులు సత్యనారాయణరెడ్డి,మండలపార్టీ అద్యక్షులు కోకి రాఘవరెడ్డి,లు పాల్గొని నూతన దంపతులను దీవించి శుభాకాంక్షలు తెలియజేసారు.



## నేడు సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

సత్తెనపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో సోమవారం సిసిఐ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు ప్రారంభించనున్నారు. కావున రైతులు, రైతు కూలీలు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెండెం బాబురావు కోరారు.

## ఘనంగా కావూరి సాంబశివరావు జన్మదిన వేడుక



సత్తెనపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త : విజయవాడ అయాన కన్వర్షన్ ఫంక్షన్ హాలులో ఆదివారం జరిగిన మాజీ కేంద్రమంత్రి కావూరి సాంబశివరావుకు జన్మదిన వేడుకల్లో సత్తెనపల్లి టిడిపి ఇన్‌చార్జి, మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ సాంబశివరావుకు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. సాంబశివరావు ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు. అనంతరం సాంబశివరావును కన్నా దుశ్శాలువాతో సత్కరించారు.

# 'ఆంధ్రప్రదేశ్‌కు దారేదీ?' కార్యక్రమం

సత్తెనపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త : ముప్పాళ్ల మండలంలోని దమ్మాలపాడు గ్రామంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్‌కు దారేది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జనసేన నాయకులు గుంతలు పడిన రోడ్డుపై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ఏపిలో రోడ్లపై తిరిగే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రం అంతటా గుంతలమయంగా మారిందన్నారు. గుంతల వలన అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు గుంటలలో మట్టి పోసి గుంటలను పూడ్చారు.



# జగన్‌ను ఓడించడం ఎవరితరం కాదు : మంత్రి 'అంబటి'

సత్తెనపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త : జగన్‌ను ఓడించడం ఎవరితరం కాదని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం వైకాపా కార్యాలయంలో నియోజకవర్గస్థాయి సచివాలయ కన్వీనర్ల, గృహసారథుల ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ ఒక రాజకీయ పార్టీ ఇంకో పార్టీకి మద్దతు ఇవ్వాలంటే సహేతుక కారణాలుండాలన్నారు. చంద్రబాబునాయుడు గత ఎన్నికల ముందు డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి ఇస్తానని ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి గద్దె నెక్కాడన్నారు. అధికారం చేపట్టాక హామీలను విస్మరించి ప్రజలను వంచన చేశాడని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే హామీలను అమలు చేయడం మొదలుపెట్టారన్నారు. జగన్ 98 శాతం హామీలను అమలు చేసి చరిత్రలో నిలిచిపోయారన్నారు. వైకాపాకు బలమైన వ్యవస్థ ఉందన్నారు. వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో ఏ రాజకీయ పార్టీకి లేనంత పటిష్టమైన యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మనకు అందించాడని వివరించారు. రానున్న నాలుగు నెలల్లో మీరందరూ క్రియాశీలకంగా పని చేసి పార్టీని గెలిపించాలని కోరారు. సంస్కరణలు, సంక్షేమంతో పాటు బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని ముఖ్యమంత్రి జగన్ చేరువ చేశారని గుర్తు చేశారు. ఈ నెల 27వతేదీన సత్తెనపల్లిలో సామాజిక సాధికార బస్సుయాత్ర జరుగుతుందన్నారు. వెన్నాదేవి వద్ద నుండి పాదయాత్ర ప్రారంభమై తాలూకా సెంటర్‌లో బహిరంగ సభ జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.




## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి

సత్తెనపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త : భారతదేశపు మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో ఉన్న ఆమె విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్‌పాల్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ తాను ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో ఎన్నో సంస్కరణలు చేపట్టి భారతదేశ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఎన్నో సంస్కరణలు చేపట్టి బ్యాంక్‌ల జాతీయకరణ, రాజభరణాల రద్దు చేయడం దావ్రా దేశంలోని ప్రజలందరూ సమానమే అని నిరూపించారన్నారు. కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి మాదంశెట్టి వేదాద్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్.చాంద్‌బాషా, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మయ్య, టి.రామకృష్ణ, సేవాదళ్ నాయకులు సిద్దల మోహన్‌రావు, మంగళపురి శంకర్, జెట్టి శేఖర్, మైనార్టీ నాయకులు ఎస్కే సుభాని, షేక్.హైదరాలి, జెట్టి శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# 'ప్రయాణం చేయాలంటే నరకయాతన'

బాపట్ల,నవంబర్19,ప్రభాతవార్త : వైసిపి ప్రభుత్వంలో రోడ్ల వ్యవస్థ అడుగుకోగుంత,గజానికో గొయ్యి లాగా ఉందని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. తెలుగుదేశం,జనసేన పార్టీలు ఇచ్చిన పిలుపు మేరకు గుంతల అ ంధ్రప్రదేశ్ కు దారేది కార్యక్రమాన్ని పిట్టలవానిపాలెం మండలం చందోలు వచ్చే రహదారిలో పోన్నూరునుంచి చందోలు వచ్చే రహదారిలో టిడిపి.జనసేన పార్టీ నాయకులు ఉమ్మడిగా నిరసన కార్యక్రమాన్ని అదివారం



నిర్వహించారు.ఈ సందర్భంగా వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ చందోలు9 నుంచి పొన్నూరు వెళ్లే రహదారిఅధ్వానంగా మార టంతో పాటు ప్రమాదాలు జరిగే అనేక మంది మృతి చెందుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం మరచి దోచుకోవడం మొదలు పెట్టారన్నారు. వైసిపి ప్రభుత్వ ఇదేళ్ళ పాలనలో ఏ ఒక్క రోడ్డు కూడా వేయలేదన్నారు. మొన్న వైసిపి సామాజిక బస్సు యాత్ర సంగుపాలెం కోడూరునుంచి చందోలు మీదుగా జరిగినప్పుడు అ బస్సులోని వైసిపి నాయకులు రోడ్డు మేము బాగు చేస్తాము,మరమత్తులు చేయిస్తామని కనీసం చెప్పకపోవడం ఎంతో బాధకరం అన్నారు. జనసేన పార్టీ కో ఆర్డినేటర్ నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ వర్షాలు పడితే ఏది చెరువో,ఎది రోడ్డో తెలియని దుస్తితి ఉందన్నారు. గుంతలతోకూడి న రోడ్ల వలన అటో డ్రైవర్‌లు కష్టపడి సంపాదించిన డబ్బు అటో మరమత్తుకే సరిపోతుందన్నారు. ఒక దేశం ఒక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఇన్ఫ్రాస్టక్చర్ అనేది చాలా ముఖ్యమన్నారు. అందులో రోడ్డు ట్రాన్స్‌ఫోర్టేషన్ అనేది మరీ ముఖ్యమన్నారు. అందువలన వైసిపి కి ఇంకా మిగిలింది కొద్దిరోజుఏలని గుర్తు చేస్తూ రాబోయేది మా ప్రభుత్వం ,మన తెలుగుదేశంమరియు జనసేన సంకీర్ణ ప్రభుత్వం అని అన్నారు. ఈకార్యక్రమంలో దాదా ,కలాం అన్సారి,మలిశెట్టి గోపి,మెండు కిషోర్,నక్కల వెంకటస్వామి,బోయిన వెంకటస్వామి,మంతెన వెంకటరామరాజు,బుద్దకూరి విజయ,మంతెన సత్యంరాజు,కాగిత రమేష్,నక్కల అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# 'కోట బొమ్మాళి పిఎస్' సెన్సార్ కంప్లీట్: 24న గ్రాండ్‌గా రిలీజ్

రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్‌లో తేజ మార్ని దర్శకత్వంలో తెరకెక్కినచిత్రం కోటబొమ్మాళి పిఎస్.. శ్రీకాంత్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రాన్ని గీతా ఆర్ట్స్2 బ్యానర్‌పై బన్నీవాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుంది.



నవం బర్24న గ్రాండ్‌గా రిలీజ్‌కు ముస్తాబైంది.. ఈసినిమాకు సెన్సార్ యుబైఎ సర్టిఫికెట్ అందించింది.. ఉత్కంఠ కలిగించే కథనంతో వస్తున్న ఈసినిమాను తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నందుకు యూనిట్‌ను అభినందించారు. ఇప్పటి వరకు ఈసినిమాకు సంబం ధించి విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై భారీగా అంచనాలను పెంచేసింది.. సెన్సార్ అధికారులు కూడా సినిమాపై ప్రశంసలు కురిపించటంతో యూనిట్



సినిమా సక్సెస్‌పై ధీమాగా ఉంది.. ఎన్నికల సీజన్ నడస్తుండటం, ఇందులో అందుకు సంబంధించిన పాయింట్ ఉండటం సినిమాకు మరింత ప్లస్ అవుతుందని యూనిట్ భావిస్తోంది.. టీజర్, పాటలు కూడ అదే నిరూపించాయి.. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈచిత్రాన్ని నవంబర్ 24న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నామని, ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌ను ఈసినిమా ఇస్తుందని మేకర్స్ తెలిపారు.




లేటెస్ట్ ఫోటో షూట్ శ్రద్ధాదాస్

# 'స్పార్క్' సక్సెస్‌లో భాగమైన ప్రతిఒక్కరికీ థాంక్స్: హీరో విక్రాంత్

విక్రాంత్, మెహరీన్, రుక్సర్ థిల్లాన్ హీరో, హీరోయిన్లుగా రూపొందిన చిత్రం స్పార్క్ లైఫ్.. విక్రాంత్ హీరోగా నటిసూనత దర్శకత్వం వహించటమే కాకుండా ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే అందించారు. గురు సోమసుందరం ఈచిత్రంలో విలన్‌గా నటించారు. ఇంకా ఈ మూవీలో నాజర్. సుహాసిని మణిరత్నం, వెన్నెల కిశోర్, సత్య, బ్రహ్మాజీ, శ్రీకాంత్ అయ్యంగార్ , అన్నపూర్ణమ్మ, చమ్మక్ చంద్ర, రాజా రవీంద్ర తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నవంబర్17న స్పార్క్ మూవీ విడుదలైంది.



ఈసందర్భంగా హీరో విక్రాంత్ మాట్లాడుతూ, మా మూవీ థియేటర్లలో విడుదలైందని, మంచి స్పందన వస్తోందన్నారు.. సంధ్య థియేటర్‌లో ఆడియెన్స్‌తో కలిసి సినిమాను చూశానని తెలిపారు. సినిమాలో సాంగ్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, పెర్ఫామెన్స్‌లు ,యాక్షన్ సీక్వెన్సులు అన్నీ నచ్చుతున్నాయని తెలిపారు. సినిమా చూసిన వాందరూ పాజిటివ్‌గా స్పందిస్తున్నారని, యూనిట్‌ను అభినందిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా సెకండాఫ్‌లో చివరి 20 నిముషాలకు మంచి స్పందన వస్తోందని వెల్లడించారు..సుహాసిని గారు , గురు సోమసుందరం గార క్యారెక్టర్లలో ఉండే ట్విస్టులను ఊహించలేకపోతున్నారని, కంప్లీట్ ఎంటర్‌టైనర్ అన్నారు అన్ని ఎలిమెంట్స్‌తో కంప్లీట్‌గా మూవీగా స్పార్క్ మెప్పిస్తుందని తెలిపారు. హేషం వండర్‌ఫుల్ సంగీతం బిజిఎం ఇచ్చారన్నారు.. వీటిపై ఆడియెన్స్ పాజిటివ్‌గా రియాక్ట్ అవుతున్నారని వెల్లడించారు. మా స్పార్క్ మూవీ సక్సెస్‌లో భాగమైన ప్రతిఒక్కరికీ థాంక్స్ అని అన్నారు. హీరోయిన్ రుక్సర్ థిల్లాన్ మాట్లాడుతూ,హీరో విక్రాంత్‌కు అభినందనలు అని అన్నారు. ఇదొక మంచి ఎక్స్‌పెరిమెంట్ మూవీ అన్నారు. ఆయన హీరోగా నటిస్తూనే సినిమాను డైరెక్టు చేశారన్నారు. ఆయన ఈ రోల్స్‌ను సమర్ధవంతంగా నిర్వహించారని అన్నారు.


# 'అన్వేషణ' గుర్తొచ్చింది: 'మంగళవారం' సక్సెస్‌మీట్‌లో దిల్‌రాజు



యువ దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన సినిమా మంగళవారం.. పాయల్‌రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో నటించారు. ఈచిత్రానికి అజయ్ భూపతి ఎ క్రియేటివ్ వర్క్స్ నిర్మాణ భాగస్వామి. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ కలిసి నిర్మించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, రవీంద్ర విజయ్, అజయ్‌ఘోష్, శ్రీతేజ్, శ్రవణ్‌రెడ్డి సినిమాలోప్రధాన తారాగణం. నవంబర్ 17న తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదలైంది.. సినిమాకు బ్లాక్‌బస్టర్ టాక్ లభించింది. మంచి వసూళ్లు వస్తున్నాయి. ఈనేపథ్యంలో తాజాగా సక్సెస్‌మీట్ నిర్వహించారు.. అగ్ర నిర్మాత చిత్రాన్ని నైజాంలో పంపిణీ చేసిన దిల్‌రాజుమాట్లాడుతూ, ఆర్ఎక్స్ 100 చూసినపుడు అజయ్ భూపతి భలేచేశాడని అన్పించిందన్నారు.. అపుడు కొత్త వాళ్లతో ఒక అద్భుతమైన సక్సెస్ అందుకున్నాడని అన్నారు. ఆర్ఎక్స్ 100తోపేరు తెచ్చుకున్నాడని అన్నారు. రెండోసినిమా మహాసముద్రం, మూడో సినిమా మంగళవారం సినిమాచేశాడన్నారు.. నాకు ఆసక్తిగా అన్పించిందని తెలిపారు. మొదట్లో ఈకథ వినగానే వంశీగారి అన్వేషణ గుర్తొచ్చిందన్నారు. కథ నచ్చటంతో నైజాం పంపిణీకి తీసుకున్నా నని తెలిపారు. సెకండాఫ్ ఫస్ట్ 20 నిముషాలు వావ్ అన్పించాడని అన్నారు. ఈసినిమా సక్సెస్ క్రెడిట్‌నుదర్శకుడికి ఇవ్వాలన్నారు.. కొత్తవాళ్లతో, కొత్త నిరానమతలతో సినిమా చేయటం అంత ఈజీ కాదన్నారు.. కథ విన్నపుడు సినిమా చూసినపుడు ఏం ఫీల్ అయ్యానో, ఇపుడు ప్రేక్షకులు చెప్పినపుడు కూడ అంతే ఫీలయ్యా నని అన్నారు. తొలిసినిమాతో సక్సెస్ అందుకున్న నిర్మాత స్వాతిగారికి కంగ్రాట్స్ అంటూ పేర్కొన్నారు. ఈసినిమా ఇంకా పెద్ద సినిమా అవుతుందని అన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడ అజయ్‌భూపతి, నిర్మాత స్వాతిరెడ్డి గునుపాటి, నిర్మాత ఎం. సురేష్ వర్మ, పాయల్ రాజ్‌పుత్, సినిమాటోగ్రాఫర్ దాశరధి శివేంద్ర తదితరులు మాట్లాడారు. నటుడు లక్ష్మణ్, శ్రీతేజ్, శ్రవణ్‌రెడ్డి, చైతన్య కృష్ణతోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# కార్తీక్ రాజు 'హస్తినాపురం' ప్రారంభం

యంగ్ హీరో కార్తీక్ రాజు ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.. అధర్వ రిలీజ్‌కు సిద్ధంగా ఉండగానే, మరో చిత్రాన్ని పట్టాలెక్కించారు.. అధర్వ ప్రమోషన్స్ చేస్తూకొత్త ప్రాజెక్టులతో బిజీ అవుతున్నారు.. కాసు క్రియేషన్స్ బ్యానర్‌పై కాసు రమేష్ నిర్మిస్తున్న హస్తినాపురం అనేచిత్రంలో కార్తీక్ రాజు నటిస్తున్నారు.. ఈ చిత్రానికి రాజా గంద్రోతు దర్శకత్వం వహిస్తున్నారు. ఈమూవీ తాజాగా పూజాకార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంబమైంది.. ఫిల్మ్‌నగర్ దైవసన్నిధానంలో ఈ మూవీని ప్రారంభించారు. తొలి సన్నివేశానికి భీమనేని శ్రీనివాసరావు క్లాప్ ఇచ్చారు.. ప్రముఖ నిర్మాత వంశీ నందిపాటి కెమెరా స్విచ్చాన్ చేశారు. ప్రముఖ దర్శకుడు విఎన్ ఆదితన స్క్రిప్టును అందించారు.. ఈమూవీ ప్రారంభోత్సవంలో దర్శక, నిర్మాతలు హీరో మాట్లాడారు.. తమ ఆనందాన్ని పంచుకున్నారు.. నిర్మాత కాసు మహేష్ మాట్లాడుతూ, కార్తీక్‌రాజు వద్ద మేకప్ మేన్, మేనేజర్‌గా ఉండేవాడినని, ఆయన నన్నునిర్మాతగా చేశారన్నారు.. మా డైరెక్టర్ రాజు వివి వినాయక్ వద్ద అసిస్టెంట్‌గా పనిచేశారన్నారు. కథలో దమ్ముంది కాబట్టి నిర్మిస్తున్నామని




తెలిపారు.. మా చిత్రాన్ని ఆదరించాలని కోరుతున్నానని అన్నారు.. దర్శకుడు భీమనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ,. కార్తీక్‌రాజు , నిషా హీరోహీరోయిన్లు అన్నారు. రాజా అనే వ్యక్తి దర్శకుడిగా పరిచయంకాబోతున్నారని తెలిపారు. వివి వినాయక్ వద్ద రాజా అసిస్టెంట్‌గా పనిచేశారని, మా కౌసల్యా కృష్ణమూర్తితో కార్తీక్ రాజుకు మంచి పేరు వచ్చిందన్నారు. అధర్వ కూడ బాగుంటుందని తెలిపారు. ఈచిత్రం కూడా పెద్దహిట్ అవ్వాలని కోరుకుంటున్నానని తెలిపారు. విఎన్ ఆదిత్య మాట్లాడుతూ, కౌసల్యా కృష్ణమూర్తి చూసి కార్తీక్‌రాజుతో ఓ లవ్‌స్టోరీని చేశానని, అది నెక్ట్స్ వాలెంటైన్స్‌డేకు రాబోతోందని తెలిపారు. అధర్వతో కార్తీక్‌రాజు ఇమేజ్ మారబోతోందని తెలిపారు ఈమూవీ కూడా పెద్దహిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో కార్తీక్ రాజు మాట్లాడుతూ హస్తినాపురం కొత్త పాయింట్‌తో రాబోతోందని తెలిపారు. రెగ్యులర్ చిత్రంగా ఉండదని తెలిపారు. మా డైరెక్టర్ అద్భుతంగా కథ రాసుకున్నారని పేర్కొన్నారు. మా చిత్రాన్ని అందరూ ఆదరిస్తారని కోరుకుంటున్నామని తెలిపారు. .సంగీత దర్శకుడు అనుదీప్, రాజా గంద్రోతు, హీరోయిన్ నిషాతదితరులు మాట్లాడారు.

# శ్రీవిష్ణుచే 'ది ట్రయల్' ట్రైలర్ లాంచ్



స్పందన పల్లి, యుగ్‌రామ్, వంశీ కోటు లీడ్ రోల్స్‌లో నటిస్తున్న చిత్రం ది ట్రయల్.. ఈ సినిమాను ఎస్ఎస్ ఫిలింస్, కామన్ మ్యాన్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తు న్నాయి.. ది ట్రయల్ చిత్రాన్నిటాలీవుడ్ ఫస్ట్ ఇంటరాగేటివ్‌ఫిల్మ్‌గా దర్శకుడు రామ్ గన్ని రూపొం దించారు.. స్మృతి సాగి, శ్రీనివాస నాయుడు కిల్లాడ నిర్మించారు. సుదర్శన్‌రెడ్డి కోప్రొడ్యూసర్‌గా వ్యహరించారు.. ఇప్పటి దాకా తెలుగు తెరపై చూడని కంప్లీట్ ఇంటరాగేటివ్ కథతో ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్న ది ట్రయల్ సినిమాను ఈనెల 24న థియేటర్ల ద్వారా గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నారు. తాజాగా ట్రైలర్‌ను హీరో శ్రీవిష్ణు విడుదల చేశారు.. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడారు.. ది ట్రయల్ మూవీ ట్రైలర్‌నుచూశానని, చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు. ఎంగేజింగ్‌గా ఉందన్నారు. థ్రిల్లర్ జానర్



సినిమా అన్నారు.. డైరెక్టర్ రామ్ బాగా కథను డీల్ చేశారని ట్రైలర్‌తో తెలుస్తోందని తెలిపారు. ఈనెల 24న థియేటర్లలోకి వస్తోందని, ది ట్రయల్ మీ అందరికీ తప్పకుండా నచ్చుతుందని ఆశిస్తున్నాని అన్నారు.. టీంకు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నానని తెలిపారు. ట్రైలర్ ఆద్యంతం ఆసక్తి కల్గించింది. అంతేకాదు దీంతో ఏర్పడిన క్యూరియాసిటీ థియేటర్స్‌కు ప్రేక్షకుల్ని రప్పిస్తుందని టీం ఆశిస్తోంది.

**ఫుల్ మాస్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెంబర్ 1గా రూపొందిన చిత్రం సౌండ్ పార్టీ. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. జయశంకర్ సమర్పణలో,సంజయ్ శేరి దర్శకత్వం వహించారు. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. ఇప్పటికే విడుదలైన టీజర్, సాంగ్స్ అంచనాలు పెంచిన ఈచిత్రం వరల్డ్‌వైడ్‌గా ఈనెల 24న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర హీరోయిన్ హ్రితిక శ్రీనివాస్ మీడియాతో మాట్లాడింది.. ఆమె మాటల్లోనే...**

## నా పాత్ర క్రికెట్ టీంలో ధోనీ లా ఉంటుంది

సీనియర్ నటి ఆమని మా అత్త కావటంతో చిన్నప్పటి నుంచి సినిమాలపై ఆసక్తి ఉండేది.. చైల్డ్ ఆర్టిస్టుగా కొన్ని సినిమాల్లో కూడ నటించాను. హీరోయిన్‌గా తెలుగులో నాకు ఇది రెండో సినిమా... అల్లంత దూరాన సినిమా తర్వాత నటించిన చిత్రమిది.. సంజయ్‌గారు కథ చెప్పినపుడు ఎక్సయిటింగ్‌గా ఫీలయ్యాను. ఇది ఒక కంప్లీట్ ఫన్ ఎంటర్‌టైనర్... కామెడీతోపాటు కంటెంట్ కూడ ఉంది.. ప్రేక్షకులు కచ్చితంగా ఎంటర్‌టైన్ అవుతారని నమ్మకం ఉంది.. ఇందులో నేను సిరి అనే పాత్రలో



నటంచాను. సిరి చాలా తెలివైన అమ్మాయి.. నా పాత్ర సినిమాలో చాలా ఇంపార్టెంట్‌గా ఉంటుంది.. క్రికెట్ టీంలో ధోనీలా నా పాత్ర ఉంటుందని డైరెక్టర్ అం టుంటారు.. సినిమా క్లైమాక్స్ లో ఎవరూ ఊహించని ట్విస్ట్ ఇస్తాను.. లాస్ట్‌లో వచ్చి ధోనీ ఎలా సిక్స్‌లు కొడతారో, అలా నా పాత్ర ఉంటుందని, అలా అంటారు.. సీరియస్ క్యారెక్టర్ అయినా సిచ్యువేషన్ మాత్రం చాలా కామెడీగా ఉంటుంది,. నారియల్ లైఫ్‌కి రిలేటబుల్‌గా ఈ పాత్ర ఉంటుంది.. అమాయకులైన తండ్రి కొడుకులు ఈజీ మనీ కోసం ఎలాంటి పనులు చేస్తారనేది ఈసినిమా మెయిన్ కాన్సెప్ట్.. ఈ పాయింట్‌నే చాలా ఫన్నీగా దర్శకులు చూపించారు.. ఇందులో బిట్ కాయిన్ గురించి కూడ ఉంటుంది.. అది చాలా ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తుంది.. బిట్ కాయిన్ వాల్యూని చూపించారు.. సన్నీకి టెలివిజన్‌లో చాలా ఎక్స్‌పీరియన్స్ ఉంది.. బిగ్‌బాస్‌లో ప్రేక్షకులు తనని ఎలా చూశారో సెట్‌లోనూ ఆయన అలాగే ఉంటారు. చాలా జెన్యూన్‌గా ఓపెన్‌గా ఉంటారు. సౌండ్‌పార్టీ టైటిల్‌కు కరెక్ట్ ఎగ్జాంపుల్‌గా నటించారు.. సెట్‌లో సన్నీ చాలా సపోర్ట్ చేశారు. తెలుగులో మాట్లాడేటపుడు కొన్నిపదాలు రాకపోతే ఆయనే నేర్పించారు.. ఇందులో సిచ్యువేషన్‌కి తగ్గట్టుగా వచ్చే రెండు పాటలు మాత్రమే ఉంటాయి. ఈ బ్యానర్‌లో వర్క్‌చేయటం చాలా హ్యాపీగా ఉంది.. ఇక ఎక్స్‌పెరిమెంట్స్ సినిమాలు చేయాలని ఉంది.. తెలుగులోనాకు నచ్చిన హీరోయిన్ సాయిపల్లవి.. ఆమె చేసే రోల్స్ లాంటివి చేయాలని ఉంటుంది.. హీరోల విషయంలో నాని అంటే నాకిష్టం.

# 'యానిమల్' నుంచి 'అర్జన్ వైలీ' గీతం

రణ్‌బీర్‌కపూర్, సందీప్‌రెడ్డి వంగా మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా ఎంటర్‌టైనర్ 'యానిమల్'.. చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌తో సెన్సేషన్ సృష్టిస్తోంది. ఇప్పటికే విడుదలైన అమ్మాయి.., నే వేరే... నాన్న నువ్వు నా ప్రాణం. . పాటలు నేషనల్‌వైడ్‌గా ట్రెండ్ అవుతూ ప్రశంసలు అందుకున్నాయి.. తాజాగా యానిమల్ చిత్రం నుంచి అర్జన్ వైలీ.. ట్రాక్‌ను విడుదల చేశారు.. ఈ పాట హీరో రోల్‌కి సంబంధించిన జర్నీని ఒక ఇంటెన్స్ గ్లింప్స్‌గా ప్రజెంట్ చేస్తూ అంచనాలు మరింతగా పెంచింది.. భూపిందర్ బబ్బల్ కమాండింగ్ వాయిస్, లిరిక్స్ మనన్ భరద్వాజ్ అద్భుతమైన కంపో జిషన్‌తో వెర్సటైల్ యాక్టర్ రణబీర్ కపూర్ పాత్ర జర్నీలో ఈట్రాక్ చాలా కీలకంగా ఉంది.. అర్జన్ వైలీ రణబీర్ కపూర్ పాత్ర కాంప్లెక్స్ లేయర్స్‌ను ప్రతిబింభించేలా పవర్‌ఫుల్ లిరికల్ జర్నీ. ఈ ట్రాక్ యానిమల్ సారాం శాన్ని తెలియజేస్తోంది.. ఇది రణబీర్ కపూర్‌కు లైఫ్‌టైమ్‌రోల్‌గా ప్రామిస్ చేస్తోంది. ఈ లేటెస్ట్ ట్రాక్ సినిమాపై ప్రేక్షకుల్లో



మరింత ఆసక్తి పెంచింది.. రణబీర్ కపూర్‌తోపాటు బాబీడియోల్, రష్మిక మందన్న, అనిల్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.. భూషణ్ కుమార్, కృష్ణ కుమార్, టి-సిరీస్, మురాద్ ఖేతాని సినీ 1 స్టూడియోస్, ప్రణయ్‌రెడ్డి, వంగా భద్రకాళి పిక్చర్స్ యానిమల్ చిత్రాన్ని నిర్మించాయి.. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించారు. ప్రేక్షకులకు గొప్ప థ్రిల్ రైడ్‌ను అందించే ఈక్రైమ్ డ్రామా డిసెంబర్ 1న గ్రాండ్‌గా విడుదల కాబోతోంది.

# బందీల విడుదలపై హమాస్-ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం?



**జెరూసలేం, నవంబరు 19:** గాజాలో తాత్కాలిక కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించినట్లు 'ది వాషింగ్టన్ పోస్టు' కథనం ప్రచురించింది. ఈ సమయంలో బందీలను విడుదల చేసేందుకు హమాస్-ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం కుదిరినట్లు పేర్కొంది. హమాస్‌ను పూర్తిగా అంతమొందించడమే లక్ష్యంగా పెట్టుకున్న ఇజ్రాయెల్ గాజాపై విరుచుకుపడుతోంది. ఈ దాడుల కారణంగా అక్కడి ప్రజల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. హమాస్ చేతిలో బందీలను విడిపించేందుకు ఇజ్రాయెల్ తీవ్రంగా యత్నిస్తోంది. ఈ క్రమంలోనే కీలక పరిణామం చోటుచేసు కొంటున్నట్లు అమెరికా పత్రికలు చెబుతున్నాయి. కాల్పులవిరమణకు హమాస్-ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం కుదిరినట్లు 'ది వాషింగ్టన్ పోస్టు' కథనం ప్రచురించింది.
తమ వద్ద బందీలుగా ఉన్న అమెరికా పౌరులుసహా 50 మందిని దశలవారీగా విడుదల చేసేందుకు హమాస్ అంగీకరించినట్లు ఆ పత్రిక పేర్కొంది. దీంతో కొన్ని వారాలుగా కొనసాగుతున్న యుద్ధానికి ఇజ్రాయెల్ విరామంఇచ్చేఅవకాశం ఉందని ప్రచారం జరుగు తోంది. అమెరికా, ఖతార్ మధ్యవర్తిత్వంలో దోహాలో జరిగిన చర్చల్లో హమాస్-ఇజ్రాయెల్‌కు మధ్య ఆరు పేజీల ఒప్పందం కుదిరినట్లు కథనంలో పేర్కొంది.
ఒప్పందం ప్రకారం.. పౌరులకు ఎలాంటి హాని కలగకుండా ఉండేందుకు ఐదు రోజులపాటు కాల్పుల విరమణ అమలుచేసే అవకాశం ఉందని వెల్లడించింది. వాషింగ్టన్ పోస్టు ప్రకారం.. మరికొన్ని రోజుల్లో కాల్పుల విరమణ ప్రారంభం కానుంది. అయితే వాషింగ్టన్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయ ప్రతినిధి బందీల పరిస్థితి, ఒప్పందంపై మాట్లాడేందుకు నిరాకరించినట్లు కథనంలో పేర్కొంది.
ఇజ్రాయెల్-హమాస్‌లు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని అంగీకరించినట్లు వస్తున్న వార్తలను వైట్‌హౌస్ తోసిపుచ్చింది. 'ఇరువైపులా కాల్పుల విరమణకు మేము తీవ్రంగా కృషి చేస్తున్నాం. కానీ, ఇప్పటివరకు ఎలాంటి ఒప్పందం కుదరలేదు' అని వైట్‌హౌస్ జాతీయ భద్రతా మండలి ప్రతినిధి అడ్రియన్ వాట్సన్ ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై జరిగిన మెరుపు దాడిలో 1200 మంది చనిపోగా.. 240 మంది పౌరులను హమాస్ బందీలుగా చేసుకొంది. వీరిలో అమెరికా పౌరులు కూడా ఉన్నారు.



## పాలస్తీనాకు భారత్ మరోసారి మానవతా సాయం

**న్యూఢిల్లీ, నవంబరు 19:** ఇజ్రాయెల్ దాడుల్లో తీవ్రంగా నష్టపోయి, సాయం కోసం ఎదురు చూస్తున్న పాలస్తీనాలోని గాజా ప్రజలను ఆదుకునేందుకు భారత్ మరోసారి సిద్ధమైంది. ఔషధాలు, విపత్తు సహాయ సామగ్రిని ఆదివారం గాజాకు పంపినట్లు భారత్ విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. భారత్ వైమానిక దళానికి చెందిన రెండవ సి17 విమానం 32 టన్నుల సామగ్రిని తీసుకువెళుతోందని తెలిపారు. ఈ సామగ్రి ముందుగా ఈజిప్ట్‌లోని ఇఎల్‌ఆరిష్ విమానాశ్రయానికి చేరుకుంటుంది. అక్కడి నుంచి రఫా సరిహద్దు గుండా గాజాకు తీసుకెళతారు. యుద్ధం కారణంగా అక్కడి రహదారులన్నీ పూర్తిగా ధ్వంసం అయ్యాయి. దీంతో పాలస్తీనా ప్రజలకు మానవతా సాయాన్ని చేరవేసేందుకు ఉన్న ఏకైక మార్గం రఫా సరిహద్దు మాత్రమే. ఔషధాలు, ఇతర సామగ్రితో ఇప్పటికే విమానం బయలుదేరినట్లు జైశంకర్ తెలిపారు. పాలస్తీనా ప్రజలకు మానవతా సాయం అందించడాన్ని కొనసాగిస్తున్నాం అని పోస్టు పెట్టారు. దీంతో పాటు కొన్ని ఫొటోలను కూడా షేర్ చేశారు.
అక్టోబర్‌లోనూ గాజాకు భారత్ మానవతా సాయాన్ని పంపించింది. ప్రాణాధార ఔషధాలు, గుడారాలు, శస్త్రచికిత్స వస్తువులు, శానిటరీ యుటిలిటీస్ టార్పాలిన్లు, స్లీపింగ్ బ్యాగ్స్, నీటి శుద్ధీకరణ మాత్రలు ఇతర వస్తువులతో కూడిన 6.5 టన్నుల సామగ్రిని గాజాకు చేర్చింది. ఇదిలా ఉండగా హమాస్ ఉగ్రవాదులను ఏరిపారేయడమే లక్ష్యంగా పెట్టుకున్న ఇజ్రాయెల్ దాడులను తీవ్రతరం చేసింది. ఉత్తర గాజానే కాకుండా దక్షిణ గాజాపై కూడా ఐడిఎఫ్ దళాలు విరుచుకు పడుతున్నాయి. దీంతో గాజాలోనే అతి పెద్దదైన అల్ షిఫా ఆసుపత్రి నుంచి రోగులు, పౌరులు పశ్చిమ ప్రాంతాలకు తరలివెళుతున్నారు.

## చైనా కట్టడికోసం జపాన్‌కు దీర్ఘశ్రేణి క్షిపణులు సరఫరా

### అమెరికా కీలక నిర్ణయం

**వాషింగ్టన్, నవంబరు 19:** జపాన్ తన రక్షణ రంగాన్ని బలోపేతం చేసుకొంటోంది. తాజాగా అమెరికా నుంచి భారీ సంఖ్యలో క్షిపణులను కొనుగోలు చేస్తోంది. చైనా నుంచి ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో ఈ కొనుగోళ్లు చేయడం విశేషం. చైనాను కట్టడి చేసేందుకు అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. జపాన్‌కు సుమారు 400 తోమహాక్ క్షిపణులను సరఫరా చేసేందుకు అమెరికా విదేశాంగ శాఖ అనుమతులు మంజూరు చేసింది. ఓ వైపు చైనాతో చర్చలు జరుపుతూనే మరోవైపు రక్షణ రంగాన్ని బలోపేతం చేసుకొనే ప్రయత్నంలో భాగంగా జపాన్ వీటిని కొనుగోలు చేస్తోంది. ఈ ఒప్పందం విలువ సుమారు 2.35 బిలియన్ డాలర్లు. ఈ విక్రయంపై అమెరికా విదేశాంగ శాఖ స్పందిస్తూ.. 'మా ప్రధాన మిత్రదేశం భద్రతను మెరుగు పరిస్తే అది ఇండోపసిఫిక్ ప్రాంతంలో రాజకీయ సుస్థిరత, ఆర్థిక పురోగతికి కారణమవుతుంది. ప్రస్తుత, భవిష్యత్తులను ప్రమాదాలను ఎదుర్కోవడానికి ఈ విక్రయం జపాన్‌కు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఉపరితలంపై నుంచి ఉపరితలం పైకి ప్రయోగించే సంప్రదాయ ఆయుధాలతో పెరుగుతున్న ముప్పును నివారించవచ్చు' అని ఒక ప్రకటనలో పేర్కొంది.
ఈ యేడాది ఫిబ్రవరిలోనే జపాన్ ప్రధాని ఫుమియో కిషిద మాట్లాడుతూ తాము 400 క్షిపణులు కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. మరోవైపు ఉత్తర కొరియా భారీగా క్షిపణుల తయారీపై దృష్టి పెట్టింది. వీటిని వేగంగా ప్రయోగించవచ్చు, ఉత్తర కొరియా వద్దనున్న మధ్యశ్రేణి క్షిపణులలోహ్వాసాంగ్-12 క్షిపణి... పసిఫిక్ మహాసముద్రంలో అమెరికా ఆధీనంలోని గ్వామ్ దీవిని తాకగలవు. ఇటీవల ఉత్తర కొరియా అధినేత కిమ్‌జోంగ్ ఉన్ రష్యా వెళ్లినపుడు ఆ దేశ సాంకేతిక కోసం ప్రయత్నించి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదే సమయంలో చైనా నుంచి ఈ దేశానికి బలమైన మద్దతు లభిస్తోంది.

## ఉత్తరాఖండ్‌లో టన్నెల్ ప్రమాదం

### 170 గంటలుగా సొరంగంలోనే 41 మంది..

### పైపుల ద్వారా మల్టీవిటమిన్, యాంటీ డిప్రెషన్ మాత్రలు



**డెహ్రాడూన్, నవంబరు 19:** ఉత్తరాఖండ్ ఉత్తరకాశీ టన్నెల్ కుప్పకూలిన ఘటనలో 41 మంది కార్మికులు అందులో చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. అయితే వారిని రక్షించేందుకు అధికారులు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. సొరంగంలో 170 గంటలుగా కార్మికులు చిక్కుకుపోయి ఉండటం వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉందనే ఆందోళన పెరుగుతోంది. ఇప్పటి వరకు టన్నెల్ ముందు నుంచి రంధ్రం చేసి కార్మికులను బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి యంత్రాలను రప్పించి డ్రిల్లింగ్ చేశారు. అయితే ఈ ప్రయత్నాలు విఫలం కావడంతో కొండపై నుంచి నిలువుగా రంధ్రం చేసి కార్మికులను వెలికి తీసుకురావాలని ఆపరేషన్ మొదలుపెట్టారు. గత సాయంత్రం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నుంచి హై పెర్ఫార్మెన్స్ డ్రిల్లింగ్ మిషన్‌ని తీసుకువచ్చిన తర్వాత నిలువుగా డ్రిల్లింగ్ ప్రారంభించడానికి ప్లాట్‌ఫారం నిర్మించే పనులు ప్రారంభమయ్యాయి.
పిఎంఒ అధికారుల బృందం, ఇతర నిపుణులు 41 మందిని రక్షించేందుకు ఏకకాలంలో 5 ప్లాన్స్ ద్వారా పనిచేస్తున్నారు. అన్ని సహకరిస్తే మరో నాలుగైదు రోజుల్లో కార్మికులు రక్షించబడతారని ప్రధానమంత్రి మాజీ సలహాదారు భాస్కర్‌ఖుల్బే అన్నారు. ఇప్పటికే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్‌ధామి పనులను సమీక్షించారు. అయితే కార్మికులందరూ సురక్షితంగా ఉన్నారు. 41 మంది ఏడు రోజులుగా సొరంగంలో చిక్కుకుపోయి ఉండటంతో వారి ఆరోగ్యానికి అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారు. మల్టీ విటమిన్, యాంటి డిప్రెషన్ మాత్రలను అందిస్తున్నారు. డ్రైఫ్రూట్స్‌ను కార్మికుల కోసం లోపలికి ఇనుప పైపుల ద్వారా పంపుతున్నారు. లోపల కరెంట్, వెలుతురుఉంది. టన్నెల కూలినప్పుడు విద్యుత్‌కి ఎలాంటి నష్టం వాటిల్లలేదు. నిర్మాణంలో ఉన్న సొరంగం ప్రతిష్టాత్మక చార్ ధామ్ ప్రాజెక్ట్‌లో భాగం, ఇది హిందూ పుణ్యక్షేత్రాలైన బద్రీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రికి కనెక్టివిటీని మెరుగుపరచడానికి ప్రభుత్వం నిర్మిస్తోంది.



## బ్రిటిష్ కాలపు తుపాకులకు చెల్లుచీటి

**న్యూఢిల్లీ, నవంబరు 19:** ఎప్పుడో మూలనపడేసిన బ్రిటిష్ కాలంనాటి తుపాకులనుశాశ్వతంగా ధ్వంసం చేయడానికి ఢిల్లీ పోలీసులు సన్నద్ధమయ్యారు. మొదట పాయింట్ త్రీ నాట్ త్రీ రైఫిళ్లను, ఆపై స్టెన్‌గన్‌లను ముక్కలు చేసి లోహ భాగాలను కరిగిస్తారు. రెండు ప్రపంచ యుద్ధాలలో, 1962 చైనాతో యుద్ధంలో భారతసైన్యం పాయంట్ త్రీ నాట్ త్రీ రైఫిళ్లను వాడింది. ఆపైన వాటిని వదిలేసి ఆధునిక రైఫిళ్లు, మర తుపాకులను చేపట్టింది. సైన్యం పక్కన పడేసిన ఈ రైఫిళ్లను రాష్ట్ర పోలీసు దళాలకు ఇచ్చారు. 26,11 దాడిలో పాక్ ఉగ్రవాదులు ఆధునిక ఎకె 47లను వాడగా ముంబయి పోలీసులు కాలం చెల్లిన పాయింట్ త్రీ నాట్ త్రీ రైఫిళ్లతో వారిని సమర్థంగా ఎదుర్కోలేకపోయారు. ఆ దాడి తరువాత మహారాష్ట్ర పోలీసులు పాత తుపాకులను వదిలి ఆధునిక ఆయుధాలు చేపట్టారు. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లతో సహా పలు రాష్ట్రాల పోలీసు శాఖలు ఇదే పనిచేశాయి.
కేంద్ర హోం శాఖ నియమించిన కమిటీ ఆధ్వర్యంలో సంయుక్త కమిషనర్ స్థాయి పోలీసు అధికారి పర్యవేక్షణలో త్వరలో 7 వేల పాయింట్ త్రీ నాట్ త్రీ రైఫిళ్లను ఢిల్లీ పోలీసులు ధ్వంసం చేయనున్నారు. ఈ రైఫిల్ ఒక్కోటి అయిదు కిలోల బరువు ఉంటుంది. వీటిని ముక్కలుగా విడదీసి, లోహ భాగాలను కరిగిస్తారు. ఇతర భాగాలను ధ్వంసం చేస్తారు.



## కొత్తగా జాతీయ ఫార్మసీ కమిషన్

### కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ ముసాయిదా బిల్లు విడుదల

**న్యూఢిల్లీ, నవంబరు 19:** దేశంలో ఫార్మా విద్య నియంత్ర కోసం కొత్తగా జాతీయ ఫార్మసీ కమిషన్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన ముసాయిదా బిల్లును ప్రజాభిప్రాయం కోసం విడుదల చేసింది. ఇప్పుడున్న ఫార్మసీ యాక్ట్-1948ను రద్దుచేసి, ప్రస్తుతం మనుగడలో ఉన్న ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో జాతీయ ఫార్మసీ కమిషన్‌ను తీసుకురానుంది. ఫార్మసీ విద్య ప్రమాణాలను పెంచడం, దేశవ్యాప్తంగా అత్యంత నాణ్యమైన ఫార్మసీ నిపుణులు లభ్యమయ్యేలా చూడడం ఈ బిల్లు ప్రధాన ఉద్దేశాలని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. దేశవ్యాప్తంగా అందరికీ సమానస్థాయిలో వైద్య సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చి జాతీయ ఆరోగ్య లక్ష్యాలను చేరుకోవడం కోసం ఈ మార్పు చేస్తున్నట్లు తెలిపింది. ఆధునిక పరిశోధనల దిశగా ఫార్మసీ వృత్తి నిపుణులను ప్రోత్సహించేందుకు ఈ కొత్త బిల్లు బాటలు వేస్తుందని పేర్కొంది.

**కమిషన్ ఏం చేస్తుందంటే..**

కొత్తగా ఏర్పడే జాతీయ ఫార్మసీ కమిషన్.. ఫార్మసీ విద్యా సంస్థలను క్రమం తప్పకుండా పరిశీలించి పారదర్శకంగా వాటి పనితీరు అంచనా వేస్తుంది. ఫార్మసీ రిజిష్టర్ నిర్వహించేలా నిబంధన విధిస్తారు. ఫార్మసీ సేవల్లో నైతిక ప్రమాణాలను పెంపొందిస్తారు. ఫిర్యాదుల పరిష్కారంకోసం పటిష్ట వ్యవస్థను నెలకొల్పుతారు. కమిషన్ ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉంటుంది. దీనికి ఒక ఛైర్మన్, 13మంది ఎక్స్ అఫీషియో సభ్యులు, 14 మంది పార్ట్ టైమ్ సభ్యులు ఉంటారు.

## 'డెత్ జోన్‌గా అల్ షిఫా'

### డబ్ల్యుహెచ్‌వో ఆందోళన




**జెరూసలెం, నవంబరు 19:** హమాస్‌ను అంతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న ఇజ్రాయెల్ దాడులను తీవ్రతరం చేసింది. ఆసుపత్రులు, పాఠశాలపై కూడా దాడులు చేస్తోంది. గాజాలో అతి పెద్దదైన 'అల్ షిఫా' ఆసుపత్రిని ఖాళీ చేసి రోగులు, పౌరులు, సిబ్బంది సురక్షిత ప్రాంతానికి పయనమయ్యారు. యుద్ధంతో ఆసుపత్రి లోపల బయట ఇలా ఎటు చూసినా మృతదేహాలే. దీంతో ఈ ఆసుపత్రిని డెత్ జోన్‌గా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. అంతేకాకుండా, అక్కడి పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసింది. 'అల్ షిఫా' ఆసుపత్రిని కేంద్రంగా చేసుకుని హమాస్ కార్యకలాపాలు సాగిస్తోందని ఇజ్రాయెల్ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఇజ్రాయెల్ హెచ్చరికల నఅంతరం రోగులు, పౌరులు, వైద్యసిబ్బంది వేరే చోటకి తరలివెళ్లినట్లు గాజా ఆరోగ్య విభాగం వర్గాలు తెలిపాయి. అయితే తాము అలాంటి ఆదేశాలేమీ జారీ చేయలేదని ఇజ్రాయెల్ సైన్యం స్పష్టం చేసింది. వేరేచోట్టికి వెళ్లాలని భావిస్తున్న వారికి సురక్షితమైన దారి కల్పిస్తామని మాత్రమే చెప్పినట్లు పేర్కొంది. ఇప్పటికే ఈ ఆసుపత్రిని ఆక్రమించిన ఇజ్రాయెల్ సేనలు దాడులు కొనసాగిస్తున్నాయి. అక్కడి పరిస్థితిపై డబ్ల్యుహెచ్‌వో బృందం పరిశోధన జరిపింది. కాల్పులకు సంబంధించిన సాక్ష్యాలను, ఆసుపత్రి ప్రవేశద్వారం వద్ద అధిక సంఖ్యలో మృతదేహాలను చూశామని బృందం తెలిపింది. అంతేకాకుండా, అక్కడ మరణించిన ఓ 80 మంది వ్యక్తుల అవశేషాలు తమ వద్ద ఉన్నాయని పేర్కొంది.
వీటి ఆధారంగా అధ్యయనం చేసిన ప్రపంచ ఆరోగ్య సంస్థ అల్ షిఫా ఆసుపత్రిని డెత్ జోన్‌గా ప్రకటించింది. ఇజ్రాయెల్ హెచ్చరించిన తర్వాత కొందరు రోగులు వేరే ప్రాంతానికి బయలుదేరారు. కదలలేని స్థితిలో ఉన్న ఎంతో మంది రోగులు ఆసుపత్రిలో ఉన్నట్లు స్థానిక మీడియా కథనాల్లో పేర్కొంది. వారిలో నాలుగు నెలలు నిండక ముందే జన్మించిన శిశువులు కూడా ఉన్నారు. ఔషధాలు, యాంటీ బయాటిక్స్ లేక కొందరు క్లిష్టపరిస్థితులను ఎదుర్కొంటున్నారని తెలిపింది.



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన యస్‌యువి వాహనం

## రాజస్థాన్ రోడ్డు ప్రమాదంలో ఆరుగురు పోలీసులు మృతి

**జైపూర్, నవంబరు 19:** రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ముందు వెళుతున్న ట్రక్కును వెనుక నుంచి వేగంగా వచ్చిన ఎస్‌యూవి వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. వీరంతా ప్రధానిమోడీ ఎన్నికల ప్రచారంలో విధులు నిర్వహించేందుకు వెళుతున్నారని తెలిపారు. రాజస్థాన్‌లోని చురూ జిల్లా నాగౌర్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఏడుగురు సిబ్బందిని విఐపి భద్రత కోసం కేటాయించారు. ఆదివారం ఝున్‌ఝున్‌లో ప్రధాని ఎన్నికల సభలో విధులు నిర్వహించేందుకు నాగౌర్ నుంచి ఉదయాన్నే ఎస్‌యువి వాహనంలో బయల్దేరారు. ఈ క్రమంలో వాళ్లు ప్రయాణిస్తున్న వాహనం బఘ్‌సరా గ్రామానికి దగ్గర్లో ఉండగా దట్టమైన పొగ మంచు కారణంగా ముందున్న ట్రక్కు కనిపించకపోవడంతో దాన్ని వెనుక నుంచి ఎస్‌యువి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వాహనం ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. దాంతో ఎస్‌యువిలో ప్రయాణిస్తున్న ఏడుగురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనస్థలికి చేరుకుని గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని పోలీసు ఉన్నతాధికారి తెలిపారు. మరొకరిని మెరుగైన చికిత్స కోసం జైపూర్‌కు తరలించినట్లు చెప్పారు. ఈ ఘటనపై రాజస్థాన్ సిఎం అశోక్ గహ్లోత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకుప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన పోలీసు సిబ్బంది త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ఎక్స్‌లోపోస్టు చేశారు.

## 16 మంది చిన్నారులపై లైంగిక వేధింపులు

### నిందితుడికి 707 యేళ్ల జైలు శిక్ష!



**వాషింగ్టన్, నవంబరు 19:** చిన్నారుల సంరక్షణ చూడాల్సిన ఓ వ్యక్తి వారిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. దాదాపు 16 మంది అబ్బాయిలపై ఆ దుర్మార్గుడు వేధింపులకు పాల్పడటం గమనార్హం. ఈ కేసులో అతడికి తాజాగా 707 యేళ్ల జైలు శిక్ష పడింది. దర్యాప్తులో నేరం చేసినట్లు తేలినప్పటికీ, తన చర్యలను నిందితుడు సమర్థించుకోవడం గమనార్హం. కాలిఫోర్నియాకు చెందిన మాథ్యూ జాక్‌జేవ్‌స్కీ (34) స్థానికంగా చిన్నారుల సంరక్షణ బాధ్యతలు చూస్తుంటాడు. ఈ క్రమంలో తమ కుమారుడితో అసభ్యకరంగా ప్రవరిస్తున్నట్లు ఓ కుటుంబం గుర్తించింది. వారు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు వాస్తవం బయటపడింది. ఇలా 2014 నుంచి 2019 మధ్యకాలంలో దాదాపు 16 మంది బాలురపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది.
బాధిత చిన్నారులంతా 2 నుంచి 14 ఏళ్ల వయసులోపు వారేనని పోలీసులు గుర్తించారు. ఇటీవల నిందితుడిని కోర్టు ముందు ప్రవేశపెట్టారు. చిన్నారులపై వేధింపులకు పాల్పడినప్పటికీ న్యాయస్థానం ముందు కూడా నిందితుడు నేరాన్ని అంగీకరించకపోగా తాను చేసింది కరెక్టేనంటూ వాదించడం గమనార్హం. అతడి తీరుపై న్యాయస్థానం తీవ్రంగా వ్యాఖ్యానించింది. పిల్లల సంరక్షణ చూసే బాధ్యత ఇతడికి లేదు. ఇతడు ముసిముసి నవ్వులతో మారువేశంలో ఉన్న ఓ రాక్షసుడు అంటూ ఆరెంజ్ కౌంటీ డిస్ట్రిక్ట్ అటార్నీ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే నిందితుడికి మొత్తంగా 707 ఏళ్లజైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.

## కొలీజియం సిఫార్సులలో జాప్యంపై సుప్రీంకోర్టు విచారణ నేడే

**న్యూఢిల్లీ, నవంబరు 19:** న్యాయమూర్తుల నియామకాలు, బదలీలకు సంబంధించి కొలీజియం చేసిన సిఫార్సుల విషయంలో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆరోపిస్తూ దాఖలైన రెండు పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరపనుంది. జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సుధాంశు ధూలియా, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ కేసులో వాదనలు విననుంది. కొలీజియం సూచించిన పేర్లలో ప్రభుత్వం కొన్నింటికే ఆమోదం తెలుపుతూ, మరికొన్నింటిపై జాప్యం చేయడం ఇబ్బందికరంగా మారుతుందని ఈ నెల 7న విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు తెలిపింది. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు అటార్నీ జనరల్ సర్వోన్నత న్యాయస్థానానికి వివరించారు. కొలీజియం పంపిన వాటిలో 14 సిఫార్సులపై ప్రభుత్వ స్పందన ఇంకా రాలేదని సుప్రీంకోర్టు పేర్కొంది. రెండోసారి సిఫార్సు చేసిన పేర్లలోనూ మరో ఐదు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపింది. ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ మరికొంత సమయం కోరడంతో కేసు విచారణ వాయిదా పడింది.

## ఇంఫాల్ ఎయిర్‌పోర్టు గగనతలంలో డ్రోన్లు

### విమానాశ్రయం మూసివేత

**ఇంఫాల్, నవంబర్ 19:** గగనతలంలో గుర్తుతెలియని డ్రోన్లు కనిపించాయి. ఈ నేపథ్యంలో విమానాశ్రయాన్ని మూసివేశారు. అల్లర్లు, హింసాత్మక సంఘటనలతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో ఈ సంఘటన జరిగింది. ఆదివారం మధ్యాహ్నం రాజధాని ఇంఫాల్‌లోని బిర్‌టికేంద్రజిత్ అంతర్జాతీయ విమానాశ్రయం గగనతలంలో గుర్తుతెలియని డ్రోన్లు ఎగురుతుండటాన్ని గమనించారు. ఈ నేపథ్యంలో వెంటనే ఎయిర్‌పోర్టును మూసివేశారు. విమానాశ్రయం నుంచి వెళ్లాల్సిన విమానాలను రద్దు చేశారు.
అక్కడికి చేరుకోవాల్సిన విమానాలను ఇతర ఎయిర్‌పోర్టులకు మళ్లించారు. కాగా, మణిపూర్‌లోని మైతీ వర్గానికి ఎస్టీ హోదా కల్పించేందుకు ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రతిపాదించింది. కొండ ప్రాంతాల్లో అత్యధికంగా నివసించే కుకీ వర్గం ప్రజలు దీనిని వ్యతిరేకించారు. మే నెలలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించగా నాటి నుంచి ఇరు వర్గాల మధ్య ఘర్షణలుజరుగుతున్నాయి. హింసాత్మక సంఘటనల్లో సుమారు 200 మంది మరణించగా వేల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. మరోవైపు శాంతిభద్రతలు అదుపులోకి రాకపోవడంతో మణిపూర్ ప్రభుత్వం ఇంటర్‌నెట్‌పై నిషేధాన్ని నవంబర్ 23 వరకు పొడిగించింది.

## మోడీ బౌలింగ్ చేస్తే అమిత్ షా బ్యాటింగ్..

### శివసేన నేత సంజయ్‌రౌత్ ఎద్దేవా

**ముంబయి, నవంబరు 19:** భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య వరల్డ్ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ నేపథ్యంలో శివసేన నేత సంజయ్‌రౌత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కార్యక్రమం రాజకీయ రంగు పులుముకుంటుందని వ్యాఖ్యానించారు. మోడీ బౌలింగ్ చేస్తే అమిత్ షా బ్యాటింగ్ చేస్తారని బిజెపి నేతలు బౌండరీ లైన్ వద్ద నిలబడతారని ఎద్దేవా చేశారు. ప్రధాని మోడీ ఉన్నందువల్లే మనం వరల్డ్ కప్ గెలిచామని ఆ ఘనతను వీరు తమ ఖాతాలో వేసుకుంటారని చెప్పారు. కేంద్రంలో, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి ఒక్కటీ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరైనా మరణించినా, స్పోర్ట్స్ ఈవెంట్ అయినా అన్నీ రాజకీయ రంగు పులుముకున్నాయని అన్నారు. ఈ రోజుల్లో ఏదైనా జరగవచ్చని రౌత్ వ్యాఖ్యానించారు. ఇక ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య అహ్మదాబాద్‌లో వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా రౌత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# నిండు గర్భిణి.. మహిళా న్యాయవాదికి ఊరట

● సొంత ఊరులోనే జ్యుడీషియల్ పరీక్ష రాసేందుకు కర్ణాటక హైకోర్టు అనుమతి

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** నిండు గర్భిణీ అయిన మహిళా న్యాయవాదికి కర్నాటక హైకోర్టులో ఊరట లభించింది. జ్యూడీషియల్ ఎగ్జామ్‌ను తన సొంత పట్టణం మంగళూరులోనే రాసేందుకు ఉన్నత న్యాయస్థానం అనుమతించింది. వివరాలు ఇలా ఉన్నాయి. 57 జిల్లా సివిల్ జడ్జ్ పోస్టుల భర్తీకి కర్నాటక హైకోర్టు నోటిఫికేషన్ జారీ చేసింది. మంగళూరుకు చెందిన నేత్రావతి న్యాయవాది. గర్భిణీ అయిన నేత్రావతి జ్యూడిషియల్ ఎగ్జామ్ రాస్తున్నారు. జూలైలో ప్రిలిమినరీ పరీక్ష పాసయ్యారు. ఈ నెల 18,19 తేదీలలో జరిగే మెయిన్ పరీక్ష రాయాల్సి ఉంది. ఈ తేదీలలో ఆమె ఎనిమిదిన్నర నెలల నిండు గర్భిణీ అవుతుంది. కదలటానికి వీలు పడదు. అందువల్ల సొంత ఊరులోనే పరీక్ష రాసేందుకు అనుమతించాలని నేత్రావతి హైకోర్టును ఆశ్రయించారు. ఆమె పిటిషన్ విచారణకు చీఫ్‌జస్టిస్ ప్రసన్న బి వరేలి 5 మంది న్యాయ మూర్తులు జస్టిస్ పిఎస్ దినేష్‌కుమార్, జస్టిస్ కె సోమశేఖర్, జస్టిస్ ఎస్ సునీల్‌దత్ యాదవ్, జస్టిస్ అశోక్ ఎస్ కనాగీ, జస్టిస్ ఎం నాగప్రసన్నతో కూడిన కమిటిని ఏర్పాటు చేశారు. ఈ కమిటి విచారించి న్యాయవాది నేత్రావతి సొంత ఊరిలోనే పరీక్ష రాసేందుకు అనుమతి ఇవ్వడం సమంజసంగా ఉంటుందిని సీజేకు నివేదిక సమర్పించింది. కమిటి నివేదికను సీజే ఆమోదించి ఆమె సొంత ఊరిలోనే పరిక్ష రాసేందుకు ఈ నెల 17 న అనుమతి మంజూరు చేశారు. కర్నాటక హైకోర్టు జారీ చేసిన ఈ ఉత్తర్వులు ఇకపై దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు రూలింగ్‌గా ఉపయోగపడే అవకాశముంది.

# 'జగనన్న దోపిడీ గ్యారెంటీ పథకం'

**అయినవారికి దోచిపెట్టటానికి రూల్స్‌కు విరుద్ధంగా 'గ్యారెంటీ' లెటర్లు**

**సంస్థలు, వ్యక్తులకు ఎలా ఇస్తున్నారో ఆర్థిక మంత్రి 'బుగ్గన' సమాధానం చెప్పాలి**

**మీడియా సమావేశంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్**



**అమరావతి, నవంబర్ 19, ప్రభాత వార్త ప్రతినిధి:** ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ జగన్‌రెడ్డి సరికొత్త పథకాలను ప్రకటి స్తున్నారని, తాజాగా ఆ కోవలో 'జగనన్న దోపిడీ గ్యారెంటీ' పథకానికి తెరతీశారని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. అస్మదీయులకు అంటే తనకు నచ్చిన కాంట్రాక్టర్లకు అడ్డగోలుగా ప్రజలసొమ్ము దోచిపెట్టటానికి జగన్‌రెడ్డి రెడీ అయ్యారన్నారు. ఆదివారం టిడిపి జాతీయ కార్యాలయంలో పట్టాభి మీడియాతో మాట్లాడారు. పనులు చేసినా, చేయకపోయినా మెగా ఇంజనీరింగ్ ,పుంగనూరు మంత్రి పెద్దిరెడ్డి కంపెనీ పిఎల్‌ఆర్ లాంటి వాటికి దోచిపెట్టేందుకు ఏకంగా ప్రభుత్వ గ్యారెంటీలు ఇస్తూ దోపిడీ గ్యారెంటీ స్కీమ్‌కు సిఎం తెరతీశారన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టులు పొందినవారికి భవిష్యత్‌లో (వచ్చే ఆర్థికసంవత్సరం) ఏ రోజుఎంత చెల్లిస్తామో వివరిస్తూ జగన్‌రెడ్డి సర్కార్ముందుగానే గ్యారెంటీ లెటర్స్ ఇస్తోందన్నారు. అలాంటి లెటర్స్ తీసుకున్న కాంట్రాక్టు సంస్థలు, వ్యక్తులు నేరుగా బ్యాంకుల్ని కలిసి, తమకు ఫలానా రోజు ప్రభుత్వం నుంచి ఇంత మొత్తం వస్తుందని చెప్పి రుణాలు తీసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే పోలవరం పనుల కాంట్రాక్టు పొందిన మెగా ఇంజనీరింగ్ సంస్థకు దోచిపెట్టటానికి జగన్‌రెడ్డి సర్కారు ఏకంగా 7 గ్యారెంటీ లెటర్లు ఇచ్చేసిందన్నారు.

**ఏ నిబంధల ప్రకారం మెగా ఇంజనీరింగ్ సంస్థలకు 7 గ్యారెంటీ లెటర్లు ఇచ్చారు?:** మే,8 2024న రూ.56 కోట్ల చెల్లింపునకు సంబంధించి గ్యారెంటీ లెటర్ ఇచ్చారని, అలాగే మే15 2024న మరో రూ.34 కోట్లకు అదేరోజున మరో రూ.66 కోట్లకు, మే 22, 2024న రూ.30,31,34,738లకు గ్యారెంటీ లెటర్ ఇచ్చారన్నారు. అలాగే మే 29న రూ.31 కోట్లకు, ఆగస్టు 28,2024న మరో రూ.35కోట్లకు లెటర్లు ఇచ్చారని పట్టాభి తెలిపారు.. ఈ లెటర్లు తీసుకుని మెగా ఇంజనీరింగ్ సంస్థ నేరుగా రుణాలు ఇవ్వాలని కోరుతూ కెనరా బ్యాంకును సంప్రదించిందని, పైకి కన్పిస్తున్న ఈ 7లెటర్లే అని, ఇంకా తెలియకుండా ఎన్ని ఇచ్చారే తెలియాల్సి ఉందన్నారు. దీనిపై ఆర్థిక మంత్రి బుగ్గన ఏం సమాధానం చెబుతారని తాము అడుగుతున్నామన్నారు. పేదల ఆరోగ్యానికి గ్యారెంటీ ఇవ్వటం లేదని, రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోతున్నా రూ.వెయ్యికోట్లబకాయిలను జగన్ ప్రభుత్వం చెల్లించటం లేదన్నారు. ఈవిధంగా గ్యారెంటీ లెటర్స్ ఇవ్వటం జగనన్న దోపిడీ పథకం కాక మరేమిటి? అని అన్నారు.

# శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి పొటెత్తుతున్న భక్త జనం

## అడ్డదారి దర్శనాలు: దళారుల అడ్డాతో భక్తుల తిప్పలు



స్వామి అమ్మవార్ల దర్శనానికి నిరీక్షిస్తున్న భక్త జనం

**శ్రీకాళహస్తి,నవంబర్ 20 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి శివభక్తులు పొటెత్తుతున్నారు. వరుస సెలవులతో ఆలయం కిట కిట లాడుతుంది. ఆదివారం శ్రీకాళహస్తి జన జాతరగా'మారింది. ఇక స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చిన భక్తుల తిప్పలు తప్పలేదు. అడుగడుగునా దళారులదందా. అడ్డదారి దర్శనాలతో ఆలయంలో గందరగోళ పరిస్థితి చోటు చేసుకుంది. ఓ వైపు కార్తీక మాసంలో అంతరాలయ దర్శనాలకు బ్రేక్ అని ముందుగా ప్రకటించినప్పటికి ఆచరణలో ఎక్కడా అమలు జరగలేదు. ఇక సంప్రదాయ దుస్తుల అమలు ప్రశ్నార్థకంగా మారింది. సంస్కరణలు ప్రకటనలకే పరిమితం అన్నట్లు మారింది. ఇక శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారులు రాజకీయ ముసుగులో కొనసాగుతుండటంతో అడ్డదారి దర్శనాలను ప్రశ్నించిన ఉద్యోగులతో పేచీలు, భక్తుల ముందే బాహాబాహికి పాల్పడుతుండటంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి.

**శివనామస్మరణతో పునీతమైన శ్రీకాళహస్తి:** ఆదివారం సుమారు 30వేల మంది వరకు శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి తరలి వచ్చారు. ఆదివారం వేకువ జాము నుంచి పట్టణంలో జనం జాతరగా మారింది. ఓ వైపు బస్సులు, మరో వైపు రైళ్ళు, ఇంకో వైపు తమ సొంత కార్లలో జనం తండోపతండాలుగా తరలి వచ్చారు. దీనికి తోడు శబరిమలకు వెళ్ళు భక్తులు తిరిగి వచ్చే భక్తులతో ఆలయం కిట కిటలాడింది. అంతేకాక కార్తీక మాసం కావటంతో శివాలయంలో దీపం వెలిగిస్తే మంచిదనే నమ్మకంతో మహిళా భక్తులు కడలితరంగాల్లా కదలి వస్తున్నారు. ఈ నేపథ్యంలో దేవస్థానం ఈ నెల 22న స్వర్ణముఖినదీమ తల్లికి హారతుల కార్యక్రమాలకు చేస్తున్న ఏర్పాట్లు భక్తులను ఆకట్టు కుంటున్నాయి. స్వర్ణముఖితీరాన్ని ముస్తాబు చేస్తుండటంతో చుట్టుపక్కల భక్తులుకూడా తరలి వస్తున్నారు. ఆదివారం కర్నాటక, తమిళనాడుల నుంచే కాకుండా ఉత్తరభారత దేశంనుంచి కూడా జనం పోలోమని తరలివచ్చారు. దాంతో ఆలయంలో భక్తుల సందడి చోటుచేసుకుంది. ఓవైపు రాహుకేతుదోష నివారణ పూజలభక్తులు, మరో వైపు స్వామి అమ్మవార్ల దర్శనాలకు వచ్చే భక్తులతో ఆలయం కిటకిట లాడింది.

**లెక్కకు మించి అభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరుడు అభిషేక ప్రియుడంటారు. ఆదివారం వచ్చిన భక్తులు అభిషేకాలు చేయించుకోవటానికి చొరవ చూపారు. దాంతో అధికారులు వచ్చిన భక్తులను నిరాశ పరచకుండా అనుమతించారు. దాంతో అభిషేకాలు కూడా రన్నింగ్ దర్శనాలకే పరిమితమయ్యారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగువేలు తాకాయి. అభిషేకాలు 109కు చేరుకోగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు64జరిగినట్లు అధికారులు వివరించారు. సాధారణంగా ఒక కాలానికి అభిషేకాలకు పది మందిని అనుమతిస్తే అభిషేకం జరిగినంత సేపు దర్శించుకోవచ్చు. కానీ అందరికి అవకాశం లెక్కల్లో ఒక్కొక్క కాలానికి కనీసం 60 మందిని అనుమతించటంతో గందరగోళ పరిస్థితి చోటు చేసుకుంది. ఆలయంలో అడ్డదారుల దర్శనాలు, దళారుల దందాపై అధికారులు పెదవి విప్పని పరిస్థితి చోటు చేసుకుంది. దాంతో దళారులు తమజేబులను నింపుకుంటూ శివయ్యకు పంగనామాలు పెడుతున్నారు. మరి ఈ దారుణాలకు చెక్ ఎప్పుడు పడుతుందో ఏమో అని పరిశీలకులు శివయ్యకే అప్పగిస్తున్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో షాపింగ్ కాంప్లెక్స్‌కు భూమి పూజ



దేవస్థానం సారధ్యంలో నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్‌కు భూమి పూజలు చేస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,నవంబర్ 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో చెన్నై రోడ్డులోని ద్రౌపదీసమేత ధర్మరాజుల ఆలయం సమీపంలో ఖాళీగా ఉన్న స్థలంలో షాపింగ్ కాంప్లెక్సు ను నిర్మించుటకు రూ.70లక్షలతో ధర్మకర్తల మండలి తీర్మానించింది. ఈ నేపథ్యంలో టెండర్లు పిలిచారు. ఈ పనులకు ఆదివారం భూమి పూజ కార్యక్రమాలను చేపట్టారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. గతంలో ఆక్రమణలకు గురౌతున్న ఆలయ స్థలాన్ని కాపాడటానికి ప్రహారి నిర్మించారు. ప్రస్తుతం ఆలయ ఆదాయం పెంచుటకు చర్యలు తీసుకుంటున్నారు. ఇక్కడ పది గదులను నిర్మిస్తున్నారు. ఈ పనులకు సంబంధించి భూమి పూజలు జరిపారు.

**అనుబంధ ఆలయాలకు మహర్దశ:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా తాను బాధ్యతలు చేపట్టిన తరువాత ఎంతో కాలంగా నిర్లక్ష్యానికి గురైనాయని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. ఆదివారం ధర్మరాజుల ఆలయం వద్ద షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణానికి భూమి పూజలు చేసిన తరువాత విలేకరులతో మాట్లాడుతూ తాను బాధ్యతలు చేపట్టే సమయానికి పలు దేవాలయాలు శిధిలావస్థకు చేరుకున్నాయన్నారు. అలాగే పట్టణ నడిబొడ్డులోని ప్రసన్న వరదరాజస్వామి ఆలయం పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉండేదన్నారు. ముందు మరమ్మత్తులు చేయాలని భావించామన్నారు. కానీ ఆలయ పునాదుల పరిస్థితిని పరిశీలించిన దేవాదాయశాఖ స్థపతి ఆలయం పునర్నిర్మాణం తప్పదని సూచించారన్నారు. దాంతో రూ.7కోట్లతో పునర్నిర్మాణానికి నిర్ణయించామన్నారు. ఈ మేరకు ఆలయ నిర్మాణం దాదాపు సగం పూర్తి కావచ్చిందన్నారు. అలాగే 8దేవాలయాలను జీర్ణోద్ధారణ గావించి కుంభాభిషేకాలు నిర్వహించామన్నారు.



శ్రీ సత్యసాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు జెపి రాముని సన్మానిస్తున్న దృశ్యం

# శ్రీ సత్యసాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా జెపి రాము

**అనంతపురం, నవంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో** శ్రీసత్యసాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర మహా సభ ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా నూతన అధ్యక్షులు ఎంపిక కోసం ఆదివారం పుట్టపర్తి వాసవి భవన్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారులుగా ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు కలవల రాంకుమార్, రాష్ట్ర మహా సభ ఆర్యవైశ్య పొలిటికల్ విభాగ అధ్యక్షుడు కోట సత్యనారాయణ మాజీ అధ్యక్షులు వంగదారి వెంకటేష్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుంచి ఆర్యవైశ్య నాయకులు సమావేశానికి హాజరయ్యారు. నూతన అధ్యక్షులు ఎంపిక కోసం ఎవరైనా ఆశవాహులు ఉన్నట్టయితే ఎన్నికల అధికారులు కోరారు. జిల్లాలోని మండలాల నుంచి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కార్యదర్శులు హాజరయ్యారు. నూతన జిల్లాలో ఎ లక్షన్‌లో అవసరం లేదని ఏకగ్రీవంగా ఎంపిక చేస్తామని పెద్దలు నిర్ణయించారు. అన్ని మండలాల నాయకులు కలిసి ఏకగ్రీవంగా హిందూపురం చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ జెపికె రాముని ఏకగ్రీవంగా ఎ న్నుకున్నారు. ఎ న్నికల అధికారులు ఆయన ఎంపికను ధ్రువీకరిస్తూ ఉత్తర్వులు అందించారు. జెపికె రాము మాట్లాడుతూ ఆర్య వైశ్యులు అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తామని నూతనజిల్లాలో ఆర్యవైశ్యుల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్య సోదరులు నూతన అధ్యక్షున్ని ఘనంగా సత్కరించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు మనోజ్ కుమార్, కదిరి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వరప్రసాద్, బైసాని ప్రసాద్, మడకశిర మాజీ సర్పంచు కృష్ణమూర్తి, పోలేపల్లి ప్రశాంత్‌కుమార్, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీలాపడ్డ బెట్టింగ్‌దారులు రూ. కోట్లలో నష్టం

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** అత్యం ఆశాజనకమైన పరిస్థితుల్లో ఎక్కడ అపజయం లేకుండా ఇండియా ఫైనల్స్‌కు రావడంతో ఆస్ట్రేలియా రన్నరప్‌గానే నిలుస్తుందని క్రికెట్ అభిమానులు భావించారు. గతానుభవాలుతో స్పెకూ ్యలేటర్‌తో చెప్పిన వినకుండా ఇష్టం వచ్చినట్లుగా భారీ మొత్తాలను బెట్టింగ్‌లు కట్టారు. రూ.100కు మూడు వందలన్నట్లు పోటీల్లో పందాలు సాగాయి. ఈ పోటీలో విజయం ఖాయమన్నట్లు క్రిజ్‌లో దిగి బొక్కబోర్లా పడింది. ప్రామినెట్ ఆటగాళ్ళు బ్యాటింగ్ చేయలేదు. ఆస్ట్రేలియా టీమ్ మొదటి 13 రౌండ్లులో బౌండరీ ఇవ్వలేదు. ఆస్ట్రేలియా ఫిల్డింగ్ బాలగోలేదు. భారత్‌లో ప్రతిభ ఉన్న బౌలర్లు వున్న ఒక రకంగా అవకాశం ఉన్న చేతులు ఎత్తేసారు. ఇండియా ఓటమి బెట్టింగ్‌దారులను తీరని ఆశనిపాతానికి గురిచేసంది. పలువురు బెట్టింగ్‌లు స్పాట్‌లో కట్టిన పరిస్థితులున్నాయి. విజయవాడ. విశాఖ, గుంటూరు. తిరుపతి, కర్నూలు ప్రాంతాల్లో రూ.100కోట్లుపైగా వివిధ రంగాలకు చెందిన వారు బెట్టింగ్‌లో దారుణంగా దెబ్బతిన్నారు. ఇండియా ఇప్పటికి నాలుగు సార్లు ఫైనల్స్ వచ్చి రైటిల్ గెలుచుకుంది. రెండు పర్యాయాలు కప్‌నే ఆస్ట్రేలియాకు ఇచ్చింది.

# గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది!?

**సిఎం ఇకనైనా కళ్లు తెరవాలి : టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్**



షేర్‌మహ్మద్‌పేట-గండ్రాయి రోడ్డుపై జనసేన నాయకులతో కలిసి గుంతల ఆంధ్రప్రదేశ్ నిరసన కార్యక్రమంలో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, టిడిపి, జనసేన పార్టీ నాయకులు.

**జగ్గయ్యపేట, నవంబర్ 19, ప్రభాతవార్త :** అభివృద్ధే మానవ నాగరికతకు సూచిక అవుతుందని, ఏప్రాంతమైనా పరిశ్రమలతో, పంటలతో అభివృద్ధి చెందాలంటే రహదారులు సౌకర్యవంతంగా ఉంటేనే అది సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మొద్దునిద్ర పోతుండటంతో అస్తవ్యస్తంగా మారి గుంటలతో ప్రమదాలు సృష్టిస్తున్న రోడ్లతో ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తున్నారని, ఇకనైనా ప్రజాసమస్యలు గమనించి సిఎం కళ్ళు తెరవాలని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట-గండ్రాయి రోడ్డుపై జనసేన నాయకులతో కలిసి ఆదివారం గుంతల ఆంధ్రప్రదేశ్ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, టిడిపి, జనసేన పార్టీ నాయకులు పాల్గొని ఆందోళన వ్యక్తంచేశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్లుతప్ప ఈప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కనీసం రోడ్డు గుంతలు కూడా పూడ్చకుండా నిర్లక్ష ్యం చేస్తున్నారని రాజగోపాల్ విమర్శించారు. పక్కరాష్ట్ర సిఎం కెసిఆర్ మన రాష్ట్ర రోడ్ల గురించి వ్యంగ్యంగా విమర్శలు చేస్తుంటే కనీసం ప్రతిస్పందన కూడా లేకుండా వైఎస్‌ఆర్‌సిపి నాయకులు తమ చేతకానితనాన్ని అంగీకరిస్తున్నారని ఎద్దేవాచేశారు. కేంద్ర ప్రభుత్వం అందించిన రూ.7 వేల కోట్ల నిధులు దుర్వినియోగం చేయటమే కాకుండా రాష్ట్ర ప్రజలు కడుతున్న పన్ను వసూళ్ళ నిధులు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. ఇలాంటి సిఎం దొరకటం ఆంధ్రప్రదేశ్ దురదృష్టంగా అభివర్ణించారు. ఇప్పటికైనా సిఎం కళ్ళు తెరిచి మృత్యుకు హరాల్లా ఉన్న రోడ్ల గుంతలను పూడ్పించాలని లేనిపక్షంలో జనసేనతో కలిసి ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కోకన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, జగ్గయ్యపేట మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, నాయకులు కన్నె బోయిన రామలక్ష్మి, యానాల గోపీచంద్, కసుకుర్తి శ్రీనివాసరావు, రామిశెట్టి తరుమలదేవి, తులసి బ్రహ్మం, జనసేన నాయకులు బాడిశ మురళీ కృష్ణ, ఈమని కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్‌గడ్డపై కాషాయ జెండా ఎగురవేస్తాం

● మూడెకరాల సామన్యుడికి, మూడువేల ఎకరాల ఆసామికి మధ్య యుద్ధం: ఎంపి బండి సంజయ్‌కుమార్

**నారాయణఖేడ్, నవంబరు 19, ప్రభాతవార్త:** నారాయణఖేడ్‌లో మూడె కరాల సామాన్యు డికి మూడు వేల ఎకరాల ఆసామి మధ్య యుద్ధం మొద లైందని బిజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం సంంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో బిజేపీ అభ్యర్థి జనవడె సంగప్ప తరపున రోడ్‌షో కార్యక్రమం ప్రచారంలో పాల్గొని ఆయన మాట్లాడారు. నారాయణఖేడ్‌లో భవానీ మందిర్ నుంచి ప్రారంభమైన రోడ్‌షో కార్యక్రమం మంగల్‌పేట్ నుంచి రాజీవ్‌గాంధీ చౌరస్తా మీదుగా బసవ్వేరచౌక్ వద్దకు చేరుకుని అక్కడ నిర్వ హించిన రోడ్‌షో కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజల కోసం పోరాడితే కేసిఆర్ ఇచ్చిన గిఫ్ట్ 74 కేసులు అని ఓటుతో కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలకు ఈనెల 30వ తేదిన జరిగే ఎన్నికల్లో నారాయణఖేడ్ ప్రాంత ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. నారాయణ ఖేడ్‌లో 70 ఏళ్లుగా పాలి స్తున్న కుటుంబ పాలనను బద్దలుకొట్టి కాషాయ జెండాను ఎగుర వేయాలని అన్నారు.

నారాయణఖేడ్‌లో బిజేపీ అభ్యర్థి జనవడె సంగప్పకు ఈ ప్రాంత ప్రజలు ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. నారాయణఖేడ్‌లో గత ఎన్నికల్లో ఎందరో నాయకులు ఎన్నో హామీలు ఇచ్చారని అవి ఒకటి కూడా అమలు చేయ లేదని అన్నారు. ఈసారి బిజేపీ అభ్యర్థికి గెలిపిస్తే ఖేడ్ లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ బిఆర్‌ఎస్ పార్టీలు రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తే ఆఐ ఇక్కడున్న రెండు పెద్దకుటుంబాలు నారాయణ ఖేడ్‌ను వెనుకబాటుకు వేశారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో రెండుసార్లు కుటుంబపాలన ఉంటేనే రాష్ట్ర పరిస్థితి ఎట్లుందో చూస్తున్నాం ఆరు లక్షల కోట్ల అప్పుచేసి దివాళా తీయించి పుట్టే బిడ్డపైనా కూడా లక్షా 50వేల అప్పు భారం మోపించే విధంగా ఉందన్నారు. ప్యాక్షన్ కుటుం బాలు కదా.. ఏం చేస్తాయోననే భయం అవసరం లేదన్నారు. సంగప్ప ఉన్నడు, సంగప్ప వెనుక నేనున్నా.. నా వెనుక ది బాస్ మోడీగారు న్నారన్నారు. రాష్ట్రంలో బిజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. పేదలకు ఇళ్లు నిర్మిస్తామన్నారు. పటాన్ చెరువు, ఆదిలాబాద్, పటాన్ చెరువు నారాయణఖేడ్ నియో జకవర్గం మీదుగా రైల్వే లైన్‌ను ఏర్పాటు చేస్తామ న్నారు. కార్యక్రమంలో కర్ణాటక మాజీమంత్రి ఔరాద్ ఎమ్మెల్యే ప్రభు చౌహన్, రజినీకాంత్, సాయిరాం, మాణిక్యం, సాయినాత్, నియోజకవర్గంలోని బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ అసత్య ప్రచారం తిప్పికొడుతూ ప్రజాచైతన్యం పెంచాలి

**ఎన్నికల ప్రచార వ్యూహ కమిటీతో సమావేశమైన విజయశాంతి**



ఆదివారం గాంధీభవన్‌లో టిపిసిసి ఎన్నికల ప్రచార వ్యూహ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న విజయశాంతి

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ విజ యాన్ని అడ్డుకొనేందుకు బిఆర్‌ఎస్, బిజెపి చేస్తున్న అసత్య ప్రచారాలను పకడ్బందిగా తిప్పికొడుతూ ప్రజలను నిరంతరం చైతన్యం చేయాలని తెలంగాణ పిసిసి ప్రచార, ప్రణాళిక చీఫ్ కోఆర్డినేటర్ విజయశాంతి అన్నారు. గాంధీభవనల్ ఆదివారం విజయశాంతి అధ్యక్షతన జరగిన టిపిసిసి ఎన్నికల ప్రచార వ్యూహ కమిటీ సమావేశంలో కన్వీనర్లు కోదండరెడ్డి, మల్లు రవి, రమేష్ ముదిరాజ్, రాములు నాయక్, పారిజాత రెడ్డి, రామమూర్తి నాయక్, కోత్వాల్, పుష్పలీల, తదితరులు హాజరై ప్రచారసరళిపై విస్తృతంగా చర్చించారు. విజయశాంతి మాట్లాడుతూ రాజస్థాన్ ఎన్నికల ప్రచారం ముగియడంతోనే ఈనెల 21 నుంచి వచ్చే అఃల భారత కాంగ్రెస్ నాయకులు ఎక్కడెక్కడ ప్రచారం చేస్తే లాభం కలుగుతుందో అక్కడికి వారిని తీసుకొని వెళ్ళడానికి వ్యూహం తయారించాలని అన్నారు. ముఖ్యంగా 28 వరకు గరిష్ఠప్రయోజనం పొందేలా ప్రచారవ్యూహంతో అడుగులు వేయాలని ఆమె కోరారు. ముఖ్యంగా కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావు వచ్చి అబద్ధాలు ప్రజలకు చెబుతున్నారని వాటిపై వివరణ ఇచ్చుకొని వాస్తవాలు ప్రజలు గుర్తించేలా చేయాలని కోరారు. బిజెపి, బిఆర్‌ఎస్ ఎంఐఎం ఒక్కటే, మోడీ కెసిఆర్ ఒక్కటే అనే విషయం ప్రజలలో చర్చ జరిగేలా చూడాలని ఆమె కోరారు. కోదండరెడ్డి మాట్లాడుతూ ప్రచార కమిటీ చీఫ్ కోఆర్డినేటర్ విజయశాంతి ఖమ్మం, మహ బూబ్‌నగర్, హైదరాబాద్ పరిసరప్రాంతాలలో ప్రచారం చేయాలని సూచించారు. 28వరకు ఏఐసిసి అగ్రనేతలు చేసే ప్రచార షెడ్యూల్‌ను రూపొందించి విడుదల చేయాలని కోదండరెడ్డి కోరారు. మెదక్, రంగారెడ్డి అలపంపూర్‌లో ఏఐసిసి అగ్రనేతలు ప్రచారంకు వస్తున్నారని తెలిపారు. టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి మాట్లాడుతూ అలంపూర్ నల్లగొండలో ఏఐసిసి ప్రెసిడెంట్ మల్లికార్జునఖర్గే ప్రచారం చేస్తారన్నారు.



# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 19, ప్రభాతవార్త:** భారతదేశ మొట్ట మొదటి మహిళా ప్రధాని, స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు అమలాపురం పట్టణంలో ఘనంగా జరిగింది. స్థానిక గోపాల్ బిస్కెట్ కంపెనీ వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకరరావు పాల్గొని ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కామన మాట్లాడుతూ ఇందిరమ్మగా అభివర్ణిస్తూ స్త్రీలు అబలలు కాదు, సబలలు అని నిరూపిస్తూ రాజకీ యాల్లో స్త్రీల యొక్క పాత్ర చాలా ప్రాముఖ్యమని దేశానికి ఎన్నో చిరస్థాయి పథకాలను రూపొందించారన్నారు. ఎన్నో విశిష్ట పథకాలను, ఎమర్జెన్సీ పేరుతో అత్యవసర వ్యవహారాలను చేయగలనటువంటి ఏకైక దేశ ప్రధానిగా కొనియాడారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచి జయంతి కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి నెంబర్ యార్లగడ్డ రవీంద్ర, పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ అయితాబత్తుల సుభాషిణి, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కుడిపూడి శ్రీనివాస్, రాయుడు వెంకటరమణ, రెడ్డి బాబు, మహబూబ్ షకీలా, జోగి అర్జున్‌రావు, దేవరపల్లి రాజేంద్రబాబు, తోపెల్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో 13 ఆదివారాలుగా పేదలకు ఉచిత నాన్‌వెజ్ భోజనం



**జగ్గయ్యపేట, నవంబర్ 19, ప్రభాతవార్త :** నిరుపేద కుటుంబాలకు, రెక్కాడితేగాని డొక్కాడని కుటుంబాలకు ఆదివారం నాన్‌వెజ్ భోజనం రుచి చూడాలనే కోరిక ఉంటుందని, వారి కోసం ప్రతి ఆదివారం రకరకాలైన మాంసాహారాన్ని ఉచితంగా ఏర్పాటుచేస్తున్నామని మాజీమున్సిపల్ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటూరి రాజగోపాల్ (చిన్నా) తెలిపారు. గత 12 ఆదివారాలపాటు కొనసాగించిన విధంగానే ఈ 13వ ఆదివారం కూడా టమాటా చికెన్, బిర్యాణీని పేదలకు పంపిణీచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలోనే ఈకార్యక్రమాన్ని చిన్నా కొనసాగిస్తున్నారు. శబరిమల శ్రీఅయ్యప్పస్వామి దీక్షలో వున్నా నిరుపేదల కోసం ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన సేవలు అందించారు.

# మంగళగిరిలో బిసివై కేంద్ర కార్యాలయం

**మంగళగిరి,నవంబర్ 19,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద,బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యామ్నాయ పార్టీగా బిసివై పార్టీ ఈ ఏడాది జూలై 23వ తేదిన ఆవిర్భావించిందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ అనా న్నరు. ఆదివారం గుంటూరు జిల్లా మంగళగిరి నగరంలో ఏర్పాటుచేసిన బిసివై రాష్ట్ర కార్యాలయాన్ని రామచంద్రయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నాలుగు మాసాలు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. 48 అభ్యర్థులను తెలంగాణ రాష్ట్రంలో బిసివై పార్టీ నుంచి పోటీలో పెట్టడం జరిగిందన్నారు.

# కాంగ్రెస్ కల్లబొల్లి మాటలను నమ్మొద్దు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

## పనిచేయని ఎమ్మెల్యేకు ఓటేసుడెందుకు!

## మంథని నియోజకవర్గాన్ని కెసిఆర్ దత్తత తీసుకున్నట్టే

## భారత జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి:** సర్కారు మాది లేదు.. నేను పనెట్ల చేయాలని ప్రజలకు పనిచేయని ఎమ్మెల్యే మనకెందుకని భారత జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గ పరిధిలోని కాటారం మండలకేంద్రంలో పెద్దపల్లి ఎంపి బోర్లకుంట వెంకటేష్ నేత, ఇన్‌చార్జి ఈద శంకర్‌రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, మంథని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుతో కలిసి ప్రజాఆశీర్వాద సభకు ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో పుట్ట మధును గెలిపిస్తే కేసిఆర్ సర్కారు ఏర్పడ్డాక వుయ్యి కోట్ల నిధులను మంజూరు చేసేందుకు కెసిఆర్ హామీ ఇచ్చారన్నారు. కెసిఆర్ నియోజకవర్గం మాదిరిగా మంథని నియోజకవర్గంపై కేసిఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో వస్తుందని అవి గ్యారంటీలు కాదని వాటికి వారంటీ కూడా ఉండదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల కల్లబొల్లి మాటలను నమ్మొద్దని, వారికి ఓటేసి 10 ఏండ్ల కిందటి పరిస్థితులను మనం తెచ్చుకోవద్దని అన్నారు. రాష్ట్రంలో 24గంటల విద్యుత్ అందిస్తున్నది కేవలం తెలంగాణ రాష్ట్రం, ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్‌కు పట్టం కడితే విద్యుత్ కోతలు తప్పవని, అందరూ ఆగం కావల్సి వస్తుందన్నారు. భూమి లేదు రైతుబంధు వస్తలేదు అనుకునే వారికి రూ.3వేలు సౌభాగ్యలక్ష్మి పథకం కింద అందిస్తామని తెలిపారు. రేషన్ కార్డు పొందిన ప్రతి ఒక్కరికి కెసిఆర్ రక్ష అనే దానితో రూ.5లక్షల బీమా ప్రతి ఇంటికి వర్తించేలా ఉంటదని తెలిపారు. కేసిఆర్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే ఆరోగ్యశ్రీ ద్వారా రూ.15లక్షల వరకు కూడా ఆసుపత్రి ఖర్చుల కింద భరించుకుంటుందని తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండి అన్నింటికీ ధరలు పెంచేసిందని అన్నారు. అధికారంలోకి రాగానే గ్యాస్ సీలిండర్ ధర రూ.400కే వచ్చేలా చేస్తామని అన్నారు. ఈప్రాంతంలో అసైన్డ్ భూములలో అనేక సమస్యలు ఉన్నాయని, అధికారంలోకి రాగానే అసైన్డ్ భూములకు కూడా పూర్తి హక్కులు కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్‌ఎస్ పార్టీ కాటారం, మహముత్తారం, పలిమెల మండలాల అధ్యక్షులు తోట జనార్ధన్, కల్వచర్ల రాజు, జవ్వాజి తిరుపతి, బిఆర్‌ఎస్ పార్టీ మంథని డివిజన్ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, బిఆర్‌ఎస్ పార్టీ కాటారం మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, బిఆర్‌ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దుకాణాలు, హోటళ్లు, పబ్‌లు, బార్లకు సవరించిన వేళలు

**హైదరాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త:** జంట నగరాలలో హోటళ్లు, రెస్టారెంట్లు, బార్లు, మద్యం దుకాణాలు, పబ్‌లకు టైం టేబుల్‌ను సిటీ పోలీసు శాఖ ప్రకటిం చింది. ఈ మేరకు కొత్వాల్ సందీప్ శాండిల్యా ఆదివారం నాడు ఆదేశాలు జారీచేశారు. దుకాణాలు ఉదయం తొమ్మిది గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు, హోటళ్లు, రెస్టారెంట్లు ఉదయం ఐదు గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు తెరిచి వుంచేందుకు అనుమతిచ్చారు. బార్ అండ్ రెస్టారెంట్లు సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం పది గంటల నుంచి అర్ధరాత్రి 12 గంట వరకు, శని, ఆదివారాల్లో ఉదయం పది గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు తెరిచి వుంచేందుకు అ నుమతించారు. కాగా పబ్‌లు సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం పది గంటల నుంచి అర్ధరాత్రి 12 గంట వరకు, శని, ఆదివారాల్లో ఉదయం పది గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు తెరిచి వుంచేందుకు అనుమతించారు. మద్యం దుకాణాలు ఉదయం పది గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు తెరిచి వుంచేందుకు అనుమతించారు. ఈ ఆదేశాలను ఎవరు ఉల్లంఘించినా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు.

# నారాయణఖేడ్‌లో మొదలైన ఆట

## భయపడాల్సిన పనిలేదు: ఎంపి బండి సంజయ్‌కుమార్

**నారాయణఖేడ్, నవంబరు 19, ప్రభాతవార్త:** నారాయణఖేడ్‌లో ఎవరు భయపడాల్సిన పనిలేదని మీ వెనుక మేం ఉన్నామని ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో ఆదివారం బిజేపీ అభ్యర్థి జనవాడే సంగప్ప తరపున ఎన్నికల ప్రచా రంలో భాగంగా రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల్లో భాగంగా నారాయణఖేడ్‌కు విచ్చేసిన బిజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు ప్రజలు బ్రాహ్మరథం పట్టారు. బిజేపీ అభ్యర్థి సంగప్పతో కలిసి మా ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న రాజశ్యామల యాగానికి హాజరైన బండి సంజయ్ అక్కడి నుంచి భవానీ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి మంగల్‌పేట్ మీదుగా రాజీవ్‌గాంధీ చౌక్ మీదుగా బసవేశ్వర చౌక్ వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. నారాయణఖేడ్ ప్రాంత ప్రజలు ఒక సారి ఆలోచించి బిజేపీ అభ్యర్థి జనవాడే సంగప్పకు అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఈ ప్రాంతాన్నిఅన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. మనం తెలంగాణలో ఉన్నామా అనిపిస్తుంది .. నీళ్లు లేవు, పనులు లేవు, ఉద్యోగాలు లేవు, ఇళ్లు లేవు, ఇడి చూస్తుం టే ఈ ప్రాంతం చాలా వెనుకబాటుకు గురైందన్నారు. ఒక వైపు మంజీరా ..ఇంకో వైపు సింగూరు మరో వైపు నిజాంసాగర్, నాలుగో దిక్కు నల్లవాగు, అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా ఉందన్నారు. తెలంగాణలో బిఆర్‌ఎస్ కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నా యని అన్నారు. ఖేడ్‌లో 60 సంవత్సరాల నుంచి మూడు కుటుంబాల పాలనే కొనసాగుతుందన్నారు. ఈనెల30 జరిగే ఎన్నికల్లో బిజేపీ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో సంగప్పకు గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఔరద్ ఎమ్మెల్యే ప్రభుచౌహాన్, రజినీకాంత్, సంగమేశ్వర్, పట్నం మాణిక్యం కాశీనాథ్, సాయిరాం, నియోజకవర్గంలోని కార్యకర్తలు తదతరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో వచ్చేది డబుల్ ఇంజిన్ సర్కార్

## బిజెపి అధికార ప్రతినిధి అమర్‌నాథ్

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త** :తెలంగాణలో ఖచ్చితంగా డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందని బిజెపి అధికార ప్రతినిధి అమర్‌నాథ్ అన్నారు. ఆదివారం బిజెపి మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపిని గెలిపించుకోవడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. మేనిఫెస్టో అనేది ప్రజలకు సుపరిపాలన ఎలా అందిస్తామనే దానికి ప్రమాణపత్రం అన్నారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలు మాత్రం అర్రాస్ పాట పాడినట్లుగా మేనిఫెస్టోను ప్రకటించారన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, యువత, మహిళలు, వృద్ధులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు అవసరమయ్యే విధంగా మేనిఫెస్టో రూపకల్పన జరిగిందన్నారు. మేనిఫెస్టో అంటే ఒక భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లా భావిస్తున్నామన్నారు. మేనిఫెస్టోను ప్రమాణ పత్రంగా తీసుకుంటూ రాష్ట్రంలో బిజెపి గెలిచాక మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి అంశాన్ని అమలు చేసి తీరుతాం అన్నారు.

# ఎన్నికల ముందే దళిత సిఎం ప్రకటన చేయాలి: వైఎస్ షర్మిల

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ నోట మళ్లీ దళిత ముఖ్యమంత్రి మాట రావడానికి ఎన్నికలే కారణం అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. దళితుల బిడ్డల ఓట్లు అవసరమైతే గానీ దొరకు 10 సంవత్సరాల కింద ఇచ్చిన మాట గుర్తుకురాలేదన్నారు. తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి దళితుడే అంటూ ఉద్యమంలో దొంగ మాటలు చెప్పి మోసం చేశారన్నారు. స్వరాష్ట్రంలో రెండుసార్లు పీటమెక్కి దళిత సిఎం అని ఏనాడూ అనలేదని, దళితులను అవమానించారన్నారు. కనీసం రెండో దఫా ఉప ముఖ్య మంత్రి కూడా ఇవ్వకుండా దళిత సమాజాన్ని కించపరిచారన్నారు. పాలనలో సంక్షేమాన్ని తుంగలో తొక్కి, మూడెకరాల భూమి నుంచి దళితబంధు వరకు ఇబ్బందులే అన్నారు. డబుల్ బెడ్ ఇండ్ల నుంచి కార్పోరేషన్ దుకాణాల వరకు అన్ని మోసాలే అన్నారు.

# ఎన్నికల ప్రచారంలో క్రికెట్ ఫీవర్!

## ఏమాత్రం సమయం దొరికినా టివిల ముందుకే

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం వేడెక్కింది. ప్రధాన పార్టీల నుంచి బరిలో నిలిచిన అభ్యర్థులు వ్యూహ ప్రతి వ్యూహాలతో దూసుకుపోతున్నారు. అభ్యర్థుల మధ్య ప్రచార పోరు నువ్వా నేనా అనే రీతిలో సాగుతోంది. పోలింగ్ తేదీకి సమయం ఇంకా పది రోజులే ఉండటంతో రాజకీయ పార్టీలన్నీ ప్రచారంలో దూకుడు పెంచాయి. ఓ వైపు జోరుగా ఎన్నికల ప్రచారం నడుస్తున్న వేళ మరోవైపు క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ ఫీవర్ కూడా గట్టిగానే సాగింది. ఆదివారం సెలవు దినం కావడంతో ప్రజలంతా ఇళ్లకే పరిమితమయ్యారు. దీంతో ఆయా పార్టీల అభ్యర్థులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. అభ్యర్థులు అపార్ట్‌మెంట్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నేతలు, కార్యకర్తలు ఓ వైపు ప్రచారంలో పాల్గొంటూనే మరోవైపు క్రికెట్ పైనా ఆసక్తిని కనబరిచారు. అటు అభ్యర్థులు కూడా ప్రచారాన్ని నిర్వహిస్తూనే మధ్య మధ్యలో తమకెంతో ఇష్టమైన క్రికెట్ మ్యాచ్‌ను కూడా వీక్షించారు. అయితే, అటు కార్యకర్తలు ఇటు ఓటర్లలో కూడా క్రికెట్ అభిమానులు ఉండటంతో ప్రచార కార్యక్రమాలకు కూడా క్రికెట్ ఫీవర్ అంటుకుంది. అసలే వరల్డ్ కప్ అందులోనూ భారత్ ఆస్ట్రేలియా మధ్య ఫైనల్ మ్యాచ్ కావడంతో సమయం ఎప్పుడు దొరికితే అప్పుడు వీక్షిస్తూ ఎంజాయ్ చేశారు. ప్రచారంలో ఏమాత్రం సమయం దొరికినా తమ మొబైల్స్‌లో మ్యాచ్‌ను వీక్షించారు. మరోవైపు, భారత్ ఆస్ట్రేలియా మధ్య ఫైనల్ మ్యాచ్ కావడంతో హోటళ్లు, రెస్టారెంట్లు, పబ్లిక్ ప్లేస్‌లలో భారీ డిజిటల్ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్రికెట్ అభిమానులు ఎక్కడికి వెళ్లినా ఈ డిజిటల్ స్క్రీన్లు ఉన్న రెస్టారెంట్లకు వెళ్లడానికే ఆసక్తి కనబరిచారు.

# ట్రై కమిషనరేట్లలో ఆగని రేషన్ బియ్యం స్మగ్లింగ్

- ప్రతీనెల 50 వేల కిలోల బియ్యం అక్రమ రవాణా
- శివార్లలో రహస్య గోదాములు.. అక్కడి నుంచి కర్ణాటక, మహారాష్ట్రకు తరలింపు.. స్మగ్లర్ల మధ్య పలుమార్లు గొడవలు

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :** జంట నగరాలు, శివారు ప్రాంతాలలో రేషన్ బియ్యం స్మగ్లింగ్ ఆగడం లేదు. పోలీసులతో పాటు పౌర సరఫరాల విభాగం సిబ్బంది రేషన్ దుకాణాలపై నిఘా వుంచడంతో పాటు బియ్యం అక్రమంగా తరలిస్తున్న వారిని తరచూ పట్టుకుంటున్నా స్మగ్లింగ్ దందా నిరంతరాయంగా కొనసాగుతూ నే వుంది. పోలీసుల అంచనా ప్రకారం ప్రతీ నెల సుమారు 50 వేల కిలోల రేషన్ బియ్యం స్మగ్లింగ్ అవుతున్నట్లు తెలిసింది. మొదట ఈ బియ్యాన్ని శివార్లలో రహస్య ంగా వున్న గోదాముల్లోకి తరలించి అక్కడి నుంచి కర్నాటక, మహారాష్ట్రకు అక్రమంగా రవాణా చేస్తున్నారు.

ప్రభుత్వం బీద, మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా అందజేస్తున్న రేషన్ బియ్యంలో చాలా వరకు అక్రమార్కుల పాలవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ దందా జరుగుతు న్నా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో ఎక్కువగా జరుగుతోందని పోలీసు గణాంకాలు చెబుతున్నాయి.

సగటున ప్రతీ కుటుంబంలో పది కిలోల ను ంచి 20 కిలోల వరకు ఉచిత బియ్యాన్ని సర్కారు అందజేస్తోంది. ఈ బియ్యం కొన్నిసార్లు సన్న బియ్యం (సోనా మసూరీ), ఇంకొన్ని సార్లు దొడ్డు బియ్యం (హంస బి య్యం) ఇస్తున్నారు. సన్న బియ్యం అందజేసిన సమయంలో వీటిని ఎవరూ అమ్మడం లేదు. కానీ దొడ్డు బియ్యం ఇచ్చిన సమయంలో వాటిని చాలా మంది రేషన్ షా పుల వద్దే కిలో పది రూపాయలకు అమ్మేస్తున్నారు. మరికొందరు తమ ఇళ్లకు తెచ్చిన తరువాత దళారులకు అమ్మేస్తున్నారు. ఇంకొన్ని సందర్భాలలో రేషన్ దుకాణాల డీ లర్లే దొడ్డు బియ్యాన్ని తీసుకుని, కిలో పది రూపాయల చొప్పున కార్డులు కలిగిన వారిని నగదు ఇచ్చేస్తున్నారు. ట్రై కమిషనరేట్లలో దొడ్డు బియ్యం సేకరణకు ప్రత్యేకంగా కొందరు దళారులను స్మగ్లర్లు నియమించుకున్నారు. ఈ దళారులు మురికివాడలతో పాటు బీద, మధ్య తరగతి ప్రజలు వుండే బస్తీలలో తిరుగుతూ దొడ్డు బియ్యాన్ని సే కరిస్తారు. కిలో బియ్యం పది రూపాయలకు సేకరిస్తారు. దీని తరువాత ఈ బియ్యాన్ని శివార్లలోని పలుచోట్ల రహస్యంగా వుండే గోదాముల్లోకి తరలిస్తారు. ఈ గోదా ముల్లో వేల కిలోల బియ్యాన్ని నిలువ చేస్తారు. అనంతరం ఈ బియ్యాన్ని 50 కిలోల నుంచి వంద కిలోల బస్తాలుగా మార్చి కర్నాటక, మహారాష్ట్రకు తరలిస్తారు.

ఈ రెండు రాష్ట్రాలలో వరిసాగు తక్కువగా వుండడం, వినియోగం ఎక్కువగా వుండడంతో తెలంగాణ రేషన్ బియ్యం (దొడ్డు బియ్యం)కు బాగా డిమాండ్ వుంది. ఇక్కడ ప ది రూపాయలకు కొంటున్న దొడ్డు బియ్యాన్ని కర్నాటక, మహారాష్ట్రలో కిలో 35 రూపాయల వరకు అమ్ముతున్నారు. కర్నాటక, మహారాష్ట్రలో దొడ్డు బియ్యం వాడకం ఎక్కువగా వుండడం కూడా దీనికి బాగా డిమాండ్ ఏర్పడింది.

### తెలంగాణ దొడ్డు బియ్యంతో మహారాష్ట్రలో బొంబాయి రవ్వ, ఉప్మా రవ్వ, ఇడ్లీ రవ్వల తయారీ

ఇక తెలంగాణ రేషన్ బియ్యం (దొడ్డు బియ్యం)తో మహారాష్ట్రలో బొంబాయి రవ్వ, ఉప్మా రవ్వ, ఇడ్లీ రవ్వ తయారవుతోందని పోలీసులు చెబుతున్నారు. ముఖ్యంగా బొంబాయి రవ్వలో తెలంగాణ రేషన్ బియ్యం కీలకంగా వుందని వారంటున్నారు. మహారాష్ట్రలో బియ్యం ధరలు ఎక్కువగా వుండడం వల్ల తెలంగాణ నుంచి అక్రమం గా తరలించి అక్కడ దీనిని బొంబాయి రవ్వగా మారుస్తున్నట్లు గతంలో అనేకమార్లు వెల్లడయిన విషయాన్ని పోలీసులు ఉదహరించారు.

మహారాష్ట్రలో వరిసాగు అంత గా లేక పోవడం వల్ల అక్కడి మిల్లర్లు బొంబాయి రవ్వ, ఉప్మా రవ్వ, ఇడ్లీ రవ్వల తయారీలో తెలంగాణ రేషన్ బియ్యాన్ని వాడుతున్నారని పోలీసులు చెబుతున్నారు.

బొంబాయి రవ్వ, ఉప్మా రవ్వ, ఇడ్లీ రవ్వకు దేశ వ్యాప్తంగా మంచి డిమాండ్ వుండడం, వీటిని అన్ని ప్రాంతాల వారు ఎక్కువగా వాడుతుండడంతో తెలంగాణ నుంచి రేషన్ బియ్యం మహారాష్ట్ర మిల్లర్లకు అక్రమంగా తరలి వెళుతోంది. మహారాష్ట్రతో పాటు కర్నాటకలోని పలుచోట్ల గల బొంబాయి రవ్వ, ఉప్మా రవ్వ, ఇడ్లీ రవ్వల త యారీ యూనిట్లకు తెలంగాణ రేషన్ బియ్యం తరలుతోంది. మొత్తం మీద ట్రై కమిషనరేట్ల నుంచి నెలకు సుమారు 50 వేల కిలోల వరకు రేషన్ బియ్యం కర్నాటక, మహారాష్ట్రలకు తరలి వెళుతోందని పోలీసులు అంచనా వేయసాగారు.

ఈ క్రమంలో పలుమార్లు స్మగ్లర్లలో పరస్పరం గొడవలు జరిగిన ఉదంతాలు కూడా వున్నాయి. ఈ గొడవల కారణంగా హైదరాబాద్‌లో ఒకరు, సంగారెడ్డిలో మరొకరు హత్యకు గురయ్యారు. రేషన్ బియ్యం స్మగ్లర్లు తరచూ దొరికిపోతున్నా ఈ దందా మాత్రం ఆగకపోవడం గమనార్హం.

# విద్యుత్ సరఫరా ఒప్పందాలు పొడిగింపు

## పాత జెన్‌కోలకే మరోసారి అవకాశం

## దీర్ఘకాలిక అగ్రిమెంట్ల గడువు 11 నెలల పెంపు

## ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త** విద్యుత్ సరఫరా చేసే విషయంలో పాత కంపెనీలకే ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ ప్రాధాన్యతనిచ్చింది. దేశంలోని మూడు విద్యుత్ ఎక్స్ఛేంజీలలో ఒకటైన ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ వచ్చే ఏడాది నుండి ప్రస్తుతం ఒప్పందాలు చేసుకుంటున్న విధంగా మూడు నెలలకు బదులుగా 11 నెలల వరకూ దీర్ఘకాలిక ఒప్పందాలను (ఎల్‌డిసిలు) అందించాలని యోచిస్తోంది. ఇందుకు గాను విద్యుత్ పంపిణీ కోసం ఆటోమేటెడ్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌ను అందించేందుకు ఉద్దేశించిన ప్రముఖ శక్తి మార్పిడి సంస్థ ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ కీలక నిర్ణయం తీసుకుంది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (సిఇఆర్‌సి) ఆమోదానికి లోబడి 2024 జనవరి నాటికి 11 నెలల వరకూ దీర్ఘకాలిక ఒప్పందాలను ప్రారంభించనుంది. ఇప్పటికే చేసుకున్న దీర్ఘకాలిక ఒప్పందాల గడువును పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త కాంట్రాక్టులకు సంబంధించి ప్రస్తుతం మూడు నెలల కాంట్రాక్టుల మాదిరిగా కాకుండా పాత పంపిణీ సంస్థల ఒప్పందాలను పొడిగించడం ద్వారా విద్యుత్ ఉత్పత్తిని సమర్థవంతంగా నిర్వహించడం, అందుకు అనుగుణంగా ప్రణాళికా బద్దంగా ముందుకు వెళ్లేందుకు సహాయపడతాయని భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే కరెంట్ సరఫరా చేసే విషయమై విద్యుత్ ఉత్పత్తి సంస్థలతో (జెన్‌కోలు) చేసిన అగ్రిమెంట్ల కాలపరిమితిని మరో 11 నెలల పాటు పొడిగిస్తూ తాజాగా ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ పొడిగించింది. ఈ పొడిగింపు రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కమ్‌లు) వారి కాలానుగుణంగా స్థాని కంగా కరెంటుకు ఉన్న డిమాండ్‌ను తీర్చడానికి అనుగుణంగా విద్యుత్ సేకరణను సమర్ధ వంతంగా చేసే వీలుం టుందని ఈ సంద ర్భంగా వెల్లడించింది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ప్రమాణాల ప్రకారం ఒక సంవత్సరం వరకూ ఉండే ఒప్పందాలను స్వల్పకాలికంగా పరిగణించబడతాయని పేర్కొంది. అయితే నిబంధనలకు ముందు ఇటువంటి ఒప్పందాలు 90 రోజులకూ అనుమతించబడ్డాయి. ఇది స్వల్పకాలిక మార్కెట్ నుండి ఎక్కువ కాలం పాటు విద్యుత్ సేకరణను పరిమితం చేస్తుందని ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ తెలిపింది. గత ఏడాది జూన్ 27వ తేదీ నుండి 90 రోజుల ఒప్పందాలను ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజీ ప్రారంభించగా, మరో రెండు ఎక్స్ఛేంజ్‌లు హిందుస్థాన్ పవర్ ఎక్స్ఛేంజ్, పవర్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్ కూడా ఇలాంటి ఒప్పందాలను అందించడం మొదలు పెట్టాయి. అయితే అధిక బొగ్గు ధరల కారణంగా విద్యత్ ఉత్పత్తి సంస్థలు తాము చేసుకున్న ఒప్పందాల ప్రకారం కరెంటు సరఫరా చేయడంలో విఫలమయ్యాయి. అలాగే ద్వైపాక్షిక ఒప్పందాలుగా పిలవబడే ఇలాంటి కాంట్రాక్టులు, డిస్కంల ద్వారా స్వల్పకాలిక విద్యుత్ సేకరణకు వేదిక అయిన ప్రభుత్వ డిస్కవరీ ఆఫ్ ఎఫిషియెంట్ ఎలక్ట్రిసిటీ ప్రైస్ (డీఈపీ) పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయి. దాదాపు 50 బిలియన్ యూనిట్ల (బియు) కాంట్రాక్టులు ఈ పోర్టల్‌లో అందుబాటులో ఉంచాయి. అయితే సాధారణంగా చల్లని వాతావరణం నెలకొనే సెప్టెంబరు, అక్టోబరులో దేశ వ్యాప్తంగా విద్యుత్ వినియోగం పెరగడంతో ఎక్స్ఛేంజ్‌లలో దీర్ఘకాలిక ఒప్పందాలకు డిమాండ్ బాగా పెరిగింది. ఈ నేపథ్యంలో జెన్‌కోల ఒప్పందాలను 11 నెలలకు పొడిగిస్తూ సెంట్రల్ ఎలక్ట్రిసిటీ ఏక్స్ఛేంజ్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు వెల్లడించింది.

# ఇందిరాగాంధీకి గాంధీభవన్‌లో ఘనంగా నివాళి

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త** స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 106వ జయంతి పురస్కరించుకొని హైదరాబాద్‌లో కాంగ్రెస్ నాయకులు ఆదివారం నివాళి అర్పించారు. నక్లెస్ రోడ్డులో ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళ్ళు అర్పించారు. అలాగే గాంధీభవన్‌లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళ్లు అర్పించారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ దేశం కోసం చేసిన సేవలు గుర్తుచేసుకొని ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్ళడానికి పునరంకితం అవాలని సంకల్పం చెప్పుకున్నారు.

# దేశ ప్రజలను బిజెపి, రాష్ట్ర ప్రజలను బిఆర్‌ఎస్ దగా చేశాయి

## సిపిఐ సీనియర్ నేత నారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ సీనియర్ నాయకుడు నారాయణ

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోటీపడుతూ అన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలను విడుదల చేశారని సిపిఐ సీనియర్ నాయకుడు నారాయణ మండిపడ్డారు. యువతకు భ్రమలు కల్పించి ఏమీ చేయలేదన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం కనీస పోటీ పరీక్షలు నిర్వహించలేకపోయిందన్నారు. దేశ ప్రజలకు బిజెపి, రాష్ట్ర ప్రజలను బిఆర్‌ఎస్ దగా చేశాయన్నారు. ఒకప్పుడు దళితుడిని సిఎం చేస్తానని కెసిఆర్ అన్నారు. ఇప్పుడు బిసిని సిఎం చేస్తామని బిజెపి చెబుతోందని సెటైర్ వేశారు. బిసని సిఎం చేస్తానని చెబుతున్న బిజెపి ఉన్న బిసి అధ్యక్షుడిని తొలగించిందన్నారు. ఎప్పుడైతే ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ లిక్కర్ స్కాం నుంచి తప్పించారో అప్పుడే బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు ఒక్కటేనని బయటపడిందన్నారు. ఓట్ల కోసం బిఆర్‌ఎస్ నానా గడ్డి కరుస్తుందన్నారు. బిజెపి, ఎంఐఎం, ఒక్కటి కాకపోతే గోషామహల్‌లో ఎంఐఎం ఎందుకు పోటీలో లేదని ప్రశ్నించారు. జలగం వెంగళరావు వారసుడు వెంకట్రావ్ బి ఫాం కొనుక్కును దుస్థితి పట్టిందన్నారు. ఎప్పటికైనా బిఆర్‌ఎస్, బిజెపి ఒక్కటే అని ప్రజలు ఆలోచించాలన్నారు. ఒకే దెబ్బకు మూడు పిట్టలు ఖతం అవుతాయన్నారు.

# హైదరాబాద్‌లో రూ.97.30 లక్షల హవాలా నగదు పట్టివేత




టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడిన హవాలా డబ్బుతో నిందితులు

**హైదరాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికల వేళ హవాలా నగదు, అక్రమ నగదు తరలింపు ఆగడం లేదు. పోలీసులు వరుసగా దాడులు చేస్తూ పదుల కోట్ల రూపాయల నగదును పట్టుకుంటున్నా మరికొందరు భారీ నగదుతో దొరికిపోతూనే వున్నారు. ఈ క్రమంలో ఆదివారం నాడు పంజగుట్ట వద్ద ఇన్నోవా కారులో 97.30 లక్షల రూపాయల హవాలా నగదును తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డి సిపి నికితా పంత్ మీడియాకు వెల్లడించారు. వరంగల్‌కు చెందిన మండ అనిల్ గౌడ్ (31), శివార్లలోని బోడుప్పల్‌లో వుంటూ హైదరాబాద్‌కు చెందిన సివిల్ కాంట్రాక్టర్ రాజు వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనితో పాటు మహబూబాబాద్‌కు చెందిన ఆర్వుల రవి (35) అనే వ్యక్తి కూడా డ్రైవర్‌గా వున్నాడు. తన యజమాని ఆదేశాల మేరకు అనిల్ గౌడ్, రవిలు ఆదివారం ఉదయం సోమాజిగూడలో గల తిరుమల్ రెడ్డి అనే వ్యక్తికి చెందిన కార్యాలయం నుంచి 97.30 లక్షల రూపాయలను తీసుకుని, దానిని ఇన్నోవా కారు (నంబర్ ఎపి 28 సిఎ 1189)లో భద్రంగా దాచివుంచారు. అనంతరం ఈ నగదును హనుమకొండలోని తిరుమల్ రెడ్డి కార్యాలయానికి తరలి స్తుండగా పంజాగుట్ట వద్ద ఉదయం పది గంటల సమయంలో ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి నేతృత్వంలోని పోలీసులు వాహనాల తనిఖీ చేస్తు ఒడగా అనిల్ గౌడ్, రవిలు ప్రయాణిస్తున్న కారు వేగంగా వెళ్లడం గమనించారు. అనంతరం ఈ కారును ఆపి సోదా చేయగా 97.30 లక్షల రూపాయల నగదు వుంది. ఈ నగదుకు సంబంధించి అనిల్ గౌడ్, రవి ఎలాంటి సమాధానం చెప్పలేక పోయారు. పత్రాలు కూడా చూపలేక పోయారు. తాము ఎవరి దగ్గర పనిచేస్తున్నామనే విషయాన్ని చెప్పడంతో పాటు ఈ నగదు ఎక్కడ తీసుకుంది...? ఎక్కడకు తరలిస్తు న్నదీ... వివరించారు. అయితే ఈ నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేక పోవడ ంతో హవాలా నగదుగా పోలీసులు తేల్చి దానిని జప్తు చేశారు. పట్టుబడ్డ నగదును ఐటి శాఖకు అప్పగించి. ఈ కేసు తదుపరి విచారణ కోసం నిందితులను, కారును పంజాగుట్ట పోలీసులకు అప్పగించారు.



# వరల్డ్‌కప్ ఆసీస్‌దే

## 6 వికెట్ల తేడాతో భారత్‌పై ఆస్ట్రేలియా ఘన విజయం
## ఉత్కంఠ పోరులో ఆరోసారి కప్ కైవసం
## తక్కువ స్కోర్లకే ఔటయిన భారత్ స్టార్ బ్యాట్స్‌మన్

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** విశ్వకప్ విజేతగా ఆస్ట్రేలియా నిలిచింది. భారత్‌పై 6 వికెట్ల తేడాతో వరల్డ్ కప్ ఫైనల్ సమరంలో 4 వికెట్లు కోల్పోయి 43 ఓవర్లలో భారత్ నిర్దేశించిన 241 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. దీంతో ఆసిస్ చేతిలో భారత్ క్రికెట్ జట్టుకు మరోసారి ఘోర పరాభవం తప్పలేదు. ప్రపంచ కప్‌ను సాధించడంలో కోట్లాది మంది భారతీయల ఆశలపై రోహిత్ సేన నీళ్లు చిమ్మింది. వన్డే వరల్డ్ కప్ మెగా టోర్నీ మొత్తం అద్భుతమైన బౌలింగ్, బ్యాటింగ్‌తో ఇరగదీసిన భారత్ జట్టు ఫైనల్‌లో మాత్రం చతికిలపడిపోయింది. బ్యాటింగ్ వైఫల్యానికి తోడు, నాసిరకమైన బౌలింగ్‌తో భారత్ జట్టుకు ఓటమి ఎదురైంది. ఇదే సమయంలో అటు ఔటింగ్‌లో, ఇటు బ్యాటింగ్‌లో రాణించిన ఆస్ట్రేలియా 6వ సారి వరల్డ్ కప్ టైటిల్‌ను దక్కించుకుంది. ట్రావిస్ హెడ్ 120 బంతుల్లో 137 పరుగులు, 15 ఫోర్లు, 4 సిక్సర్లు, సెంచరీతో చెలరేగగా, మార్నస్ లబూషేన్ 110 బంతుల్లో 58 పరుగులు, 4 ఫోర్లతో నాటౌట్‌గా రాణించి ఆసిస్‌కు వరల్డ్ కప్ ట్రోఫీని అందించారు. అయితే స్వల్ప లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియాకు వరుసగా షాక్‌లు తాకాయి. రెండో ఓవర్లోనే షమీ 7 పరుగులు చేసిన డేవిడ్ వార్నర్‌ను ఔట్ చేయగా, మిచెల్ మార్ష్‌ను 15 పరుగులకే బుమ్రా ఐదో ఓవర్లో ఔట్ చేశాడు. తన మరుసటి ఓవర్లోనే బుమ్రా 4 పరుగులు చేసిన స్మిత్‌ను కూడా ఔట్ చేశాడు. 47 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయిన దశలో ట్రావిస్ హెడ్ మరోసారి ఆస్ట్రేలియా జట్టుకు ఆపద్బాంధవుడి పాత్రను పోషించాడు. భారత్ బౌలర్లు కట్టడి చేసినప్పుడు సంయమనంతో ఆడిన హెడ్ ఆ తర్వాత క్రీజులో కుదురుకున్నాక బ్యాట్‌కు పని చెప్పాడు. లబూషేన్ కూడా అతడికి తోడ్పాటునందించడంతో హెడ్ వీరవిహారం చేశాడు. అర్థ సెంచరీ తర్వాత మరింత దూకుడు పెంచిన హెడ్ 95 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేవాడు. ఈ విధంగా హెడ్, లబూషేన్‌లు క్రీజులో పాతుకుపోవడంతో భారత్‌కు వికెట్ల రాకే గగనమైంది. ఈ ఇద్దరూ కలిసి నాలుగో వికెట్‌కు 192 పరుగులు జోడించి ఆసిస్‌కు తిరుగులేని విజయాన్ని అందించారు. కాగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత్ జట్టు తొలి నుండి వైఫల్యం చెందుతూ వచ్చింది. టోర్నీ అసాంతం పరుగుల వరద పారించిన భారత స్టార్ ఆటగాళ్లు ఫైనల్‌లో మాత్రం పేలవంగా ఆడారు. బ్యాంటిగ్, బౌలింగ్‌లోనూ ఏ మాత్రం రాణించ లేకపోయారు. నిర్ణీత 44.5 ఓవర్లలో 241 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా అవలీలగా అధిగమించింది. అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం జరిగిన ప్రపంచ కప్ టైటిల్ పోరులో భారత్ తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. అయితే మొదటి నుండి రోహిత్ సేన తడబడుతూ వచ్చింది. దీంతో భారత్ వికెట్లు వరుసగా కూలాయి. ఆసిస్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడమే గాక, మిడిల్ ఓవర్స్‌లో పరుగుల కట్టడి చేసి భారత్‌ను పరుగులు చేయకుండా నిలువరించారు. ఓపెనర్ శుభమన్ గిల్ 7 బంతుల్లో 4 పరుగులకే ఔట్ అయ్యాడు. స్టార్క్ బౌలింగ్‌లో 4.2 ఓవర్లకు ఆడమ్ జంపా చేతికి క్యాచ్ ఇచ్చాడు. దీంతో 30 పరుగుల వద్ద భారత్ తొలి వికెట్‌ను నష్టపోయింది. తర్వాత బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ 4 పరుగులకే ఔట్ అయ్యాడు. కిమిన్స్ బౌలింగ్‌లో షాట్ ఆడటానికి ప్రయత్నించి జోష్ ఇంగ్లిస్‌కు క్యాచ్ ఇచ్చాడు. మరో ఓపెనర్ రోహిత్ శర్మ 31 బంతుల్లో 47 పరుగులు, 4 ఫోర్లు, 3 సిక్సర్లు చేసి త్రుటిలో హాఫ్ సెంచరీ మిస్ అయ్యాడు. అయితే కొద్ది సేపు రోహితో విరాట్ కోహ్లీ బ్యాట్‌ను ఝుళిపించి 63 బంతులకు 54 పరుగులు చేసి స్కోరు బోర్డును మరింతగా పెంచాడు. ఆ తర్వాత వచ్చిన కేఎల్ రాహుల్ 66 పరుగులు, 4 ఫోర్లతో క్రీజులో నిలకడగా ఆడి భారత్ స్కోరును పరుగెత్తించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన రవీంద్ర జడేజా 22 బంతుల్లో 9 పరుగులు, సూర్యకుమార్ యాదవ్ 28 బంతుల్లో 18 పరుగులు, ఒక ఫోరు చేసి పెవిలియన్ చేరాడు. ఇక శ్రేయస్ అయ్యర్ 3 బంతుల్లో 4 పరుగులు, ఒక ఫోర్ చేయగా, మొహమ్మద్ షమీ 10 బంతుల్లో 6 పరుగులు, ఒక ఫోరు, జసప్రీత్ బుమ్రా 3 బంతుల్లో ఒక పరుగు, కులదీప్ యదవ్ 18 బంతుల్లో 10 పరుగులు, మహ్మద్ సిరాజ్ 8 బంతుల్లో9 పరుగులు, ఒక ఫోర్ చేసి తేలిపోయారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్కార్క్ ఒక దాని వెంబడి మరొకటిగా 3 వికెట్లు తీయగా, జోష్ హాజెల్‌వుడ్ 2 వికెట్లు, పాట్ కమ్మిన్స్ 2 వికెట్లు, గ్లెన్ మాక్స్‌వెల్ ఒక వికెట్, ఆడమ్ జంపా మరోక వికెట్‌ను పడగొట్టాడు.

## భారత్ జట్టుకు కొత్త కెప్టెన్



### టీ-20 మ్యాచ్‌లకు సారథిగా సూర్యకుమార్!
### 23 నుండి విశాఖ వేదికగా తొలి మ్యాచ్

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** వరల్డ్‌కప్ మెగా టోర్నీ ముగిసిన తర్వాత భారత్ క్రికెట్ జట్టుకు కొత్త కెప్టెన్ రాబోతున్నాడు. భారత్ జట్టుకు సారథిగా సూర్యకుమార్ యాదవ్‌ను నియమించే అవకాశాలు ఉన్నాయి. వరల్డ్ కప్ ఫైనల్‌లో తన ప్రత్యర్థి ఆస్ట్రేలియాను ఢీ కొట్టిన భారత్ మళ్లీ అదే జట్టుతో టీ-20లో తలపడబోతోంది. ఈ నెల 23వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య ఐదు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ విశాఖ వేదిక కాగా జరగబోతోంది. టీ-20 సిరీస్‌లో మ్యాచ్‌లన్నీ రాత్రి 7.30 గంటలకు ప్రారభం కానున్నాయి. వరల్డ్ కప్ మెగా టోర్నీ ముగిసిన తర్వాత ఆస్ట్రేలియాతో టీ-20 సిరీస్‌లో 5 మ్యాచ్‌లను భారత్ జట్టు ఆడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో టీ-20 సిరీస్ కోసం భారత్ జట్టుకు కొత్త కెప్టెన్‌ను నియమించేందుకు కసరత్తు జరుగుతోంది. రెగ్యులర్ టీ-20 కెప్టెన్ పాండ్య గాయపడటంతో అతని స్థానంలో కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేయాలని బోర్డ్ ఆఫ్ క్రంట్రోల్ ఫర్ కికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) నిర్ణయించినట్లు తెలియవచ్చింది. వరల్డ్ కప్ టోర్నమెంట్ ముగిసిన తర్వాత కొత్త కెప్టెన్ పేరును భారత్ క్రికెట్ బోర్డు ప్రకటించనుంది. ఈ టీ-20 సిరీస్ నుండి స్టార్ ఆటగాళ్లు విశ్రాంతి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, మహ్మద్ షమీ, శుహ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్, జస్‌ప్రీత్ బుమ్రా వంటి ఆటగాళ్లకు సెలక్టర్లు టీ-20 నుండి రెస్ట్ ఇవ్వనున్నారు. దీంతో యువ జట్టుకు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహించనున్నారు. కాగా ప్రపంచ కప్ టోర్నీ పూర్తియిన తర్వాత భారత్ జట్టును సెలక్టర్లు ప్రకటించనున్నారు. ఈ టీ-20 సిరీస్‌కు భారత్ జట్టులో రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, రింకూ సింగ్, ఇషాక్ కిషన్, సంజు శాంసన్, రాహుల్ త్రిపాఠి, అర్షదీప్ సింగ్, దీపక్ చాహర్, శార్దూల్ ఠాకూర్, ముఖేష్ కుమార్ వంటి యువ ఆటగాళ్లకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

## కోహ్లీతో హగ్ కోసం బిగ్ రిస్క్



### జెండా, టీ షర్ట్‌తో గ్రౌండ్‌లోకి యువకుడు

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న వరల్డ్ కప్ తుది పోరులో ఓ అనూహ్యమైన సంఘటన జరిగింది. స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ హగ్ కోసం విదేశీయుడొకరు పెద్ద రిస్క్ చేసి చిక్కుల్లో పడ్డాడు. అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం భారత్, ఆసిస్ మధ్య వరల్డ్ కప్ ఫైనల్‌లో హోరాహోరీగా తలపడుతున్న సమయంలో మైదానంలోకి అనుకోకుండా విదేశీ యువకుడు ప్రవేశించాడు. తెల్ల టీషర్టు, ఎర్ర షార్టు వేసుకున్న ఒక యువకుడు బ్యాటింగ్ చేస్తున్న కోహ్లీ వద్దకు దూసుకొచ్చాడు. కోహ్లీ వద్దకు వచ్చి అతడి భుజంపై చేయి వేసి హగ్ ఇచ్చాడు. ఇది గమనించిన సెక్యూరిటీ సిబ్బంది వేగంగా ఆ యువకుని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో వారిని చూసి ఆ యువకుడు తప్పించుకోబోయినా సెక్యూరిటీ సిబ్బందికి పట్టుకున్నారు. వారు అతడిని మైదానం వెలుపలికి పంపించారు. అయితే ఆ యువకుడి ముఖానికి పాలస్తీనా జెండా రంగులతో మాస్క్ ఉంది. అంతే కాకుండా టీ షర్టు ముందు భాగంలో స్టాప్ బాంబింగ్ పాలస్తీనా అని రాసి ఉంది. ఈ షర్టు వెనుక భాగంలో పాలస్తీనా జెండాతో ఫ్రీ పాలస్తీనా అని ఉంది. దీంతో పాటు, యువకుడి చేతిలో ఎల్‌జీబీటీ క్యూ హక్కుల జెండా ఉండటం గమనార్హం. అయితే ఈ ఘటనపై అహ్మదాబాద్‌లో పోలీసులు వెంటనే స్పందించారు. ఆ యువకుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ యువకుడిని విచారిచగా తన పేరు జాన్ అని, ఆస్ట్రేలియా నుండి వచ్చినట్లు తెలిపాడు. అంతేకాకుండా తాను పాలస్తీనాకు సపోర్ట్ చేస్తున్నట్లు వెల్లడించారు.

## డోప్ టెస్టులో భారత్ స్టార్ అథ్లెట్ నీరజ్ ఫెయిల్



**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** భారత సనఖటర్ పారా అథ్లెట్ నీరజ్ యాదవ్ డోప్ టెస్టులో పట్టుబడ్డాడు. ఏషియన్ పారా గేమ్స్‌కు ముందు నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (నాడా) నిర్వహించిన డోప్ టెస్టులో నీరజ్ పాజిటివ్‌గా తేలాడు. నిషేధిత అనబాలిక్ స్టెరాయిడ్‌ను వాడినట్లు పరీక్షలో తేలింది. ఈ విషయాన్ని తాజాగా పారాలింపిక్స్ కమిటీ ఆఫ్ ఇండియా (పీసీఐ) ధృవీకరించింది. అయితే గత మూడు సందర్భాల్లో నిర్వహించిన టెస్టుల్లో అతను నెగిటివ్‌గా తేలాడని, నాలుగోసారి మాత్రం పాజిటివ్‌గా వచ్చిందని తెలిపింది. ఈ క్రమంలోనే అతనికి నోటీసు జారీ చేసినట్లు తెలిపింది. అయితే నాడా యాంటీ డోపింగ్ డిసిప్లినరీ ప్యానెల్ ముందు నీరస్ తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకునేందుకు అవకాశం ఉంది. కాగా గత నెలలో చైనాలో జరిగిన ఏషియన్ పారా గేమ్స్‌లో నీరజ్, జావెలిన్, డిస్కస్ త్రో ఈవెంట్లలో గోల్డ్ మెడల్ సాధించాడు. కానీ డోప్ టెస్టులో విఫలం కావడంతో అతను పథకాలను వెనక్కి ఇవ్వాల్సి ఉంటుంది.

# మల్టీక్యాప్ ఫండ్స్‌తో లాభాలెక్కువే..

**ముంబై, నవంబరు 19:** ఈ మధ్య మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెరిగాయి. అయితే మ్యూచువల్ ఫండ్ స్కీమ్‌లో ఇన్వెస్ట్ చేసే ముందు ఫండ్ వర్గం, స్థూల ఆర్థిక అంశాలు, ఫండ్ మేనేజర్ పనితీరు బేరీజు వేసుకోవడం




తప్పనిసరిగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. మీరు మల్టీక్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తున్నట్లయితే గత ఐదేళ్లుగా స్థిరంగా మంచి రాబడిని అందించిన వాటిని పరిగణనలోకి తీసుకోవాలి. మల్టీక్యాప్ మ్యూచువల్ ఫండ్‌లు మార్కెట్లోని వివిధ రంగాలు, విభాగాల స్టాక్‌లలో పెట్టుబడితో ఈక్విటీ, ఈక్విటీ-సంబంధిత సాధనాలలో కనీసం 65శాతం ఆస్తులను పెట్బుడి పెడతాయి. వాటిని డైవర్సిఫైడ్ ఈక్విటీ ఫండ్స్ అని కూడా పిలుస్తారు. డైవర్సిఫికేషన్ కొన్ని స్టాక్‌లు, సెక్టార్‌లు, సెగ్మెంట్‌లకు ఎక్కువ ఎక్స్‌పోజర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. సెప్టెంబరు 30, 2023 నాటికి నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తులు రూ.93.756 కోట్లతో ఈ వర్గంలో 22 పథకాలు ఉన్నాయి. ఇది ఒక సంవత్సరం క్రితం సెప్టెంబర్ 30, 2023 నాటికి మొత్తం రూ.62,435 ఎయుఎంలతో ఉన్న 14 పథకాల కంటే చాలా ఎక్కువ. ఇక్కడ గత ఐదేళ్లలో బెంచ్‌మార్క్ ఇండెక్స్ రాబడిని అధిగమించగలిగిన కొన్ని మ్యూచువల్ ఫండ్స్ ఉన్నాయి. క్వాంట్ యాక్టివ్ ఫండ్‌ను ఫిబ్రవరి 12, 2001న ప్రారంభించారు. అప్పటి నుంచి 19శాతం రాబడిని అందించింది. కీలకమైన స్టాక్‌లు (ట్రెప్స్), హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఆర్‌ఐఎల్, అరబిందో ఫార్మా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో పెట్టుబడి పెట్టింది. దీని ఎయుఎం విలువ రూ.503 కోట్లుగా ఉంది. మహీంద్రా మాన్యులైఫ్ మల్టీ క్యాప్ ఫండ్‌ను మే11,2017న ప్రారంభించారు. ప్రారంభం నుంచి 15.42శాతం వార్షిక రాబడిని అందించింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఆర్‌ఐఎల్, టెక్ మహీంద్రా, టిటాగర్‌రైల్ సిస్టమ్స్, బిర్లాసాఫ్ట్‌లో ఎక్కువగా పెట్టుబడి పెట్టింది. దీని ఎయుఎమ్ విలువ మొత్తం రూ.2,120కోట్లుగా ఉంది. నిప్పాన్ ఇండియా మల్టీక్యాప్ ఫండ్‌ను మార్చి 28,2005న ప్రారంభించారు. ప్రారంభమైనప్పటి నుంచి 17.80శాతం వార్షిక రాబడిని అందించింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, లిండేఇండియా, ఐఐహెచ్, యాక్సిస్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంకులో ఎక్కువగా పెట్టుబడి పెట్టింది. ఈ ఫండ్ ఎయుఎమ్ విలువ రూ.20.192 కోట్లుగా ఉంది.

## వాణిజ్యం

## రెండు ఎన్‌బిఎఫ్‌సిల రిజిస్ట్రేషన్స్ రద్దు: ఆర్‌బిఐ


**న్యూఢిల్లీ, నవంబరు 19:** దేశంలోని ఆర్థిక సంస్థలను రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నియంత్రిస్తూ ఉంటుంది. నిబంధనలు పాటించని, ఆర్థిక క్రమశిక్షణ లోపించిన వివిధ ఎంటిటిలను ఆంక్షలు, జరిమానాల ద్వారా దారిలో పెడుతుంటారు. తాజాగా ఆర్‌బిఐ రెండు ఆర్థిక సంస్థలపై కన్నెర్రజేసింది. రెండు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్స్‌ను రద్దుచేస్తూ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిర్ణయం తీసుకుంది. వాటిలో ఒకటి టుడేస్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కాగా మరొకటి ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఈ మేరకు ఆర్‌బిఐ ఉత్తర్వులు జారీచేసింది.

మరో ప్రత్యేక నోటిఫికేషన్‌లో హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో సహా 4 ఎన్‌బిఎఫ్‌సిలు మరియు 2 హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు లైసెన్సులను సరెండర్ చేసినట్లు కేంద్ర బ్యాంకు తెలిపింది. ఫోర్డ్ క్రెడిట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎకౌస్టిక్ కమర్షియల్ ప్రైవేట్ లిమిటెడ్, విఎస్‌జి ట్రేడ్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు సెంట్రల్ మైక్రో క్రెడిట్ లిమిటెడ్‌లు లైసెన్స్‌ను వదులుకున్నాయి. తమ అనుబంధ బ్యాంకులో హెచ్‌డిఎఫ్‌సి విలీనం కావడంతో అది తన లైసెన్స్ సరెండర్ చేసింది. ఏప్రిల్ 4, 2022న రెండు సంస్థలూ ఈ నిర్ణయాన్ని ప్రకటించాయి. కాగా లైసెన్స్ సరెండర్ చేసిన మరో హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ నేషనల్ ట్రస్ట్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఆర్‌బిఐ పేర్కొంది.





## ఫేక్ వాట్సాప్ మెసేజ్‌లతో జాగ్రత్త..

**ముంబై, నవంబరు 19:** స్మార్ట్‌ఫోన్ల వాడకం, ఇంటర్నెట్ సర్వీసుల పరిధి పెరిగినప్పటి నుంచి డిజిటల్ స్కామ్ కూడా పెరిగి పోతున్నాయి. ప్రజలను మోసం చేసేందుకు స్కామర్లు ఎప్పటికప్పుడు కొత్త యాప్‌లను వాడుతున్నారు. డిజిటల్ లిటరసీపై పెద్దగా అవగాహన లేని సామాన్యులతో పాటు బాగా చదువుకున్న వారు కూడా ఈరకం మోసాలకు బలవుతూ డబ్బు పోగొట్టుకుంటున్నారు. ముఖ్యంగా ఫోన్లకు కొన్ని ఫేక్ మెసేజ్‌లు, వాట్సాప్ మెసేజ్‌లను నమ్మినవారు మోసపోతున్నారని ఒక నివేదిక తెలిపింది. మెకాఫీ అనే సెక్యూరిటీ కంపెనీ ఇటీ వల విడుదల చేసిన గ్లోబల్ స్కామ్ మెసేజ్ స్టడీలో ఆశ్యర్యకర విషయాలు వెల్లడించింది. ప్రతి ఇండియన్ కు ప్రతిరోజూ వివిధ మార్గాల నుంచి 12 ఫేస్ మెసేజ్‌లు వస్తున్నట్లు నివేదిక పేర్కొంది. అలాగే స్మార్ట్‌ఫోన్లను హ్యాక్ చేయడానికి లేదా ప్రజల డబ్బును దొంగిలించడానికి స్కామర్లు ఎస్ఎం వాట్సాప్‌లో స్కామర్లు పంపే 7 ప్రమాదకరమైన, ఫేక్ మెసేజ్‌లను మెకాఫీ స్టడీ రిలీజ్ చేసింది. ఇటీవల ఒటిటి ప్లాట్‌ఫామ్స్‌కు ఆదరణ పెరగడంతో స్కామర్లు నెట్‌ఫ్లిక్స్ లేదా ఇతర ఒటిటి సబ్‌స్క్రిప్షన్ ఆఫర్ అంటూ ఫేక్ మెసేజ్‌లు పంపుతున్నారు. సబ్‌స్క్రిప్షన్ టైమ్ అయి పోతోందని, ఈ లింక్ క్లిక్ చేస్తే ఉచితంగా సబ్‌స్క్రిప్షన్ వస్తుందని స్కామర్లు ఊరిస్తుంటారు. జాబ్ పోర్టల్స్‌లో మాత్రమే ఉద్యోగాలకు సంబంధించిన వివరాలు తెలుసు కోవాలి. సోషల్ మీడియాలో లేదా మీ వాట్సాప్‌కు వచ్చే జాబ్ ఆఫర్ మెసేజ్‌లు, ఫేక్ ఎస్ఎంఎస్‌లను నమ్మ కూడదు. అసలు కంపెనీలు మెసేజ్‌ల ద్వారా ఉద్యోగులను రిక్రూట్ చేసుకోవు. 'మీకు ఒక ప్రైజ్ వచ్చింది', భారీగా డబ్బు గెలుచుకున్నారు అనే మెసేజ్‌లు అందరి ఫోన్లకు ఏదో ఒక సమయంలో వచ్చే ఉంటాయి. ఇది స్కామ్ చేయడానికి, ప్రజలను బురిడీ కొట్టించడానికి స్కామర్లు పంపే మెసేజ్. వీటిపై క్లిక్ చేస్తే రిసీవర్ల వ్యక్తిగత వివరాలు లేదా డబ్బు ను మోసగాళ్లు దొంగిలించడానికి 99శాతంఅవకాశముంది. కెవైసి ఫ్రాడ్స్ చేసే వారు యూజర్లు పంపే మెసేజ్‌లో ఫేక్ లింక్ సెండ్ చేస్తారు. ఈ యుఆర్ఎల్ లిండ్ ద్వారా కెవైసిని పూర్తి చేయమని హెచ్చరిస్తారు. బ్యాంకు నుంచి ఈ మెసేజ్ వచ్చినట్లు నమ్మిస్తారు. ప్రజల డబ్బును దొంగిలించడమే ఈ ఫేక్ లింక్స్ టార్గెట్.



## జెన్సోల్ ఇంజినీరింగ్ ఇన్వెస్టర్లకు లాభాల పంట

**ముంబై, నవంబరు 19:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ వినియోగం తారాస్థాయికి చేరుతోంది. ఇదే క్రమంలో అనేక దేశాలు శిలాజ ఇంధనాల నుంచి రెన్యూవబుల్ ఎనర్జీ వైపు తమ ప్రయాణాన్ని మార్చాయి. ఈ క్రమంలో కొన్ని కంపెనీల షేర్లు దిగ్గజ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తున్నాయి. సోలార్ ఇండస్ట్రీకి చెందిన జెన్సోల్ ఇంజినీరింగ్ కంపెనీ షేర్లు భారీగా పెరిగి ఇన్వెస్టర్లను ధనవంతులుగా మార్చాయి. గడయిన రెండేళ్ల కాలాన్ని పరిశీలిస్తే, స్టాక్ ధర రూ.19 నుంచి రూ.750కి పెరిగాయి. ఈ క్రమంలో జెన్సోల్ స్టాక్ 3900 శాతం కంటే ఎక్కువ రాబడిని ఇన్వెస్టర్లకు అందించింది. ఈ కంపెనీ షేర్లపై ప్రముఖ ఇన్వెస్టర్ ముకుల్ అగర్వాల్ కూడా భారీగా పందెం వేస్తూ ఏకంగా 2 లక్షల షేర్లను కొనుగోలు చేశారు. ఎవరైనా ఇన్వెస్టర్ రెండెళ్ల కిందట రూ. లక్ష పెట్టుబడిగా పెట్టినట్లయితే రూ.40.45 లక్షలుగా మార్చేసింది. డిసెంబర్ 22, 2021న జెన్సోల్ ఇంజినీరింగ్ షేర్ ధర రూ.19.67 వద్ద ఉంది. అయితే తాజాగా నవంబరు 17, 2023న ఒక్కో షేరు ధర ర.795.80కి చేరుకుంది. అంటే ఈ కాలంలో ఇన్వెస్టర్లు ఏకంగా 3,945శాతం రాబడిని అందుకున్నారు. దీంతో దీర్ఘకాలం పాటు కంపెనీలో తమ పెట్టుబడులను కొనసాగించిన పెట్టుబడిదారుల సంపద అనేక రెట్లు పెరిగింది. ప్రముఖ ఇన్వెస్టర్ ముకుల్ అగర్వాల్ కంపెనీలో 1.64శాతం వాటాను కలిగి ఉన్నారు. సెప్టెంబర్ త్రైమాసికంలో జెన్‌సోల్ ఇంజినీరింగ్ షేర్‌హోల్డింగ్ పరిశీలిస్తే, ఆయన 2 లక్షల షేర్లను కొనుగోలు చేసినట్లు వెల్లడైంది. దీనికి ముందు జూన్ త్రైమాసికంలో ఇన్వెస్టర్ల జాబితాలో ఆయన పేరు లేదు. అంటే సెప్టెంబర్ త్రైమాసికంలోనే ప్రముఖ పెట్టుబడిదారు ముకుల్ అగర్వాల్ జెన్సోల్ ఇంజినీరింగ్‌పై పందెం కాశారు. పైగా కంపెనీ ఇటీవల తన పెట్టుబడిదారులకు 2:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ఇన్వెస్టర్లకు అందించింది.



## సైబర్ స్కిల్స్ ఉన్న ఎంప్లాయీస్‌కు డిమాండ్!

**ముంబై, నవంబరు 19:** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా టెక్కీలు అత్యంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. అయితే కొన్ని ప్రత్యేక స్కిల్స్ ఉండే టెక్కీలకు మాత్రం డిమాండ్ రోజురోజుకూ పెరిగిపోతోందని నివేదికలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఒక వార్త మాత్రం టెక్కీల్లో కొత్త ఆశలను చిగురింప చేస్తోంది. అదేంటంటే సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన స్కిల్స్ ఉన్న నిపుణులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ రోజురోజుకూ పెరిగిపోతోంది. డిజిటలైజేషన్ పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ స్కిల్స్ కలిగిన ఉద్యోగుల లభ్యత తగ్గుతూ అంతరం పెరుగుతోంది. భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలు కలిగిన నిపుణుల డిమాండ్ దాదాపు 30 లక్షలకుపైగా ఉన్నట్లు వెల్లడైంది. సైబర్-సెక్యూరిటీ సంస్థ ఫోర్టినెట్ నివేదిక ప్రకారం 2022లో దాదాపు 92శాతం భారతీయ సంస్థలు సైబర్ ఉల్లంఘనలను ఎదుర్కొన్నాయని వెల్లడైంది. 2023 గ్లోబల్ సైబర్‌సెక్యూరిటీ స్కిల్స్ గ్యాప్ రిపోర్ట్‌లో 24 శాతం భారతీయ సంస్థలు ఐదు లేదా అంత కంటే ఎక్కువ ఉల్లంఘనలను ఎదుర్కొన్నాయని కనుగొంది. పెరుగుతున్న సైబర్ ముప్పు ల్యాండ్‌స్కేప్‌లో ముందుండడానికి, సంస్థలు సైబర్ సెక్యూరిటీ శిక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా అవసరమని ఫోర్టినెట్ ప్రతినిధి విశాక్ రామన్ పేర్కొన్నారు. ప్రస్తుతం కంపెనీలు తక్కువ మంది సైబర్ సెక్యూరి టీ టీమ్‌లను కలిగి ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం సైబర్ నిపుణుల కొరతగా తెలుస్తోంది. సైగా సైబర్ అటాక్స్ వల్ల కంపెనీలు భారీగా డబ్బును వెచ్చించాల్సి వస్తోందని నివేదికలు చెబుతున్నాయి. ప్రస్తుతం 69శాతం భారతీయ సంస్థలు రాబోయే 12నెలలో సైబర్‌టాక్‌ల సంఖ్య పెరుగుతాయని భావిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రస్తుతం సైబర్ సెక్యూరిటీ స్కిల్స్ ఉన్న టెక్కీలకు బంగారం భవిష్యత్తు ముందుందని టెక్ నిపుణులు చెబుతున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14